
సోమవారం 29 జూన్ 2026

https://www.telugudesam.org



# చైతన్యరథం



సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు



## ద్రోణి ప్రభావంతో రెండురోజులు వర్షాలు

- వివరాలు 5 లో..




# ఉమ్మడి కుటుంబ వ్యవస్థ మళ్లీ రావాలి

- పిల్లల పెంపకంలో తండ్రి బాధ్యత తీసుకోవాలి
- పరిస్థితులు మారిపోతున్నాయి..
- ఇప్పుడు సంతానం భారం కాదు.. భాగ్యం!
- పోలియో చుక్కల కార్యక్రమంలో సీఎం చంద్రబాబు

- వివరాలు 2 లో..

జాతీయ ఇమ్యునైజేషన్ డే సందర్భంగా సీఎం చంద్రబాబు నాయుడు చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వం నిర్వహిస్తున్న పల్స్ పోలియో కార్యక్రమంలో భాగంగా సీఎం క్యాంప్ కార్యాలయంలో పిల్లలకు పోలియో చుక్కలువేశారు. అనంతరం చిన్నారుల తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులతో ముఖ్యమంత్రి ఆప్యాయంగా మాట్లాడారు. పిల్లలను ఎత్తుకుని కొంతసేపు ఆడించారు. పిల్లల ఆరోగ్య పరిస్థితి, వ్యాక్సినేషన్ వివరాలు తెలుసుకున్నారు. చిన్నారుల ఆరోగ్య పరిరక్షణకు ప్రభుత్వం అందిస్తున్న అన్ని రకాల టీకాలను నిర్ణీత సమయానికి తప్పనిసరిగా వేయించాలని సూచించారు.

## తోతాపురికి కేంద్రం ఊతం

- మామిడి రైతు కోసం ప్రైస్ డెఫిషియన్సీ పేమెంట్ స్కీం
- 7.03 లక్షల మెట్రిక్ టన్నుల కొనుగోలుకు రూ.281 కోట్లివ్వండి
- ఆర్థిక సహకారం కోరుతూ కేంద్ర మంత్రికి సీఎం చంద్రబాబు లేఖ

2

రాష్ట్రంలోని తోతాపురి మామిడి రైతులు ఎదుర్కొంటున్న తీవ్ర సంక్షోభాన్ని అధిగమించేందుకు చొరవ తీసుకోవాలని కేంద్ర ప్రభుత్వాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కోరారు. ఈ మేరకు కేంద్ర వ్యవసాయ, రైతు సంక్షేమశాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్‌కు సీఎం లేఖ రాశారు. మార్కెట్ ఇంటర్వెన్షన్ కింద ప్రైస్ డెఫిషియన్సీ పేమెంట్ స్కీం-పీడీపీఎస్ అమలు చేయాలని విజ్ఞప్తి చేశారు.



## అమరావతిలో వైసీపీ కుట్రలు భగ్నం



- రైతులకు వారు క్షమాపణ చెప్పాల్సిందే
- రెవెన్యూ మంత్రి అనగాని సత్యప్రసాద్


4



భారతీ ఎంటర్‌ప్రైజెస్ వ్యవస్థాపకులు, చైర్మన్ సునీల్ భారతీ మిట్టల్‌తో నేడు అమరావతిలో సమావేశం కావడం అత్యంత సంతోషంగా అనిపించింది. ఆంధ్రప్రదేశ్ డిజిటల్ మౌలిక సదుపాయాలను బలోపేతం చేయడంపై, రాష్ట్ర ప్రజలకు మెరుగైన కనెక్టివిటీ అందించడంపై ఫలప్రదమైన చర్చలు జరిపాం. చివరి మైలు వరకు ఇంటర్నెట్ విస్తరణ, మొబైల్ టవర్ కనెక్టివిటీ పెంపు, డేటా సెంటర్లు, సముద్రాంతర ఇంటర్నెట్ కేబుల్ ల్యాండింగ్ స్టేషన్ ఏర్పాటుకు పెట్టుబడులు ఆకర్షించడం, మొబైల్ సేవా సంస్థలకు వ్యాపార సౌలభ్యం మరింత మెరుగుపరచడంపై మా చర్చలు లోతుగా సాగాయి.

- సీఎం చంద్రబాబు నాయుడు

## పల్లెనుంచి పరిశ్రమ వరకూ..



- జూలై ఫస్ట్‌వీక్‌లో సీఎం చంద్రబాబు నాలుగు జిల్లాల్లో అభివృద్ధి పర్యటన
- హీరో మోటో కార్ప్, జీ రాంజీ, రాయలసీమ స్టీల్ ప్లాంట్ పనుల ప్రారంభోత్సవాలు
- నెల్లూరు, తిరుపతి, కడప, చిత్తూరు జిల్లాలలో సీఎం పర్యటనలు
- జిల్లా పర్యటనల సమయంలో అక్కడే బస చేయనున్న సీఎం

4

## వెలిగొండను పూర్తిచేసేది చంద్రబాబే



- దశాబ్దాల ఫ్లోరైడ్ సమస్యకూ పరిష్కారం
- జగన్‌రెడ్డి పూర్తి కాకుండానే ప్రారంభించారు
- రైతులను మోసం, దగా చేశాడు
- మంత్రి నిమ్మల ధ్వజం

- వివరాలు 4 లో..

## పాయకరావుపేట మత్స్యకారుల కల సాకారం



- ఫిష్ ల్యాండింగ్ కేంద్రాలకు శంకుస్థాపన
- పాల్గొన్న హోంమంత్రి అనిత, బీసీ జనార్దన్‌రెడ్డి

6

పిల్లల పళ్లెంలో పోషణ..

## కార్మిక బతుకుకు భద్రత!

-ఇదీ కూటమి ప్రభుత్వ "స్మార్ట్ కిచెన్స్" సంకల్పానికి సరికొత్త నిర్వచనం

పాఠశాల గంట మోగితే చాలు -ఆ పిల్లవాడి కాళ్లు తమంతట తాముగా బళ్లోకి పరుగెత్తుతాయి. ఆకలి తీరుతుందన్న నమ్మకమే ఆ పరుగుకు ప్రాణం. లక్షలాది పేద పిల్లల్లో ఆ నమ్మకాన్ని మరింత బలోపేతం చేయడానికి, ఆ పళ్లెంలో పోషణను మరింత పరిపుష్టం చేయడానికి కూటమి ప్రభుత్వం తెచ్చిన సంస్కరణా విధానమే 'స్మార్ట్ కిచెన్స్'. అది కేవలం వంటశాల ఆధునీకరణ మాత్రమే కాదు, 85 వేలమంది అక్కచెల్లెమ్మల శ్రమను గౌరవిస్తూనే.. పేద విద్యార్థుల భవిష్యత్తుకు పునాది వేసే చంద్రబాబు-లోకేష్ ద్వయం సంకల్పానికి సరికొత్త నిర్వచనం.

3



చైతన్యరథం

# ఉమ్మడి కుటుంబ వ్యవస్థ మళ్లీ రావాలి

- పిల్లల పెంపకంలో తండ్రి బాధ్యత తీసుకోవాలి
- పరిస్థితులు మారిపోతున్నాయి..
- ఇప్పుడు సంతానం భారం కాదు.. భాగ్యం!
- పోలియో చుక్కల కార్యక్రమంలో సీఎం చంద్రబాబు




అమరావతి (చైతన్య రథం): జాతీయ ఇమ్యునైజేషన్ డే సందర్భంగా సీఎం చంద్రబాబు నాయుడు చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వం నిర్వహిస్తున్న పల్స్ పోలియో కార్యక్రమంలో భాగంగా సీఎం క్యాంప్ కార్యాలయం లో పిల్లలకు పోలియో చుక్కలువేశారు. అనంతరం చిన్నారుల తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులతో ముఖ్యమంత్రి ఆప్యాయంగా మాట్లాడారు. పిల్లలను ఎత్తుకుని కొంతసేపు ఆడించారు. పిల్లల ఆరోగ్య పరిస్థితి, వ్యాక్సినేషన్ వివరాలు తెలుసుకున్నారు. చిన్నారుల ఆరోగ్య పరిరక్షణకు ప్రభుత్వం అందిస్తున్న అన్నిరకాల టీకాలను నిర్ణీతసమయానికి తప్పనిసరిగా వేయించాలని సూచించారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో పల్స్ పోలియో కార్యక్రమం అమలుకు చేసిన ఏర్పాట్లను కుటుంబ సంక్షేమశాఖ అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. రాష్ట్రంలో నేటినుంచి మూడు రోజుల పల్స్ పోలియో కార్యక్రమం ద్వారా ఐదేళ్లలోపు పిల్లలు సుమారు 49.2లక్షల మందికి పోలియో చుక్కలు వేయాలని లక్ష్యంగా నిర్ణయించినట్టు తెలిపారు.

### ఉమ్మడి కుటుంబ వ్యవస్థ మళ్లీ రావాలి: సీఎం

వివిధ ప్రాంతాలనుంచి వచ్చిన పిల్లల తల్లిదండ్రులుతో సీఎం చంద్రబాబు ఈ సందర్భంగా మాట్లాడారు. పిల్లల పెంపకం భారంగా ఉంటుందా? అని అడిగి తెలుసుకున్నారు. ఉద్యోగానికి, ఉపాధికి వెళుతున్న మహిళలు పిల్లల పెంపకంలో ఎలా సమన్వయం చేసుకుంటున్నారని అడిగారు. ఇంట్లో భర్త, మగవాళ్లు కూడా పిల్లల పెంపకంలో బాధ్యత తీసుకోవాలని ఈ సందర్భంగా సీఎం హితవు పలికారు. పిల్లల్ని కని, పెంచడం, వారి అలనాపాలనా చూసుకోవడం తల్లికి మాత్రమే పరిమితం చేయకూడదన్నారు. గతంలో ఉమ్మడి కుటుంబాలుంటే పిల్లల పెంపకంలో భాగస్వాములయ్యేవారని అన్నారు. పిల్లలను విలువలతో పెంచడంలో నాడు అమ్మమ్మలు, తాతయ్యలు, ఇతర కుటుంబ సభ్యులు ఎంతో ముఖ్యమైన పాత్ర పోషించేవారని గుర్తుచేశారు. ఉమ్మడి కుటుంబ వ్యవస్థ చాలాబలమైనదని..అలాంటి ఉమ్మడి కుటుంబ వ్యవస్థ మళ్లీ రావాలని సీఎం చంద్రబాబు ఆకాంక్షించారు.

సంతానాన్ని సమస్యగా, భారంగా చూసే విధానం పోవాలని...సంతానం అంటే సౌభాగ్య మనే పరిస్థితి వస్తోందని సీఎం అన్నారు. అందుకే ఇద్దరుకంటే ఎక్కువమంది పిల్లలుండేలా ప్రభుత్వ పరంగా కూడా ప్రోత్సహిస్తున్నామని సీఎం అన్నారు. ఈ విషయంలో ముందుగా తల్లిదండ్రులకు అవగాహన పెంచే కార్యక్రమాలు చేపడతున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్, సెకండరీ హెల్త్ డైరెక్టర్ కేవీఎన్ చక్రధర్ బాబుతోపాటు ఆ శాఖ ఉన్నతాధికారులు, జాతీయ ఆరోగ్య మిషన్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.







# తోతాపురికి కేంద్రం ఊతం

- మామిడి రైతు కోసం ప్రైస్ డెఫిషియన్సీ పేమెంట్ స్కీం
- 7.03 లక్షల మెట్రిక్ టన్నుల కొనుగోలుకు రూ.281 కోట్లివ్వండి
- ఆర్థిక సహకారం కోరుతూ కేంద్ర మంత్రికి సీఎం చంద్రబాబు లేఖ



అమరావతి (చైతన్య రథం): రాష్ట్రంలోని తోతాపురి మామిడి రైతులు ఎదుర్కొంటున్న తీవ్ర సంక్షోభాన్ని అధిగమించేందుకు చొరవ తీసుకోవాలని కేంద్ర ప్రభుత్వాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కోరారు. ఈ మేరకు కేంద్ర వ్యవసాయ, రైతు సంక్షేమశాఖ మంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్‌కు సీఎం లేఖ రాశారు. మార్కెట్ ఇంటర్వెన్షన్ కింద ప్రైస్ డెఫిషియన్సీ పేమెంట్ స్కీం-పీడీపీఎస్ అమలు చేయాలని విజ్ఞప్తిచేశారు. అంతర్జాతీయ పరిణామాలతో మ్యాంగో పల్ప్ ఎగుమతులు నిలిచిపోవడం, పరిశ్రమలు కొనుగోళ్లు నిలిపివేయడంతో మార్కెట్‌లో తోతాపురి ధరలు పడిపోయాయని లేఖలో పేర్కొన్నారు. మామిడి రైతులను ఆదుకునేందుకు కేంద్రం రూ.281కోట్ల ఆర్థిక సహాయాన్ని అందించాలని ముఖ్యమంత్రి ఆ లేఖలో కోరారు. దేశంలోనే మామిడి ఉత్పత్తిలో ఆంధ్రప్రదేశ్ అగ్రగామిగా ఉందని,రాష్ట్రవ్యాప్తంగా 3.99లక్షల హెక్టార్లలో సాగవుతూ 52.65లక్షల మెట్రిక్ టన్నుల దిగుబడి వస్తోందని చంద్రబాబు వివరించారు. ముఖ్యంగా రాయలసీమ ప్రాంతంలోని చిత్తూరు, తిరుపతి, అన్నమయ్య, కడప జిల్లాల్లో దాదాపు 91,011హెక్టార్లలో తోతాపురి రకంసాగవుతోందని తెలిపారు. దీని ద్వారా 8.65లక్షల మెట్రిక్ టన్నుల దిగుబడి వస్తూ లక్షలాది రైతు కుటుంబాలకు జీవనాధారంగా ఉందని పేర్కొన్నారు. అయితే, ప్రస్తుత సీజన్‌లో పెట్టుబడి వ్యయం పెరగడం, మార్కెట్ ధరలు కుప్పకూలడంతో మామిడి రైతులు ఇబ్బందుల్లో ఉన్నారని లేఖలో పరిస్థితిని వివరించారు. ఈ పరిస్థితుల్లో రాష్ట్ర ప్రభుత్వం చొరవ తీసుకుని 7.03 లక్షల మెట్రిక్ టన్నుల తోతాపురి మామిడి కొనుగోళ్లకు మార్కెట్ ఇంటర్వెన్షన్ పథకం అమలు చేస్తున్నట్టు సీఎం లేఖలో వెల్లడించారు. దీంట్లో భాగంగా కిలోకు అదనంగా రూ.4 చొప్పున మామిడి రైతులకు ఇవ్వాలని నిర్ణయించినట్టు తెలిపారు. ఈ మేరకు పీడీపీఎస్ కింద కేంద్రం మద్దతివ్వాలని... ఈ ఏడాది జూన్ నుంచి ఆగస్టు వరకు జరిగే ఈ కొనుగోళ్లకు కేంద్ర ప్రభుత్వం మార్కెట్ ఇంటర్వెన్షన్ స్కీంను అమలు చేసేలా చూడాలని కేంద్రమంత్రికి రాసిన లేఖలో ముఖ్యమంత్రి కోరారు.

## పీవీకి సీఎం చంద్రబాబు నివాళి

అమరావతి (చైతన్య రథం): భారత మాజీ ప్రధాని పీవీ నరసింహారావు 105వ జయంతి సందర్భంగా సీఎం చంద్రబాబు నాయుడు ఘన నివాళి అర్పించారు. ఈమేరకు ఎక్స్ వేదికగా పోస్టు పెడుతూ.. “దేశం క్లిష్ట పరిస్థితులను ఎదుర్కొంటున్న సమయంలో ప్రధానిగా బాధ్యతలు స్వీకరించి, దూరదృష్టితో ఆర్థిక సంస్కరణలకు శ్రీకారం చుట్టి



భారత అభివృద్ధి దిశను మార్చిన మహానేతగా ఆయన చిరస్మరణీయులు. ఆయన దార్శనిక నాయకత్వం, దేశాభివృద్ధికి చేసిన సేవలు తరతరాలకు స్ఫూర్తిగా నిలుస్తాయి. ఆ మహనీయుడి పుణ్యస్మృతికి మరొకసారి వినమ్ర నివాళి” అని పేర్కొన్నారు.

# పిల్లల పళ్లెంలో పోషణ..

# కార్మిక బతుకుకు భద్రత!

**- ఇదీ కూటమి ప్రభుత్వ "స్మార్ట్ కిచెన్స్" సంకల్పానికి సరికొత్త నిర్వచనం**



> **పాఠశాల గంట మోగితే చాలు -ఆ పిల్లవాడి కాళ్లు తమంతట తాముగా బళ్లోకి పరుగెత్తుతాయి. ఆకలి తీరుతుందన్న నమ్మకమే ఆ పరుగుకు ప్రాణం. లక్షలాది పేద పిల్లల్లో ఆ నమ్మకాన్ని మరింత బలోపేతం చేయడానికి, ఆ పళ్లెంలో పోషణను మరింత పరిపుష్టం చేయడానికి కూటమి ప్రభుత్వం తెచ్చిన సంస్కరణా విధానమే 'స్మార్ట్ కిచెన్స్'. అది కేవలం వంటశాల ఆధునీకరణ మాత్రమే కాదు, 85 వేలమంది అక్కచెల్లెమ్మల శ్రమను గౌరవిస్తూనే.. పేద విద్యార్థుల భవిష్యత్తుకు పునాది వేసే చంద్రబాబు-లోకేష్ ద్వయం సంకల్పానికి సరికొత్త నిర్వచనం.**

ఒక పేద పిల్లాడు పాఠశాలవైపు అడుగులేస్తున్నాడంటే.. అది కేవలం అక్షరాల కోసమే కాదు, ఆకలి తీరుతుందన్న నమ్మకంతో కూడా. ఆంధ్రప్రదేశ్‌లోని లక్షలాది పేద, మధ్యతరగతి కుటుంబాల పిల్లలకు ప్రభుత్వ పాఠశాలంటే చదువుతో పాటు మధ్యాహ్న భోజనం కూడా! ఇప్పుడు -అది ఒక హక్కు. నమ్మకమైన హామీ. ఆ హామీని మరింత బలోపేతం చేయాలని, ఆ పళ్లెంలో వడ్డించే అన్నాన్ని మరింత పోషకమైనదిగా, పరిశుభ్రమైనదిగా మార్చాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని ప్రభుత్వం తీసుకున్న నిర్ణయమే 'స్మార్ట్ కిచెన్స్' విధానం. ఈ నిర్ణయం వెనుక ఉన్నది కూటమి ప్రభుత్వ ఆశయమొక్కటే కాదు, పిల్లలపట్ల ప్రజా ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధి. దశాబ్దాల అనుభవం, ఆధునిక సాంకేతికత, మానవీయ దృక్పథం -ఈ మూడింటినీ మేళవించి రూపొందించిన సరికొత్త 'స్మార్ట్ కిచెన్స్' విధానం ఆంధ్రప్రదేశ్ విద్యారంగంలో ఒక నూతన అధ్యాయానికి నాంది పలుకుతోంది. అయితే ఈ సంస్కరణను రాజకీయ అస్త్రంగా మార్చుకోవాలని, కార్మికుల మనసుల్లో అభద్రత నింపాలని జగనాసుర బృందం చేస్తున్న దుష్ప్రచారం -అది కేవలం ప్రభుత్వంపై దాడి మాత్రమే కాదు, అన్నం నిండిన పళ్లెం కోసం ఎదురుచూసే లక్షలాది పేద పిల్లలకు ద్రోహం కూడా!!

డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం ఆంధ్రప్రదేశ్ సామాజిక చరిత్రలో ఒక సువర్ణాధ్యాయం. ఈ పథకం ద్వారా రాష్ట్రంలోని వేలాది ప్రభుత్వ పాఠశాలల్లో లక్షలాది విద్యార్థులకు ప్రతి పనిదినం సమృద్ధిగా మధ్యాహ్న భోజనం అందుతోంది. ఈ పథకం వెనుక ఉన్న శ్రమ అమోఘమైనది. దాదాపు 85 వేలమంది వంట కార్మికులు, అక్కచెల్లెమ్మలు తమ చెమటను, శ్రమను ధారపోసి ఆ భోజన పళ్లాన్ని నింపుతున్నారు. ఉదయాన్నే తెల్లవారుఝామున లేచి, పాఠశాలకు వచ్చి పొయ్యి రాజేసి, వేలాది పిల్లలకు అన్నం వండి వడ్డించే ఆ తల్లులు ఈ పథకానికి వెన్నెముక. వారి సేవ అమూల్యమైనది. అందుకే ఈ ప్రభుత్వం వారిపట్ల అత్యంత గౌరవంతో వ్యవహరిస్తోంది. స్మార్ట్ కిచెన్స్ విధానం వారిని తొలగించడానికి కాదు -వారి పనిని మరింత సులభంగా, ఆరోగ్యకరంగా, గౌరవప్రదంగా చేయడానికి. ఒక్క కార్మికుడిని కూడా తొలగించే ఆలోచన ప్రభుత్వానికి లేదని స్పష్టంగా ప్రకటించిన సర్కారు, మాటకు తగ్గట్టు పనిలోనూ నిరూపించుకుంది. గత వైసీపీ ప్రభుత్వం పెండింగ్‌లో వదిలిపెట్టిన దాదాపు రూ.350 కోట్లకు పైబడిన బకాయిలను ప్రస్తుత ప్రభుత్వం విజయవంతంగా విడుదల చేసింది. అందులో వంట కార్మికుల వేతనాలు మాత్రమే కాదు -పాఠశాలల్లో పనిచేసే ఆయాలు, నైట్ వాచ్‌మెన్‌లు, గుడ్లు, చిక్కీలు, శానిటరీ నాప్‌కిన్‌ల వెండర్లకు ఇవ్వాల్సిన సుదీర్ఘ బకాయిలు కూడా ఉన్నాయి. ఏప్రిల్ నెల వరకు వేతనాలు సంపూర్ణంగా చెల్లించారు. సాంకేతిక కారణాలతో ఆగిన స్వల్ప బకాయిలు కూడా అతి త్వరలోనే కార్మికుల ఖాతాల్లో జమ అవుతాయని నిధులు సమకూర్చబడ్డాయి. ఇప్పుడు ఆలోచించండి -ఆ బకాయిలు ఎందుకు పేరుకుపోయాయి? ఎవరి హయాంలో పేరుకుపోయాయి? పేద కార్మికుల నెలల వేతనాలు నిలిపివేసి రాజకీయ విందులు చేసుకున్న వైసీపీ ప్రభుత్వం ఇప్పుడు కార్మికుల పక్షాన మాట్లాడటం.. దెయ్యాలు వేదాలు వల్లించడం కాదా? అన్నం వండే తల్లుల చేతులు అలసిపోతుంటే పట్టించుకోకుండా, ఆ అలసటను ఇప్పుడు రాజకీయ అస్త్రంగా వాడుకోవాలని చూడడం -ఇది కార్మికుల పట్ల ప్రేమ అనాలా? వారిని రాజకీయ అస్త్రంగా వాడుకునే దుర్మార్గపు ఆలోచన అనుకోవాలా?

ఇప్పుడు స్మార్ట్ కిచెన్స్ విధానం గురించి మాట్లాడాలంటే, అది ఎందుకు అవసరమో అర్థం చేసుకోవాలి. పాత పద్ధతుల్లో వంట జరిగేటప్పుడు నాణ్యత నియంత్రణ కష్టం. పరిశుభ్రత సమస్యలు తలెత్తుతాయి. ఆహారంలో పోషకాల సమతుల్యత పాటించడం సవాలు అవుతుంది. ఇవన్నీ పరిష్కరించడానికే స్మార్ట్ కిచెన్స్ భావన ముందుకొచ్చింది. ఆధునిక సాంకేతికతను ఉపయోగించి, అత్యంత పరిశుభ్రమైన వాతావరణంలో, విద్యార్థుల వయసుకు తగిన పోషకాహారాన్ని నిర్దుష్ట నిష్పత్తిలో అందించడం ఈ విధానం ముఖ్యోద్దేశం. తమిళనాడు, కేరళవంటి రాష్ట్రాలు ఇటువంటి కేంద్రీకృత వంటశాలల విధానాన్ని విజయవంతంగా అమలు చేసి మంచి ఫలితాలు సాధించాయి. ఆంధ్రప్రదేశ్ కూడా ఆ మార్గంలో అడుగు వేయడం ఒక ముందుచూపు నిర్ణయం. విద్యామంత్రి నారా లోకేష్ సింగపూర్, ఫిన్లాండ్‌వంటి దేశాలలో పాఠశాల విద్యను నేరుగా పరిశీలించి, నాణ్యమైన పోషకాహారం, విద్యార్థుల నేర్చుకొనే సామర్థ్యాన్ని, ఏకాగ్రతను, హాజరు శాతాన్ని నేరుగా ప్రభావితం చేస్తుందని అర్థం చేసుకుని ఈ సంస్కరణకు నడుంగట్టారు. విద్యార్థి పళ్లెంలో ఏముందో అది వారి భవిష్యత్తుకు పునాది అన్న దృక్పథంతో రూపొందించిన సరికొత్త విధానం, లోకేష్ నేతృత్వంలోని విద్యా సంస్కరణల పరంపరలో ఒక కీలక మైలురాయి. అదే సమయంలో వైసీపీ హయాంలో జరిగిన అనర్థాలను గుర్తుచేసుకోవాలి. నిధులు విడుదల చేయకుండా నెలల తరబడి కార్మికులను అవస్థలు పెట్టారు. పాఠశాలలకు అందాల్సిన నిధులు మళ్లాయి. విద్యార్థులకు అందాల్సిన పోషకాహారంలో నాణ్యత నాసిరకమైంది. ఏ పార్టీ అయినా అధికారంలోకి వస్తే మొదట చేయాల్సింది పేద పిల్లల కడుపు నింపడం. అది వైసీపీకి చేతకాలేదు, చేయాలన్న చిత్తశుద్ధి కరవైంది. మందిని కొట్టి మన కడుపులు నింపుకోవాలన్న ఆలోచనతోనే వైసీపీ ఐదేళ్ల పాలన సాగిందనడానికి -విధ్వంసానికి గురైన ఆంధ్ర రాష్ట్రమే నిలువెత్తు నిదర్శనం. అలాంటి దుర్మార్గపు వైసీపీ -ఇప్పుడు కూటమి ప్రభుత్వం స్మార్ట్ కిచెన్స్ పేరిట తెస్తున్న సంస్కరణలను జీర్ణించుకోలేక.. కార్మికులను వీధిన పడేస్తున్నారన్న దుష్ప్రచారానికి తెరలేపడం కళ్లముందు కనిపిస్తున్న దృశ్యం. అలవాటైన అబద్ధపు ప్రచారాలతో పేద విద్యార్థుల సంక్షేమాన్ని రాజకీయ ఆయుధంగా మార్చుకుని.. కూటమి ప్రభుత్వంపై బురదజల్లే ప్రయత్నాలకు తెగబడటం చూస్తుంటే.. వైసీపీ దృష్టిలో పేద పిల్లల ఆకలికి అర్థం లేనట్టే. వండివారుస్తున్న తల్లుల కష్టానికి విలువ లేనట్టే! వైసీపీ రాజకీయ కుట్రలు ఆంధ్ర ప్రజలకు అర్థంకానివేం కావు!!

ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పాలనలో అభివృద్ధి అంటే కేవలం రహదారులు, భవనాలు, పరిశ్రమలు మాత్రమే కాదు -అది ప్రతి పేద విద్యార్థి పళ్లెంలోనూ కనిపించాలన్న సంకల్పం స్పష్టమైన లక్షం 'స్మార్ట్ కిచెన్స్'. 85 వేలమంది కార్మికుల సేవలను గౌరవిస్తూ, వారి ఉపాధి భద్రత కాపాడుతూ, అదే సమయంలో లక్షలాది పిల్లలకు మెరుగైన పోషకాహారం అందించడం -ఇది ఏ ఒక్కరికి అన్యాయం చేయకుండా అందరికీ న్యాయం చేయడం. అదే చంద్రబాబు పాలన శైలి. అదే లోకేష్ విద్యా దర్శనం. పిల్లల పళ్లెంలో పోషణ నింపడం, కార్మికుల బతుకులో భద్రత కల్పించడం -ఈ రెండు సంకల్పాలూ ఒకదానికొకటి విరుద్ధం కాదు, పరిపూరకాలు. వైసీపీ హయాంలో ఈ పథకం నిర్లక్ష్యానికి గురై, కార్మికులు వేతనాలు లేక అల్లాడిన చీకటి రోజులు ముగిసి, కొత్త తెల్లవారు తెచ్చిన ఈ ప్రభుత్వం -పేద పిల్లల ఆకలి తీర్చడంలో, కార్మికుల కష్టాన్ని గౌరవించడంలో తన నిబద్ధతను పదే పదే నిరూపిస్తోంది. నిరాధార ఆరోపణల అలలు ఎంత ఎత్తుగా లేచినా, నిజమైన సంకల్పం ముందు అవి నేలకు తాకకపోవు. ప్రతి విద్యార్థి పళ్లెంలో పోషణ నిండే కల నిజమవుతుంది. అదే కూటమి ప్రభుత్వం ఇస్తున్న హామీ, పేద పిల్లల భవిష్యత్‌కు చూపిస్తున్న దారి!!

## పేదలకు ఉపాధి కల్పిస్తే ఓర్వలేరా?


**జగన్‌కు మంత్రి లోకేష్ సూటి ప్రశ్న**

అమరావతి(చైతన్యరథం): స్మార్ట్ కిచెన్ల ద్వారా ప్రభుత్వ బడుల్లో విద్యార్థులకు మంచి రుచికరమైన భోజనం పెడు తుంటే వైకాపా అధినేత జగన్ ఓర్వలేకపోతున్నారని విద్యాశాఖమంత్రి నారా లోకేశ్ ధ్వజమెత్తారు. స్మార్ట్ కిచెన్ల ద్వారా మహిళలు, పేదలకు ఉపాధికల్పిస్తుంటే జగన్ తట్టుకోలేక పోతున్నా రన్నారు. కడప జిల్లాలో ఐదు స్మార్ట్ కిచెన్లను పైలట్ ప్రాజెక్టుగా చేపట్టామని.. హెడ్ కుక్స్, అసిస్టెంట్ కుక్స్, హెల్పర్లు, డ్రైవర్లకు ఉపాధి కల్పిస్తున్నామన్నారు.వీటితోపాటు జిల్లాలో 33స్మార్ట్ కిచెన్లు ఏర్పాటుచేసి.. 392మందికి ఉపాధి కల్పించబోతు న్నామని పేర్కొన్నారు. స్మార్ట్ కిచెన్ల ద్వారా ఎంతోమందికి ఉపాధి కల్పిస్తుంటే జగన్కు బాధ ఎందుకని లోకేశ్ ప్రశ్నించారు. పేదలు బాగుపడితే చూడలేకపోతున్నారా? అని నిలదీశారు.

చైతన్యరథం

# పల్లెనుంచి పరిశ్రమ వరకూ..

- జూలై ఫస్ట్‌వీక్‌లో సీఎం చంద్రబాబు నాలుగు జిల్లాల్లో అభివృద్ధి పర్యటన
- హీరో మోటో కార్ప్, జీ రాంజీ, రాయలసీమ స్టీల్ ప్లాంట్ పనుల ప్రారంభోత్సవాలు
- నెల్లూరు, తిరుపతి, కడప, చిత్తూరు జిల్లాలలో సీఎం పర్యటనలు
- జిల్లా పర్యటనల సమయంలో అక్కడే బస చేయనున్న సీఎం



అమరావతి (చైతన్య రథం): ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జూలై 1నుంచి వరుసగా పలు కార్యక్రమాల్లో పాల్గొననున్నారు. 1నుంచి 5వరకు ఆయన పలు జిల్లాల్లో పర్యటించనున్నారు.జిల్లా పర్యటనల్లో పలు సంక్షేమ, అభివృద్ధి కార్యమాల్లో సిఎం పాల్గొంటారు. 1న పేదల సేవలో కార్యక్రమంలో భాగంగా పింఛన్ల పంపిణీ కార్యక్రమం కోసం నెల్లూరు జిల్లా చిల్లకూరు మండలంలో పర్యటించనున్నారు. అదే రోజు తిరుపతి జిల్లా సత్యవేడు నియోజకవర్గంలోని శ్రీ సిటీలో ద్విచక్ర వాహనాల సంస్థ హీరో మోటో కార్ప్ గ్లోబల్ పార్ట్స్ సెంటర్‌ను ఏర్పాటు చేస్తోంది. దాదాపు రూ.750 కోట్ల పెట్టుబడులతో హీరో సంస్థ ఈ పార్ట్స్ సెంటర్‌ను ఏర్పాటు చేస్తోంది. దీనికి శంకుస్థాపన చేయనున్నారు. రాత్రికి అక్కడే బస చేస్తారు. 2వ తేదీ ఉదయం తిరుపతి జిల్లా రైల్వే కోడూరులో వికసిత్ భారత్ గ్యారంటీ ఫర్ రోజ్‌గార్ ఆజీవికా మిషన్ (వీబీ జీ రాం జీ) ప్రారంభ కార్యక్రమంలో పాల్గొంటారు. అదేరోజు సాయంత్రం తిరుపతి పట్టణంలో ప్రైవేటు హోటల్‌లో జరిగే జీఎస్‌డీపీ కెపాసిటీ బిల్డింగ్ వర్క్‌షాప్‌నకు హాజరవుతారు. ఈ వర్క్‌షాప్‌నకు నీతి ఆయోగ్ సభ్యులతోపాటు, పీఎం ఎకనమిక్ అడ్వైజరీ కౌన్సిల్ సభ్యులు హాజరవుతారు. 2వ తేదీ రాత్రి తిరుపతిలోనే సిఎం బస చేస్తారు. 3వ తేదీ ఉదయం కడప జిల్లా జమ్మలమడుగు నియోజకవర్గం సున్నపురాళ్లపల్లెలో రాయలసీమ స్టీల్ ప్లాంట్ పనులను ప్రారంభించనున్నారు. అనంతరం మూడు రోజుల పర్యటనలో భాగంగా అక్కడినుంచి సీఎం చంద్రబాబు కుప్పం బయలుదేరి వెళతారు. 3 నుంచి 5 వరకు సీఎం కుప్పంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేస్తారు. 5న తిరిగి అమరావతికి చేరుకుంటారు.

# అమరావతిలో వైసీపీ కుట్రలు భగ్నం

## రైతులకు వారు క్షమాపణ చెప్పాల్సిందే
## రెవెన్యూ మంత్రి అనగాని సత్యప్రసాద్



అమరావతి(చైతన్యరథం): రాజధాని అమరావతి రైతులు మధ్య చిచ్చు పెట్టాలన్న వైసీపీ కుట్రలు భగ్నమయ్యాయని రెవెన్యూమంత్రి అనగాని సత్యప్రసాద్ పేర్కొన్నారు. అమరావతి పర్యటన పేరుతో వైసీపీ నేతలు బజార్ రౌడీల స్థాయి కన్నా దిగజారి ప్రవర్తించారని ధ్వజమెత్తారు. రౌడీలు, గూండాలను వెంటవేసుకొచ్చి అమరావతి రైతులపై దాడులకు తెగబడ్డారు. రాజధానిని మార్చేస్తాం అంటున్న వైసీపీకి రైతుల కోసం అంటూ అమరావతిలో పర్యటించే నైతిక హక్కు లేదని స్పష్టం చేశారు. కేవలం కొంతమంది రైతులను రెచ్చగొట్టి అమరావతి పనులు అడ్డుకునేందుకు, రైతుల మధ్య చిచ్చుపెట్టేందుకు ప్రయత్నిస్తున్నారని మండిపడ్డారు. కానీ అమరావతి రాజధాని రైతులు కలిసికట్టుగా ప్రతిఘటించి వారి కుట్రలను భగ్నం చేశారన్నారు. అమరావతికి అనుకూలమని ప్రకటించి, అమరావతి రైతులపై చేసిన దాడులకు క్షమాపణలు చెప్పిన తర్వాత మాత్రమే వైసీపీ నేతలు అమరావతి రాజధాని పర్యటనకు రావాలని స్పష్టం చేశారు.

# వెలిగొండను పూర్తిచేసేది చంద్రబాబే

- దశాబ్దాల ఫ్లోరైడ్ సమస్యకూ పరిష్కారం
- జగన్‌రెడ్డి పూర్తి కాకుండానే ప్రారంభించారు
- రైతులను మోసం, దగా చేశాడు
- మంత్రి నిమ్మల రామానాయుడు ధ్వజం



పాలకొల్లు(చైతన్యరథం): 30 ఏళ్ల క్రితం వెలిగొండ ప్రాజెక్టుకు భూమిపూజ చేసిన చంద్రబాబే ప్రాజెక్టును పూర్తి చేసి ఈ ప్రాంత ప్రజలకు నీరందించబోతున్నారని మంత్రి నిమ్మల రామానాయుడు తెలిపారు. దశాబ్దాలుగా నెలకొన్న ఫ్లోరైడ్ సమస్యకూ ముగింపు పలుకుతుంది. గొడ్డలి పార్టీ నాయకుడు రూ.5 వేల కోట్లకు పైగా పనులు మిగిలి ఉన్నా వెలిగొండను జాతికి అంకితం చేసి వెనుకబడిన ప్రకాశం జిల్లా రైతులను మోసం, దగా చేశాడు. అబద్ధాలకు, ఫేక్ ప్రచారాలకు బ్రాండ్ అంబాసిడర్ జగన్‌రెడ్డి. తన సాక్షి పత్రిక, టీవీలోనూ టన్నుల, టన్నుల అబద్ధాలు అచ్చులు వేసి ప్రచారం చేసుకుంటున్నాడు. పత్రికలోనూ, ఛానెల్‌లోనూ రోత రాతలు రాస్తున్నారని మండిపడ్డారు. జగన్ క్రెడిట్‌ను ప్రపంచంలో ఎవరూ చోరీ చేయలేరు. దోపిడీలకు, హత్యలకు, కిరాతకాలకు, అబద్ధాలకు, వంచనకు జగన్ పేటెంట్ రైట్ తీసు కున్నాడు. నిర్వాసితులకు రూ.900 కోట్లకు పైగా పరిహారం అం దించాల్సి ఉండగా వారికి ఒక్క రూపాయి ఇవ్వలేదు. నాడు జిల్లా రైతులను, నిర్వాసితులను హౌస్ అరెస్టులు, 144 సెక్షన్ పెట్టి పరదాల చాటున వెలిగొండను జాతికి అంకితం చేశాడని ధ్వజమెత్తారు.

### తాడేపల్లి ప్యాలెస్ ముందు ధర్నా చేయాలి

రైతులను ఎందుకు మోసగించారని మార్కాపురం, ప్రకాశం, నెల్లూరు, కడప జిల్లాల వైసీపీ నేతలు తాడేపల్లి ప్యాలెస్ ముందు ధర్నా చేయాలి. ఐదేళ్ల గొడ్డలి పార్టీ పాలనలో 792 కోట్లు, అనగా 20 శాతం పనులు చేశామని లెక్కల్లో చూపించారు. నేడు కూటమి ప్రభుత్వం 23 నెలల్లోనే రూ.759 కోట్ల పనులు పూర్తి చేశాం. నేడు 23 నెలల్లోనే టన్నెల్-2లో 4,924 మీటర్లు బెంచిం గ్, 5,677 లైనింగ్ పూర్తి చేశాం. మిగిలిన 1263 మీటర్ల లైనింగ్ జూలై చివరి నాటికి పూర్తి చేసేలా పనులు జరుగుతున్నాయి. టన్నెల్-2లో 12 కి.మీ దగ్గర చిక్కుకున్న టీబీఎం తొలగించ కుండా చుక్కనీరు కూడా ఇవ్వలేమని తెలిసినా ఐదేళ్లలో ఎటువంటి చర్యలూ చేపట్టలేదు. కూటమి ప్రభుత్వంలో హైకోర్టు అనుమతితో టీబీఎం తొలగింపు పనులు చేపట్టామని తెలిపారు. టన్నెల్-1లో అడ్డుగా ఉన్న 1.2 లక్షల క్యూబిక్ మీటర్ల మక్ తొలగింపు పనులలో ఇప్పటికి 40 వేల క్యూబిక్ మీటర్లు తొల గించాం. నేడు రూ.456 కోట్లు కేటాయించి ఫీడర్ కెనాల్‌లో 5.3 కి.మీ రిటైనింగ్ వాల్ పనులు జనవరిలో ప్రారంభించి 5 నెలల్లో పూర్తి చేశాం. మెంధా తుఫాన్‌కు ఫీడర్ కెనాల్‌లో పడిన భారీ గండికి సీసీ వాల్ నిర్మించి పూర్తి చేస్తున్నామని వివరించారు. నల్లమలసాగర్ రిజర్వాయర్‌లో నీళ్లు నింపడానికి, నిర్వాసితుల పునరావాసానికి అదనపు బడ్జెట్‌లో రూ.903 కోట్లు కేటాయిం చాం. ప్రస్తుత అంచనాల ప్రకారం ఇంకా వెలిగొండ ప్రాజెక్టు పూర్తి కావాలంటే రూ.3844 కోట్లు అవసరమని తెలిపారు.

# విజయవాడలో పల్స్ పోలియో కార్యక్రమం ప్రారంభించిన మంత్రి సవిత



విజయవాడ(చైతన్యరథం): మధురానగర్‌లో చిన్నారులకు పోలియో చుక్కలు వేసే కార్యక్రమాన్ని మంత్రి సవిత ఆదివారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే బొండా ఉమమహే శ్వరరావు, ఇతర కూటమి నాయకులు, కార్యకర్తలు అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పోలియో రహిత సమాజమే సీఎం చంద్రబాబు లక్ష్యం. రాష్ట్ర వ్యాప్తంగా ఆదివారం పల్స్ పోలియో నిర్వహిస్తున్నాం. రెండు పోలియో చుక్కలు చిన్నారు ల నిండు జీవితానికి శ్రీరామ రక్ష అని పేర్కొన్నారు. బస్టాండ్లు, రైల్వేస్టేషన్లు, వార్డు, ఆసుపత్రుల్లోనూ పోలియో వ్యాక్సినేషన్ నిర్వ హిస్తున్నట్లు చెప్పారు. ఆరోగ్యవంతమైన సమాజంతోనే అభివృద్ధి సాధ్యమని, రాష్ట్ర ప్రజల ఆరోగ్య రక్షణ సీఎం చంద్రబాబు అధిక అధిక ప్రాధాన్యం ఇస్తున్నారని తెలిపారు.

# చంద్రబాబు దూరదృష్టి వల్లే వెలిగొండకు జీవం

- వైసీపీ చౌకబారు విమర్శలు మానుకోవాలి
- అవాస్తవాలు చెబితే ప్రజలే బుద్ధి చెబుతారు
- కూటమి ప్రాజెక్టును వేగంగా పూర్తిచేస్తోంది
- ఏపీటీడీసీ చైర్మన్ నూకసాని బాలాజీ

ఒంగోలు(చైతన్యరథం): వెలిగొండ ప్రాజెక్టుపై వైసీపీ నాయకులు చేస్తున్న నిరాధార, చౌకబారు ఆరోపణలు వారి రాజకీయ దివాళాకోరుతనానికి నిదర్శనమని తెలుగుదేశం పార్టీ జాతీయ ఉపాధ్యక్షులు, ఏపీ టూరిజం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ నూకసాని బాలాజీ ధ్వజమెత్తారు. ఐదేళ్ల పాటు అధికారంలో ఉండి వెలిగొండ ప్రాజెక్టును నిర్లక్ష్యం చేసిన వారు నేడు అభివృద్ధి పనులు వేగంగా జరుగుతుండటాన్ని చూసి ఓర్వలేక అసత్య ప్రచారాలకు దిగడం దురదృష్టకరమన్నారు. ఉమ్మడి ప్రకాశం, నెల్లూరు, కడప జిల్లాలకు శాశ్వత సాగునీరు అందించాలనే మహోన్నత సంకల్పంతో 1996లో అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబు వెలిగొండ ప్రాజెక్టుకు శ్రీకారం చుట్టారని గుర్తుచేశారు. దేశంలోనే అత్యంత క్లిష్టమైన జంట సొరంగాల నిర్మాణానికి అత్యాధునిక టన్నెల్ బోరింగ్ మెషీన్లను వినియోగించి పనులను వేగవంతం చేసిన ఘనత తెలుగుదేశం ప్రభుత్వానిదేనని తెలిపారు. 2014-2019 మధ్య కాలంలో తెలుగుదేశం ప్రభుత్వం రూ.1,500కోట్లకు పైగా ఖర్చు చేసి మొదటి టన్నెల్‌లో 17.8 కిలోమీటర్లు, రెండో టన్నెల్‌లో 12.01 కిలోమీటర్ల పనులను పూర్తి చేసిందని తెలిపారు. మిగిలిన పనులు త్వరితగతిన పూర్తి చేసేందుకు జీవో 40 ద్వారా రూ.1,041 కోట్ల పరిపాలనా అనుమతులు కూడా మంజూరు చేసిన



విషయాన్ని గుర్తుచేశారు. ఈ కాలంలో ప్రాజెక్టు పనులు 80 శాతానికి పైగా పూర్తయ్యాయని చెప్పారు. దీనికి విరుద్ధంగా 2019 నుంచి 2024 వరకు అధికారంలో ఉన్న వైసీపీ ప్రభుత్వం వెలిగొండ ప్రాజెక్టును పూర్తిగా నిర్లక్ష్యం చేసిందని మండిపడ్డారు. వేల కోట్ల రూపాయలు అవసరమైన ప్రాజెక్టుకు తగిన నిధులు కేటాయించకుండా పనులను నత్తనడకన సాగించి నిర్వాసితుల పునరావాసాన్ని పూర్తిగా విస్మరించిందని మండిపడ్డారు. ఎన్నికలకు కొద్ది రోజుల ముందు హడావుడిగా ప్రారంభోత్సవం పేరుతో రాజకీయ స్టంట్ చేయడం తప్ప రైతులకు ఒక్క ఎకరానికి కూడా సాగునీరు అందించలేదని విమర్శించారు. నేడు ముఖ్యమంత్రి చంద్రబాబు వెలిగొండ ప్రాజెక్టుకు అత్యున్నత ప్రాధాన్యం ఇస్తూ గత 24 నెలల్లోనే రూ.1,039 కోట్ల నిధులు కేటాయించి పనులను వేగవంతం చేశారని వివరించారు. ఫీడర్ కెనాల్, లైనింగ్ పను లు, టన్నెల్ తవ్వకం, డైవర్షన్ రోడ్లు, ఇతర కీలక నిర్మాణ పనులు యుద్ధప్రాతిపదికన కొనసాగుతున్నాయని తెలిపారు. నిర్వాసితుల పునరావాసం కోసం మొత్తం రూ.905.56 కోట్లు మంజూరు చేశారన్నారు. గత ప్రభుత్వం ఐదేళ్లలో నిర్వాసితుల సమస్యలను పూర్తిగా గాలికొదిలేసిందని విమర్శించారు.

# ప్రజా తిరుగుబాటుతో గొడ్డలిపార్టీ మూక తోక ముడిచింది

- వైసీపీ కుట్రలను మహిళలు, రైతులే తిప్పికొట్టారు
- నేర రాజకీయాలను కూటమి ప్రభుత్వం ఉపేక్షించదు
- విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్



అమరావతి(చైతన్యరథం): ప్రజా తిరుగుబాటుతో అమరావతిలో వైసీపీ అల్లరి మూకలు తోక ముడిచాయని విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ పేర్కొన్నారు. కుట్రల ముసుగులో మరోసారి ప్రజలను మోసం చేయాలని ప్రయత్నించిన వైసీపీ నేతలను అమరావతి మహిళలు, రైతులు గట్టిగా నిలదీసి వెనక్కి పంపారన్నారు. రాజకీయాల పేరుతో నేరాలకు పాల్పడే వారిని ప్రభుత్వం ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించబోదని స్పష్టం చేశారు. ఈ విషయంలో ప్రభుత్వంతో పాటు ప్రజలు కూడా అదే స్పష్టతతో ఉన్నారనడానికి శనివారం అమరావతలో జరిగిన ఘటనే నిదర్శ నమని వ్యాఖ్యానించారు. అధికారంలో ఉన్న ఐదేళ్లలో మూడు రాజధానుల పేరుతో ప్రచారం చేసిన వైసీపీ ప్రభుత్వం ఎక్కడా గుప్పెడు మట్టి కూడా పోయలేదని విమర్శించారు. విధ్వంసకర విధానాలతో అమరావతితో పాటు రాష్ట్ర అభివృద్ధినే దెబ్బతీశారని ఆరోపించారు. అధికారం కోల్పోయిన తర్వాత వైసీపీ నాయకత్వం ప్రజల్లో గందరగోళం సృష్టించేందుకు కొత్త కొత్త నాటకాలకు తెరలేపుతోందని అన్నారు. ఏ అంశం పైనా స్థిరమైన వైఖరి లేకుండా ప్రజలను మభ్యపెట్టడమే ఆ పార్టీ లక్ష్యంగా మారిందని మండిపడ్డారు. ఇదే ధోరణి కొనసాగిస్తే రాష్ట్ర ప్రజల్లో వైసీపీకి మిగిలిన విశ్వాసం కూడా పూర్తిగా కోల్పోయే పరిస్థితి వస్తుందని హెచ్చరించారు. అమరావతిలో మహిళలు, రైతులు వ్యక్తం చేసిన నిరసన ప్రజల మనోభావాలకు అద్దం పట్టిందని పేర్కొన్నారు. ప్రభుత్వం అభివృద్ధి, శాంతి భద్రతలకు కాపాడమే లక్ష్యంగా పని చేస్తుందని, ప్రజాస్వామ్యాన్ని అడ్డుపెట్టుకుని అల్లర్లు సృష్టించే ప్రయత్నాలను సహించబోదని స్పష్టం చేశారు.

# క్షతగాత్రులకు 108 అత్యవసర సేవలు

*మూడు ఘటనల్లో వేగంగా స్పందన*

*8 మందికి తప్పిన ప్రాణాపాయం*

చిత్తూరు(చైతన్యరథం): చిత్తూరు జిల్లా తంబళ్లపల్లె సమీపంలో ఆదివారం జరిగిన ట్రాక్టర్ రోడ్డు ప్రమాదంలో ఇద్దరు యువకులు గాయపడ్డారు. సమాచారం అందిన వెంటనే 108 అంబులెన్స్ సిబ్బంది ఘటనాస్థలానికి చేరుకుని ప్రథమ చికిత్స అందించారు. అనంతరం వారిని జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి, చిత్తూరుకు సురక్షి తంగా తరలించి సకాలంలో వైద్యం అందేలా చర్యలు చేపట్టారు.

నెల్లూరు: నెల్లూరు జిల్లా కలిగిరి సమీపంలోని అయ్యప్పరెడ్డి పాలెం వద్ద ఆటో బోల్తా పడి ఐదుగురు గాయపడ్డారు. సత్వరమే ఘటనాస్థలానికి చేరుకున్న 108 సిబ్బంది క్షతగాత్రులకు ప్రథమ చికిత్స అందించారు. అనంతరం వారిని కావలి ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తరలించి సకాలంలో వైద్యం అందేలా చర్యలు చేపట్టారు.

ఒంగోలు: ఒంగోలు పరిధిలో జరిగిన రోడ్డు ప్రమాద సమా చారం అందుకున్న వెంటనే 108 అంబులెన్స్ సిబ్బంది వేగంగా స్పందించారు. ఘటనాస్థలికి చేరుకుని గాయపడిన కె.శిరీషకు వెంటనే ప్రథమ చికిత్స అందించారు. మెరుగైన వైద్యం కోసం సమీప ఆసుపత్రికి తరలించారు. అత్యవసర పరిస్థితుల్లో ప్రతి నిమిషం విలువైనదని మరోసారి నిరూపించారు.










# ప్రజారోగ్య సంరక్షణే కూటమి మొదటి ప్రాధాన్యం

- సీఎంఆర్ఎఫ్‌తో సీఎం చంద్రబాబు అండ
- మంత్రి డోలా బాలవీరాంజనేయస్వామి



కొండపి(చైతన్యరథం): ప్రజల ఆరోగ్య సంరక్షణే కూటమి ప్రభుత్వ ప్రథమ ప్రాధాన్యం ఇస్తుందని మంత్రి డోలా బాల వీరాంజనేయస్వామి స్వామి తెలిపారు. ఆదివారం టంగుటూరు మండలం తూర్పునాయుడుపాలెం క్యాంపు కార్యాలయంలో లబ్ధి దారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను పంపిణీ చేశారు. పేద ప్రజల ఆరోగ్యానికి సీఎంఆర్ఎఫ్ కొండంత అండగా నిలుస్తుందన్నారు. ఆదివారం రూ.72,09,600 విలువైన చెక్కులను 102 మందికి ఆయన పంపిణీ చేశారు. ఇప్పటివరకు నియోజకవర్గంలో రూ.15.87 కోట్లకు పైగా ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను అందజేసినట్లు తెలిపారు. ఆర్థిక ఇబ్బం దుల వల్ల ఏ ఒక్కరూ వైద్యానికి దూరం కాకూడదనే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం ఆరోగ్య రంగానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. ప్రైవేట్ ఆస్పత్రుల్లో ఖరీదైన వైద్యం చేయించుకోలేని పేద, మధ్యతరగతి కుటుంబాలకు ఈ ముఖ్య మంత్రి సహాయ నిధి ఒక సంజీవనిలా పనిచేస్తోందని తెలిపారు.

### రాజధానిలో వైసీపీ రౌడీమూకలు

మూడు రాజధానుల పేరుతో గత ఐదేళ్లు అమరావతిపై జగన్ విషం చిమ్మిన జగన్ అండ్ కో నేడు రాజధాని లో జరుగుతున్న అభివృద్ధి పనులు చూసి ఓర్వలేకపోతున్నారు. అందుకే వైసీపీ రౌడీ మూకలు నిన్న రాజధానిలో అల్లర్లు సృష్టించేందుకు కుట్రలు పన్నా రు.వైసీపీ కుట్రలను అమరావతి రైతులు తిప్పికొట్టారు. వైసీపీ హయాంలో అమరావతి రైతులపై అక్రమ కేసులు, వేధింపులతో హింసించారు. నేడు ఏ మొహం పెట్టుకుని వైసీపీ నేతలు రాజ ధానికి వెళతారని ప్రశ్నించారు. అమరా వతికి చట్టబద్ధత కల్పించాం,రాజధానిలో పనులు శరవేగంగా జరుగుతున్నాయి. జగన్ ఇంకా మావిగన్ అంటూ ప్రజలను మభ్యపెట్టాలని చూస్తున్నారు. ప్రజల బుద్ధి చెప్పిన జగన్ వైఖరిలో ఏ మాత్రం మార్పు లేదు. జగన్ అండ్ కో కుట్రల ను ప్రజలంతా గమనిస్తున్నారు. అమరా వతి దేవతల రాజధాని జగన్ ఎన్ని కుట్రలు పన్నినా ఏం చేయలేరని హితవుపలికారు.

# స్మార్ట్ కిచెన్‌లపై ఆరోపణలు అవాస్తవం

- కార్మికుల తొలగింపు ప్రచారం నిజం కాదు
- అక్కచెల్లెమ్మల సంక్షేమం, భద్రతకు కృషి
- జీతాల బకాయిల చెల్లింపునకు ఇప్పటికే నిధులు
- గత ప్రభుత్వం పెట్టిన బకాయిలు విడుదల చేశాం
- దుష్ప్రచారాన్ని ప్రజలు నమ్మొద్దు: ఏపీ ఫ్యాక్ట్ చెక్




అమరావతి(చైతన్యరథం): స్మార్ట్ కిచెన్‌ల పేరుతో ఇప్పటికే పనిచేస్తున్న మహిళలను ప్రభుత్వం రోడ్డున పడేస్తుందనే ఆరోపణ లో ఎలాంటి వాస్తవం లేదని ఏపీ ఫ్యాక్ట్ చెక్ ఒక ప్రకటనలో ఖండించింది.ప్రభుత్వ పాఠశాలల్లో అమలువుతున్న డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం ద్వారా ప్రభుత్వ బడుల్లో విద్యా ర్థులకు రుచి, శుచి, శుభ్రతతో కూడిన భోజనం అందిస్తున్నాం. స్మార్ట్ కిచెన్స్ విధానంపై కొందరు చేస్తున్న ఆరోపణలు వాస్తవం కాదు. ఈ ఆరోపణలను ప్రభుత్వం తీవ్రంగా ఖండిస్తోంది. స్మార్ట్ కిచెన్ల పేరుతో వంట కార్మికులను తొలగిస్తున్నారనే ప్రచారంలో కూడా ఎలాంటి నిజం లేదు. ఎక్కడా ఒక్క కుక్‌ను కూడా తొలగిం చడం లేదు. దశాబ్దాలుగా సేవలు అందిస్తున్న దాదాపు 85 వేల మంది అక్కచెల్లెమ్మల సేవలను ప్రభుత్వం పూర్తిగా గౌరవిస్తుంది. వారి సంక్షేమానికి, ఉపాధి భద్రతకు ఎలాంటి భంగం కలగకుం డా ప్రభుత్వం తగిన జాగ్రత్తలు తీసుకుంటుంది. మధ్యాహ్న భోజన కార్మికులకు ఇప్పటికే ఈ ఏడాది ఏప్రిల్ నెల వరకు జీతా లను/గౌరవ వేతనాలను పూర్తిగా చెల్లించడం జరిగింది. సాంకేతిక కారణాల వల్ల నిలిచిన మిగిలిన స్వల్ప బకాయిలను కూడా త్వరిత గతిన విడుదల చేయడానికి ప్రభుత్వం ఇప్పటికే నిధులు సమకూ ర్చింది. గత ప్రభుత్వం పెండింగ్‌లో ఉంచిన దాదాపు రూ.350 కోట్ల పైచిలుకు బకాయిలను ప్రస్తుత ప్రభుత్వం విడుదల చేసింది. ఈ నిధులలో పాఠశాలల్లో పనిచేసే ఆయాలు, నైట్ వాచ్‌మెన్‌ల జీతాలతో పాటు, విద్యార్థులకు అందించే గుడ్లు, చిక్కీలు, శానిటరీ నాప్‌కిన్ల వెండర్లకు సుదీర్ఘకాలంగా ఇవ్వాల్సిన బకాయిలు కూడా కలిసి ఉన్నాయి. విద్యార్థులకు మేలు చేసే సంస్కరణలను, కార్మి కుల జీవనోపాధిని దెబ్బతీసే చర్యగా చిత్రీకరించడం శోచనీయం. ప్రజల్లో అభద్రతా భావాన్ని సృష్టించడానికి చేస్తున్న ఇలాంటి నిరాధార ఆరోపణలను ప్రజలు నమ్మవద్దని సూచించింది.

# ద్రోణి ప్రభావంతో రెండురోజులు వర్షాలు

అమరావతి(చైతన్యరథం): ఉత్తరాంధ్ర తీరప్రాంతం నుంచి ఛత్తీస్‌గఢ్ మీదుగా మహారాష్ట్ర వరకు ద్రోణివిస్తరించి ఉంద ని విపత్తుల నిర్వహణ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ ప్రఖర్ జైన్ తెలిపారు. అంతర్గత కర్ణాటకనుంచి రాయలసీమ,తమిళనాడు మీదుగా కొమోరిన్ ప్రాంతంవరకు మరో క ద్రోణి విస్తరించి ఉందని పేర్కొన్నారు. దీని ప్రభావంతో మరోరెండు రోజులు మేఘా వృతమైన వాతావరణం తోపాటు చెదురుముదురుగా మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందన్నారు. ఈదురు గాలులు వీచేఅవకాశం ఉందని ప్రజలు అప్రమత్తంగాఉండాలని సూచిం చారు. కోస్తాంధ్ర జిల్లాల్లో అక్కడక్కడా పిడుగులతోకూడిన తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు,రాయల సీమజిల్లాల్లో కొన్నిచోట్ల తేలికపాటి వర్షాలకు అవకా శం ఉందని పేర్కొన్నారు. మంగళవారం శ్రీకాకుళం, విజయ నగరం, మన్యం, పోలవరం, కాకినాడ, కోనసీమ, తూర్పు గోదావరి, పశ్చిమగోదావరి, ఏలూరు, ఎన్టీఆర్ జిల్లాల్లో అక్కడక్కడ పిడుగులతో కూడినతేలికపాటి నుంచిమోస్తరు వర్షాలు, మిగతాజిల్లాల్లో కొన్నిచోట్ల తేలికపాటి వర్షా లకు అవకాశం ఉందన్నారు. ఆదివారం సాయంత్రం 4గంటల నాటికి గుంటూరు జిల్లా మంగళగిరిలో 68.2మిమీ, విజయ నగరం జిల్లా రాజాంలో 52.5మిమీ, గుంటూరుజిల్లా కాకుమానులో 51.5 మిమీ, తాడేపల్లిలో 45.2 మిమీ,ఎన్టీఆర్ జిల్లా కవులూరులో 41.5 మిమీ, బాపట్ల జిల్లా భట్టిప్రోలు 39.9 మిమీ చొప్పున వర్షపాతం నమోదైందని వివరించారు.



చైతన్యరథం

# వెంకయ్య నాయుడి జీవితం భవిష్యత్తు తరాలకు ఆదర్శం

- సామాన్య రైతు కుటుంబం నుంచి ఉపరాష్ట్రపతి వరకు ప్రయాణం అత్యద్భుతం
- ఆయన గురించి ఎన్ని పుస్తకాలు రాసినా తక్కువే
- ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర ప్రశంసలు
- విజయవాడలో వెంకయ్య 'నాయకుడు' పుస్తకావిష్కరణ




అమరావతి(చైతన్యరథం): పంచెకట్టుతో నిలువెత్తు తెలుగు దనం ఉట్టిపడే వెంకయ్య నాయుడు గురించి ఎన్ని పుస్తకాలు రాసినా తక్కువేనని గనులు, భూగర్భ వనరులు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు. విజయవాడ ది వెన్యూ కన్వెన్షన్‌లో ఆదివారం నిర్వహించిన వెంకయ్య 'నాయకుడు' పుస్తకావిష్కరణ వేడుకలో ఆయన పాల్గొని ప్రసంగించారు. ఇది కేవలం ఒక పుస్తకం కాదు. అసమాన్య వ్యక్తిత్వం, సుదీర్ఘ ప్రజా జీవితం, విలువలతో కూడిన నిరతంతర ప్రయాణానికి అక్షర రూపం. వెంకయ్య నాయుడు గారి వ్యక్తిత్వానికి పుస్తకరూపం ఇచ్చిన రచయిత మాశర్మకి ప్రత్యేక ధన్యవాదాలు. ఒక సాధారణ రైతు కుటుంబంలో పుట్టి, విద్యార్థి దశ నుండే అనేక ఉద్యమాల్లో భాగస్వాములైన వెంకయ్య నాయుడు గారి వ్యక్తిత్వం భావితరా లకు ఆదర్శమని ప్రశంసించారు. శాసనసభ్యునిగా, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడిగా, జాతీయ ప్రధాన కార్యదర్శిగా, జాతీయ అధ్యక్షుడి గా, కేంద్ర మంత్రిగా, ఉపరాష్ట్రపతిగా ఏ పదవి చేపట్టినా ఆ పదవికే వన్నె తీసుకొచ్చే విధంగా చూపించిన అసమాన్య ప్రతిభ దేశ ప్రజలందరికీ ఆదర్శం. అలాంటి వ్యక్తి మన రాష్ట్రానికి చెంది న వ్యక్తి అని చెప్పు కోవడానికి గర్వంగా ఉంది. ఏ ప్రసంగంలో చూసినా మాతృభాష గురించి ఎక్కువగా ప్రస్తావించడం ఆయనకు మాతృభాషపై ఉన్న గౌరవానికి నిదర్శనం. పార్లమెంటులో కూడా మాతృభాషలో మాట్లాడేందుకు సభ్యులకు అవకాశం కల్పించడం భాషా సేవకు నిదర్శనం. పదవీ విరమణ చేశాను తప్ప.. పెదవి విరమణ చేయలేదని చెప్పడం దేశం పట్ల ఆయనకు ఉన్న చిత్తశుద్ధికి నిదర్శనం. విద్యార్థుల్లో చైతన్యం తీసుకురావడమంటే ఎంతో మక్కువ.

అందుకే ఏ కార్యక్రమానికి పిలిచినా, ఏ ప్రాంతానికి పిలిచినా తప్పకుండా హాజరవుతారు. వెంకయ్య నాయుడు గారి జీవితం సింధువు.. నేను స్పృశించినది ఒక బిందువు మాత్రమేనని రచయిత పేర్కొనడం హర్షణీయం. కృష్ణా జిల్లా అభివృద్ధిలో వెంకయ్య నాయుడు చొరవ భవిష్యత్తు తరాలకు ఆదర్శప్రాయం. ఈ పుస్తకం చదవడం ద్వారా యువతకు ఎంతో ఆదర్శంగా నిలు స్తుందని మనస్ఫూర్తిగా ఆకాంక్షించారు.

# పాయకరావుపేట మత్స్యకారుల కల సాకారం

- ఫిష్ ల్యాండింగ్ కేంద్రాలకు శంకుస్థాపన
- పాల్గొన్న హోంమంత్రి అనిత, బీసీ జనార్ధన్‌రెడ్డి



అనకాపల్లి(చైతన్యరథం): పాయకరావుపేట నియోజకవర్గం నక్కపల్లి మండలంలో హోంమంత్రి వంగలపూడి అనిత, ఆర్ అండ్ బీ శాఖ మంత్రి బీసీ జనార్ధన్‌రెడ్డి పర్యటించారు. ఈ సందర్భంగా బోయపాడు, దొండవాక తీరాల్లో నిర్మించ తలపెట్టిన రెండు ఫిష్ ల్యాండింగ్ కేంద్రాలకు మంత్రులు శంకుస్థాపన చేశా రు. ఫిష్ ల్యాండింగ్ కేంద్రాలకు భూమిపూజ చేయడంతో కూటమి ప్రభుత్వానికి, హోంమంత్రి అనితకు స్థానిక మత్స్యకారు లు ధన్యవాదాలు తెలిపారు. ఫిష్ ల్యాండింగ్ కేంద్రాల శంకు స్థాపన అనంతరం బోయపాడులో హోంమంత్రి వంగలపూడి అనిత సభలో ప్రసంగించారు. కొన్ని సంవత్సరాలుగా మత్స్యకార సోదరులు జెట్టి కోసం ఎదురుచూస్తున్నారని ఆమె పేర్కొన్నారు. ఏపీలో మూడు ఫిష్ ల్యాండింగ్ సెంటర్లు వస్తే.. పాయకరావుపేట నియోజకవర్గానికి రెండు తీసుకువచ్చామని అనిత తెలిపారు. నియోజకవర్గంలోని మత్స్యకార సోదరులతో తనకు ఎంతో ఆప్యా యత ఉందని చెప్పారు. తాను మత్స్యకార గ్రామంలోనే టీచర్‌గా కూడా పని చేసినట్లు హోంమంత్రి గుర్తు చేసుకున్నారు. కూటమి ప్రభుత్వంలో అభివృద్ధి, సంక్షేమానికి పెద్దపీట వేశామని ఈ సందర్భంగా చెప్పుకొచ్చారు. రెండేళ్ల కాలంలో సుమారు రూ. 600 కోట్లతో నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసినట్లు వెల్లడించారు. ఆర్ అండ్ బీ శాఖ నుంచి రూ.100 కోట్లతో అభివృద్ధి పనులు కూడా చేశామని అనిత పేర్కొన్నారు. నియోజకవర్గానికి బీసీ వెల్ఫేర్ బాలికల హాస్టల్‌ను తీసుకువచ్చామని, మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ కూడా ఏర్పాటు చేయనున్నట్లు పేర్కొన్నారు. నియోజక వర్గంలో తొమ్మిది వేల మత్స్యకార కుటుంబాలు ఉన్నాయని, వారికి మేలు చేసేలా ఈ ఒక్కరోజే రూ.60 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసినట్లు వెల్లడించారు. ఎన్డీఏ ప్రభుత్వం మత్స్యకారులకు, వారి గ్రామాల కు అధిక ప్రాధాన్యత ఇస్తూ అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తోందని చెప్పారు.

# నిండు జీవితానికి రెండు చుక్కలు

- 5 ఏళ్ల లోపు చిన్నారులకు వేయించాలి
- పోలియో రహిత సమాజానికి కృషి చేద్దాం
- మంత్రి డోలా బాల వీరాంజనేయస్వామి

కొండపి(చైతన్యరథం): పోలియో రహిత సమాజ స్థాపనకు ప్రతిఒక్కరూ భాగస్వాములు కావాలని మంత్రి డోలా బాల వీరాంజనేయస్వామి పిలుపునిచ్చారు. ఆదివారం జాతీయ పల్స్ పోలియో కార్యక్రమంలో భాగంగా టంగుటూరు మండలం తూర్పునాయుడుపాలెం పంచాయతీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పోలియో కేంద్రాన్ని మంత్రి సందర్శించి అక్కడ ఉన్న ఐదు సంవత్సరాల లోపు చిన్నారులకు ఆయన స్వయంగా నోట పోలియో చుక్కలు వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. జిల్లాలో 1,56,477, మంది 0–5 సంవత్సరాల చిన్నారులు ఉన్నార న్నారు. రాష్ట్రంలోని ప్రతి ఒక్క బిడ్డ ఆరోగ్యంగా ఉండాలనేదే ప్రభుత్వ సంకల్పమని స్పష్టం చేశారు. పల్స్ పోలియో ప్రజా ఉద్యమం కావాలని పేర్కొన్నారు. ఐదేళ్ల లోపు పిల్లలు ఉన్న ప్రతి తల్లిదండ్రూ బాధ్యతగా తమ పిల్లలకు పోలియో చుక్కలు వేయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యశాఖాధికారి టి.వెంకటేశ్వర్లు, వైద్య ఆరోగ్య శాఖ అధికారులు, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు, అంగన్వాడీ సిబ్బంది పాల్గొన్నారు.



# టీటీడీకి అనంత్ అంబానీ భారీ విరాళం



- రూ.27.5 కోట్లతో 25 ఎలక్ట్రిక్ బస్సులు
- రిలయన్స్ సంస్థ నుంచే డ్రైవర్ల జీతభత్యాలు
- ఛార్జింగ్ స్టేషన్ల ఏర్పాటుకు నిధులు
- గోశాల ఆధునికీకరణకు అంగీకారం

తిరుమల(చైతన్యరథం): ప్రముఖ పారిశ్రామికవేత్త, రిలయన్స్ ఇండస్ట్రీస్ అధినేత ముఖేశ్ అంబానీ తనయుడు అనంత్ అంబానీ తిరుమల శ్రీ వేంకటేశ్వరస్వామిని దర్శించుకున్నారు. ఆదివారం తెల్లవారుజామున శ్రీవారి సుప్రభాత సేవలో పాల్గొన్న అనంత్ అంబానీ, అనంతరం ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారి ఆశీస్సులు పొందారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు వేదమంత్రాలతో ఆయనకు ఆశీర్వచనం అందించగా, టీటీడీ అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు, శేషవస్త్రాలను అందజేసి సత్కరించారు. తిరుమల పర్యటన సందర్భంగా అనంత్ అంబానీ టీటీడీకి భారీ విరాళం ప్రకటించడం విశేషంగా నిలిచింది. తిరుమల రూ.27.5కోట్లతో 25ఎలక్ట్రిక్ బస్సుల ను టీటీడీకి విరాళంగా ఇచ్చేందుకు ఆయన అంగీకారం తెలిపారు. ఈ బస్సులకోసం ఛార్జింగ్ స్టేషన్ల ఏర్పాటుకు నిధులు ఇస్తామని చెప్పారు. బస్సు డ్రైవర్ల జీతభత్యాలను కూడా రిలయన్స్ సంస్థ నుంచే ఇస్తామని టీటీడీకి వివరించారు. గుజరాత్ వంతారాలో ఉన్నట్లుగా టీటీడీ గోశాలను ఆధునికీ కరించడానికి ఆయన అంగీకరించారు. తిరుమల శ్రీవారి సన్నిధి లో పూజలు చేసిన అనంత్ అంబానీ, దేశ ప్రజల సంక్షేమం, శాంతి, సుభిక్షం కోసం ప్రత్యేకంగా ప్రార్థించారు. ఈ సందర్భంగా తిరుమలకు వచ్చిన భక్తులు అనంత్ అంబానీని చూసేందుకు ఆసక్తి చూపించారు. ఆలయ పరిసరాల్లో భద్రతా ఏర్పాట్ల మధ్య ఆయన పర్యటన ప్రశాంతంగా సాగింది. శ్రీవారి దర్శనం అనంతరం ఆలయ అధికారులు అనంత్ అంబానీతో కాసేపు సమావేశమై టీటీడీ చేపడుతున్న వివిధ సేవా కార్యక్రమాల గురించి వివరించినట్లు తెలుస్తోంది.

# అంబేద్కర్ బాలికల గురుకులం తనిఖీ

- **సందర్శించిన మంత్రి బాలవీరాంజనేయస్వామి**
- **ప్రహరీ గోడ, డ్రైనేజీ పనుల పరిశీలన**

కొండపి(చైతన్యరథం): పట్టణంలోని అంబేద్కర్ బాలికల గురుకులాన్ని ఆదివారం మంత్రి డోలా బాల వీరాంజనేయస్వామి ఆదివారం సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాలలో రూ.50 లక్షలతో నిర్మిస్తున్న ప్రహరీ గోడ, డ్రైనేజీ నిర్మాణ పనులు మంత్రి పరిశీలించారు. త్వరగా పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. అనంతరం విద్యార్థులతో మంత్రి ముచ్చటించారు. కష్టపడి చదివి ఇంటర్ అనంతరం ఐఐటీ, నీట్, సెంట్రల్ యూనివర్సిటీతో పాటు ప్రతిష్టాత్మక యూనివర్సిటీల్లో సీట్లు సాధించాలని ఆకాంక్షించారు.



# పాపుల.. 'పరిరక్షణ' డ్రామా చెల్లదు!

అమరావతికి వ్యతిరేకిని కానని నమ్మబలికి అధికారంలో వచ్చిన జగన్‌రెడ్డి మూడు నెలలకే రాజధానిపై విషాన్ని విరజిమ్మి, వేల కోట్ల ప్రజాధనంతో అప్పటి తెలుగుదేశం ప్రభుత్వం చేపట్టిన పనులన్నింటినీ పాడుపెట్టి అమరావతి ఆయువు తీశారు. ఐదు కోట్ల ఆంధ్రుల భవితకు ఆలంబన కావాల్సిన అమరావతిని ఆదిలోనే దుంపనాశనం చేసి, స్వర్ణాంధ్రకు సమాధి కట్టిన మహాపాపి జగన్‌రెడ్డి! అమరావతి విషయంలో జగన్‌రెడ్డి చేసిన విధ్వంసం కేవలం ఆర్థికపరమైనదే కాదు, అదొక వ్యవస్థపై దాడి. వేల కోట్ల ప్రజాధనం ఖర్చు చేసి సిద్ధం చేసిన మౌలిక సదుపాయాలను వదిలేసి, అడవిని తలపించే విధంగా పెరిగిన పిచ్చి మొక్కల మధ్య రాజధానిని వదిలేసిన తీరు చూస్తే, అమరావతి అభివృద్ధిపట్ల జగన్ అండ్ కోకి ఉన్న చిత్తశుద్ధి అర్థమవుతుంది. సొంత రాష్ట్ర రాజధాని అమరావతి నిర్మాణాన్ని నిలిపివేసి, ప్రజలను ప్రాంతాల వారీగా విడగొట్టి రాజకీయ లబ్ధి పొందాలని చూసిన వారికి ఇప్పుడు అమరావతిపై అకస్మాత్తుగా ఇంత ప్రేమ పుట్టుకు రావడం వింతల్లో వింత! వైసీపీ నేతల మాటలు మారి ఉండొచ్చు.. కానీ వారి హయాంలో జరిగిన విధ్వంసాలకు లెక్కలేనన్ని సాక్ష్యాలు. ఆనాడు కూల్చివేసిన భవనాలు, నిలిపివేసిన పనులు, అన్యాయానికి గురైన రైతుల కన్నీళ్లు -ఇవన్నీ ప్రజల మదిలో పచ్చిగానే ఉన్నాయి. అమరావతిని విధ్వంసం చేసినవారు, ఇప్పుడు దాని అభివృద్ధిని చూసి ఓర్వలేకనో, లేక రాజకీయంగా మనుగడ సాగించడానికో మాట్లాడుతున్న మాటలు ప్రజలు గుర్తించలేరని అనుకోవడం వారి భ్రమే. ఒకవైపు అభివృద్ధిని అడ్డుకుంటూనే, మరోవైపు అమరావతిపై ప్రేమ ఒలకబొయ్యడం ఎవరిని మభ్యపెట్టడానికి?

> ***అమరావతిని శ్మశానమని, ఎడారని, వేశ్యల రాజధానని తూలనాడి విధ్వంసం చేసిన చేతులే నేడు పరిరక్షణ పతాకలు పట్టుకుని వీధుల్లో తిరుగుతున్నాయి. ఐదేళ్లపాటు రాజధాని రైతులను పగవాళ్లుగా చూసి హింసించిన వారే ఇప్పుడు వారి పక్షాన మాట్లాడుతున్నారు. సీఆర్డీఏను అసెంబ్లీలో రద్దు చేసిన వారే నేడు సీఆర్డీఏ పరిరక్షకులుగా అవతారమెత్తే ప్రయత్నం చేస్తున్నారు. అమరావతిపై కక్షగట్టిన మహాపాపులకు నేడు హఠాత్తుగా పుట్టిన ఈ 'ప్రేమ' రాజకీయ మనుగడ కోసం వేసిన కొత్త వేషం మాత్రమే! విధ్వంసకులు పరిరక్షకులుగా మారే నాటకాన్ని ప్రజలు నమ్మరు. చరిత్ర హర్షించదు!!***



## అది 'ప్రేమ' కాదు -రాజకీయ క్రీడ!

ఐదేళ్లపాటు అమరావతిని నిర్వీర్యం చేయడానికి నిరంతరం పాటుపడిన వైసీపీ నేతలు నేడు దాని పరిరక్షకులమంటూ వీధుల్లో నాటకాలు ఆడుతున్నారు. జగన్ జమానాలో అమరావతి నాశనం కోసం చేయని పాపాలు లేవు. వైసీపీ నాయకులు ఏ మాత్రం పాపభీతి లేని పాతకులు. ఒక కలల నగరం, ఒక రాష్ట్ర ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలవాల్సిన అమరావతిని తన రాజకీయ క్రీడలో పావుగా మార్చిన ఘనుడు జగన్. అమరావతి ప్రాంతం కాదు, లక్షలాది రైతుల త్యాగానికి ప్రతీక. అలాంటి అమరావతిని కూల్చాలని చూసి మూడు రాజధానులంటూ రాష్ట్రాన్ని నిలువునా ముంచిన త్రిపురాసురుడిని బ్యాలెట్ పోరులో వధించింది ఏపీ ప్రజానీకం. ఇప్పుడు రెండేళ్ల తర్వాత 'మావిగన్' అంటూ కొత్త పాట అందుకున్న జగన్, అమరావతి రైతుల పరిరక్షణ కమిటీ పేరిట రాజధాని రైతుల మధ్య చిచ్చుపెట్టేందుకు మొదలుపెట్టిన కుట్రలపై రైతుల నుండి తీవ్ర ప్రతిఘటన ఎదురైంది.

## జగన్ పాపాలు జన్మకు చెరపలేం!

అమరావతిని నాశనం చేసిన జగన్మాయగాళ్లకు అమరావతి పరిరక్షణ గురించి మాట్లాడే అర్హత ఉన్నదా? అని రైతులు ప్రశ్నిస్తున్నారు. అమరావతి విషయంలో జగన్‌రెడ్డి చేసిన తప్పులు, మహాపాపాలు ప్రపంచం ముందు వేయివాట్ల బల్బు వెలుగులో కనిపిస్తున్నాయి. అమరావతిపై చేసిన పాపాలు జగన్ జీవితం నుండి ఈ జన్మకు చెరిపేయలేనివే అని చెప్పాలి. సీఆర్డీఏను రద్దు చేస్తూ అసెంబ్లీలో బిల్లు పెట్టింది ఎవరు? రాజధాని నిర్మాణాన్ని నిలిపివేసింది ఎవరు? రైతులను కోర్టుల చుట్టూ తిరిగేలా చేసింది ఎవరు? అమరావతిని శ్మశానంతో, ఎడారితో, వేశ్యల రాజధానితో పోల్చి అవమానించింది ఎవరు? ఈ ప్రశ్నలకు సమాధానం చెప్పకుండా సీఆర్డీఏ పరిరక్షణ పేరుతో అమరావతిపై ప్రేమను ఒలకబోయడం నిజంగా రైతుల కోసమా? లేక రాజకీయ మనుగడ కోసం కొత్త నాటకమా? అని రైతులు ప్రశ్నిస్తున్నారు. అమరావతిలో భవనాలన్నీ గ్రాఫిక్స్ అని, అది ఒక ఎడారి, శ్మశానమని, ముంపు ప్రాంతమని, ఇన్‌సైడ్ ట్రేడింగ్ అని నానా విధాలా తూలనాడి అమరావతి రెక్కలు విరిచారు. సొంత మీడియాలో అమరావతిని వేశ్యల రాజధానిగా వర్ణించారు. అమరావతి నిర్మాణానికి రుణమిచ్చేందుకు ముందుకొచ్చిన సంస్థలకు అడ్డుపడ్డారు. రాజధాని నిర్మాణంలో పాలుపంచుకోవద్దంటూ సింగపూర్ ప్రతినిధులకు లేఖలు రాశారు. సింగపూర్ ప్రభుత్వాన్నే బెదిరించి అమరావతి ప్రాజెక్టు నుండి తరిమేసి, రివర్స్ టెండరింగ్ పేరిట అంతర్జాతీయ స్థాయిలో రాష్ట్రం పరువు తీశారు. క్యాబినెట్ సమావేశాలకు తప్ప సచివాలయం ముఖం చూడడానికి, అమరావతి పేరు పలకడానికి కూడా ఇష్టపడలేదు. రాజధాని రైతులను పగవాళ్లుగా భావించి వారిని అన్ని రకాలుగా హింసించారు. అమరావతి ఉద్యమంలో మహిళా రైతులను గాడిదలను బాదినట్లు బాది రాయలేని విధంగా దుర్భాషలాడారు. ఇప్పుడు అదే అమరావతి రైతులపై కపట ప్రేమను ప్రదర్శిస్తున్నారు. అమరావతిలో రోడ్లను సైతం తవ్వించారు; రాజధానికి భూములిచ్చిన రైతులను పెయిడ్ ఆర్టిస్టులుగా, పెయిడ్ ఉద్యమంగా చిత్రించారు. 1,631 రోజులు రాజధానిగా అమరావతినే కొనసాగించాలని రైతులు, మహిళలు రాత్రింబగళ్లు ఆందోళన చేసినా, రాజధానికి భూములిచ్చిన రైతులు గుండెలు ఆగినా, ఆత్మహత్యలు చేసుకుంటున్నా పట్టించుకోకుండా ఎవరు అడ్డు వస్తారో చూస్తాం, ఏ పరిస్థితుల్లోనూ రాజధానిని విశాఖకు తరలించి తీరతామని అప్పటి వైసీపీ మంత్రులు, నాయకులు సవాళ్లు విసిరారు. రైతుల పాదయాత్రను అడ్డుకున్నారు. పాదయాత్రలో రైతులు రోడ్లపై భోజనం చేయడాన్ని కూడా అడ్డుకున్నారు. తర్వాత సీఆర్డీఏను రద్దు చేసి, నిరంకుశంగా మంద బలంతో వికేంద్రీకరణ బిల్లును అసెంబ్లీలో ఆమోదించుకున్నారు. ఇటువంటి మహాపాపులు అమరావతి పరిరక్షణ పన్నాగంతో రైతులపై మొసలి కన్నీరు కారుస్తున్నారు. రైతులపై పెట్టిన కేసులను, వేధింపులను, రాజధాని నిర్మాణాన్ని నిలిపివేసిన విధానాలను, పెట్టుబడిదారుల్లో కలిగించిన అనిశ్చితిని ప్రజలు ఇంకా మర్చిపోలేదు.

## అమరావతా? లేక మావిగనా?

అసెంబ్లీ సాక్షిగా సీఆర్డీఏ చట్టాన్ని రద్దు చేసిన వారు అదే సీఆర్డీఏను కాపాడతామని బయలుదేరడం హాస్యాస్పదం. అమరావతిని విధ్వంసం చేసిన వారు, అక్కడ అభివృద్ధిని అడ్డుకున్న వారు ఇప్పుడు పరిరక్షకులుగా అవతారం ఎత్తడం అంటే -దొంగే దొంగని అరిచినట్లు. నైతికత లేని రాజకీయంలో ప్రజల మనోభావాలతో ఆడుకోవడంలో వైసీపీ నాయకులు సిద్ధహస్తులని మరోసారి నిరూపితమైంది. అమరావతిపై ప్రేమ అనేది చిత్తశుద్ధిలో కనపడాలి - రాజకీయ అస్త్రంగా వాడుకోవడానికి కాదు. అమరావతిని ఎడారిగా మార్చాలని చూసిన వారు ఇప్పుడు కాపాడతామని చెప్పడంకంటే పెద్ద రాజకీయ మోసం మరొకటి ఉండదు. ప్రజలు అన్నీ గమనిస్తున్నారు. ఎవరు అమరావతిని నిర్మాణం మొదలుపెట్టారో, ఎవరు విధ్వంసం చేశారో, ఎవరు ఇప్పుడు కపట నాటకాలు ఆడుతున్నారో ప్రజలకు బాగా తెలుసు. చరిత్ర పుటల్లో చెరగని ముద్ర వేయాలంటే విధ్వంసకర రాజకీయాలు మానుకుని నిర్మాణాత్మక వైఖరిని అవలంబించడం ఉత్తమం. ప్రజల ఆశీస్సులతో నిర్మితమవుతున్న అమరావతిపై ఇటువంటి 'మహాపాపుల' కపట ప్రేమను ప్రజలు ఎప్పటికీ నమ్మరు. ఇంకా జగన్ రెడ్డి అమరావతిని ఎడారిగా మార్చాలని కంకణం కట్టుకుని, 'మావిగన్' అనే పేరుతో ఏదో గొప్ప ఘనకార్యం చేస్తున్నట్లు బిల్డప్ ఇస్తున్నారు. ఆ పేరు వెనుక ఉన్నది అమరావతిని నిర్వీర్యం చేసే విషపు అజెండానే. గత ఐదేళ్లు అమరావతిపై ఎందుకు కక్ష కట్టారో, అసలు అమరావతిపై జగన్ రెడ్డి వైఖరి ఏమిటో స్పష్టంగా ప్రజలకు చెప్పాలి. అప్పుడే అమరావతిలో పర్యటించే హక్కుంటుంది. ఏదేమైనా రైతులపట్ల వారికి ఉన్నది ప్రేమ కాదు -ఆ ప్రాంతంపై వారికి ఉన్న రాజకీయ పగ. అమరావతిని సర్వనాశనం చేసిన వారు ఇప్పుడు 'పరిరక్షణ కమిటీ' ముసుగు వేసుకుని వస్తుంటే ప్రజలు నవ్వుకుంటున్నారు. అమరావతి పాపులు రాజధాని వీధుల్లో తిరుగుతుంటే ఆ ప్రాంతం అపవిత్రం అవుతుందని భావించిన రైతులు వారిని తిరగబడి అడ్డుకున్నారు. రాజకీయాల్లో కపట నాటకాలతో గెలవాలని చూడడం రాజకీయ శవాలకే చెల్లుతుంది. అమరావతిని శ్మశానం, ఎడారి, వేశ్యల రాజధాని అన్న వారికి దాని పరిరక్షణ గురించి మాట్లాడే హక్కు లేదు. అమరావతిని విధ్వంసం చేసిన మీ పాపాలు ఈ పరిరక్షణ నాటకాలతో ప్రాయశ్చిత్తం కావు. చరిత్ర మిమ్మల్ని విధ్వంసకులుగానే గుర్తుంచుకుంటుంది తప్ప, పరిరక్షకులుగా కాదు. ఇకనైనా డ్రామాలు, వీది నాటకాలు ఆపండి. పవిత్రమైన అమరావతిని ప్రశాంతంగా ఉండనివ్వండి.

**- నీరుకొండ ప్రసాద్**

# రెచ్చగొట్టాలని చూస్తే కొత్త తరహా ఉద్యమం

- అవసరమైతే తాడేపల్లి ప్యాలెస్‌ను ముట్టడిస్తాం
- అభివృద్ధిని అడ్డుకోవడమే వైసీపీ లక్ష్యం
- అమరావతికి పెట్టుబడులు రాకుండా కుట్రలు
- అన్నదాతల ప్రయోజనాలకు వారు వ్యతిరేకం
- అమరావతి అంశాన్ని రాజకీయాలకు వాడుకోవద్దు
- మీడియా సమావేశంలో రాజధాని రైతుల హెచ్చరిక




అమరావతి(చైతన్యరథం): రాజధాని ప్రాంతంలో వైసీపీ నాయకులు రౌడీ మూకలతో చెలరేగిన ఘటనకు సంబంధించి రాజధాని రైతులు స్పందించారు. వైసీపీ వైఖరిని తీవ్రంగా ఖండించారు. అమరావతి అభివృద్ధిని అడ్డుకోవడమే వైసీపీ లక్ష్యమని ధ్వజమెత్తారు. రాజధాని నిర్మాణాన్ని నిలిపివేయడానికి వైసీపీ నేతల కుట్రలు నేటికీ జరుగుతున్నాయని మండిపడ్డారు. ఆదివారం అమరావతిలోని మందడంలో మీడియా సమావేశం ఏర్పాటు చేసి రాజధాని రైతులు పలు కీలక విషయాలు వెల్ల డించారు. అన్నదాతల ప్రయోజనాలకు వైసీపీ నేతలు వ్యతిరేకం గా వ్యవహరించారని దుయ్యబట్టారు. అమరావతి అభివృద్ధి కొందరికి ఇష్టం లేదని చెప్పుకొచ్చారు. అమరావతిలో మాజీ మంత్రి పేర్ని నాని ఇతర వైసీపీ ముఖ్య నేతల పర్యటనపై తాము అభ్యంతరం తెలిపామని అన్నారు. తమను వైసీపీ రెచ్చగొట్టొద్దని హెచ్చరించారు. అవసరమైతే కొత్త తరహా ఉద్యమానికి తాము సిద్ధమని స్పష్టం చేశారు. అమరావతి రైతులకు న్యాయం చేయా లని అన్నదాతలు డిమాండ్ చేశారు. దానికోసం రాజధాని అభివృద్ధిని అడ్డుకునే వైసీపీ ప్రయత్నాలను మానుకోవాలని హితవు పలికారు. వైసీపీ నాయకులు అధికారం ఉన్నప్పుడు ఒకలా, ప్రతిపక్షంలో మరోలా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. అమరావతి అంశాన్ని రాజకీయాలకు వాడుకోవద్దని సూచించారు. మళ్లీ ఇలాంటి చర్యలు జరిగితే తీవ్ర ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు. అవసరమైతే 10 వేల మంది రైతులతో తాడేపల్లి ప్యాలెస్‌ను, వైసీపీ కార్యాలయాలను ముట్టడిస్తామని వార్నింగ్ ఇచ్చారు. జగన్ హయాంలో మూడు రాజధానులతో ప్రజలను అయోమయంలోకి నెట్టారని ఆరోపించారు. అందుకే రాజధానికి వచ్చిన వైసీపీ బృందాన్ని తాము అడ్డుకున్నామని అన్నారు. 1631 రోజుల ఉద్యమంలో వైసీపీ నాయకులు ఎందుకు తమను పరామర్శించలేదని ప్రశ్నించారు. ఇప్పటికైనా వైసీపీ నేతలు కవ్వింపు చర్యలు మానుకోవాలని డిమాండ్ చేశారు.

### జగన్‌కు అమరావతిపై మాట్లాడే నైతిక హక్కు లేదు

తమపై టీడీపీ వారు దాడి చేశారనే ఆరోపణలు అవాస్తవమని అమరావతి రైతన్నలు వివరణ ఇచ్చారు. రాజధాని నిర్మాణాన్ని వైసీపీ నేతలు అడ్డుకునే కుట్ర చేస్తోన్నారని ఆరోపించారు. జగన్ కు అమరావతిపై మాట్లాడే నైతిక హక్కు లేదని అన్నారు. సంఘీభావం పేరుతో రాజకీయాలు చేయొద్దని హితవు పలికారు. మహిళా రైతుల ప్రశ్నలకు జగన్ అండ్ కో సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. అమరావతి అంతర్జాతీయ స్థాయి రాజధానిగా అభివృద్ధి చెందుతుందని ధీమా వ్యక్తం చేశారు. వైసీపీ ఐదేళ్లలో అమరావతికి ఎందుకు నిధులు కేటాయించలేదని ప్రశ్నల వర్షం కురిపించారు. మూడు రాజధానుల పేరుతో అభివృద్ధిని వైసీపీ నేతలు అడ్డుకున్నారని ఆగ్రహించారు. అమరావతి రాజధానిని ఎవరూ ఆపలేరని స్పష్టం చేశారు. అమరావతికి పెట్టుబడులు రాకుండా వైసీపీ నేతలు కుట్రలు చేస్తున్నారని ధ్వజమెత్తారు. అమరావతి అభివృద్ధి కోసం ఎంతటి త్యాగానికైనా సిద్ధమని స్పష్టం చేశారు. రాజధానిపై వైసీపీ కుట్రలు కొనసాగితే గట్టిగా బదులిస్తామని అమరావతి రైతులు హెచ్చరించారు.

# తిరుమల శ్రీవారి సేవలో మంత్రి దుర్గేష్



తిరుమల(చైతన్యరథం): సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్‌కళ్యాణ్ నేతృత్వంలో రాష్ట్రం అన్ని రంగాలలోనూ అగ్రగామిగా దూసుకుపోవాలని ఆ కలియుగ ప్రత్యక్ష దైవం వేంకటేశ్వర స్వామి వారిని ప్రార్థించినట్లు మంత్రి కందుల దుర్గేష్ వెల్లడించారు. నిడదవోలు నియోజకవర్గ జనసేన నేతలతో కలిసి ఆదివారం ఆయన తిరుమల శ్రీవారిని దర్శించుకున్నారు. ం

అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. అత్యంత నిష్ఠతో చాతుర్మాస దీక్షను స్వీకరించిన పవన్‌కళ్యాణ్ దీక్ష ఎటువంటి విఘ్నాలు లేకుండా నిరాకంటంగా, దిగ్విజయంగా పూర్తికావాలని ఆ శ్రీని వాసుడిని వేడుకున్నట్లు తెలిపారు. రాష్ట్ర భవిష్యత్తు కోసం, ప్రజల శ్రేయస్సు కోసం ఆయన పడుతున్న తపన, చేస్తున్న కృషి సంపూర్ణంగా సఫలీకృతం కావాలని ఆకాంక్షించారు. రాష్ట్రం సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని కోరుకున్నట్లు తెలిపారు. మన ప్రజా రాజధాని అమరావతి నిర్మాణ పనులు ఎటువంటి ఆటంకాలు లేకుండా అత్యంత వేగంగా పుంజుకుని ప్రజలందరి ఆకాంక్షలకు ప్రతిరూపమైన అద్భుత రాజధానిగా త్వరలోనే సాకారం కావాలని ప్రార్థించినట్లు వెల్లడించారు.

# అమరావతిలో వైసీపీ కుట్రలు సాగవు

- రైతు పరిరక్షణ పేరుతో నాటకాలు
- చిచ్చు పెట్టాలని చూస్తే ప్రజలు క్షమించరు
- టీడీపీ రాష్ట్ర మైనార్టీ కార్యదర్శి మహమ్మద్ నూర్

అమరావతి(చైతన్యరథం): రాజధాని అమరావతి విషయంలో రైతులను, రాష్ట్ర ప్రజలను మోసం చేసిన వైసీపీ నాయకులు ఇప్పుడు మళ్లీ రైతుల పేరుతో డ్రామాలాడుతున్నారని టీడీపీ రాష్ట్ర మైనారిటీ కార్యదర్శి మహమ్మద్ నూర్ ధ్వజమెత్తారు. రాజధానిని ఐదేళ్ల పాటు నిర్వీర్యం చేసిన ఘనత వైసీపీకి దక్కుతుందని మండిపడ్డారు. గత ప్రభుత్వం మూడు రాజధానుల పేరుతో మూడు ప్రాంతాల్లో వైషమ్యాన్ని రేపి రాజధాని అమరావతి అభివృ ద్ధిని అడ్డుకుని రైతులను అనేక ఇబ్బందులకు గురిచేసి ఇప్పుడు కొత్తగా అమరావతి రైతు పరిరక్షణ పేరుతో కొత్త నాటకానికి తెర లేపారు. కూటమి ప్రభుత్వం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు



నాయుడు చేస్తున్న రాష్ట్ర అభివృద్ధిని చూసి ఓర్వలేక వైసీపీ నాయ కులు మరలా అమరావతి అభివృద్ధిని అడ్డుకోవటానికి కుట్రలు చేస్తున్నారు. ప్రశాంతంగా ఉన్న రాజధానిలో చిచ్చు పెడతానికి చూస్తున్న వైసీపీ నాయకులను రాష్ట్ర ప్రజలు క్షమించరని హితవు పలికారు. గతంలో మాట తప్పను..మడమ తిప్పను అని చెప్పి రాజధాని విషయంలో మాట తప్పిన జగన్‌రెడ్డి..ఇప్పుడు మావిగన్ అని కొత్త పాట పాడుతూ పదేపదే అమరావతిపై కుట్రలు చేస్తూనే ఉన్నారు. రాజధాని అమరావతిగా ఒప్పుకుని అప్పుడు రాజధాని లో అడుగుపెట్టాలని హితవుపలికారు. చేతనైతే కూటమి ప్రభుత్వా నికి సహకరించాలి..అంతేతప్ప ప్రజలను రెచ్చగొట్టే కార్యక్రమాలు మానుకోవాలని హితవు పలికారు,

## ఎలిమినేటర్స్‌లో మెరిసిన

# సింహాద్రి లయన్స్




- 16 పరుగుల తేడాతో విజయం
- పోరాడి ఓడిన విజయవాడ సన్ షైనర్స్
- మంగళగిరిలో చివరి దశకు ఏపీఎల్

విజయవాడ(చైతన్యరథం): మంగళగిరి క్రికెట్ స్టేడియం వేదికగా జరుగుతున్న ఆంధ్రప్రదేశ్ ప్రీమియర్ లీగ్(ఏపీఎల్) మ్యాచ్‌లు అధ్యంతం ఆసక్తికరంగా సాగుతున్నాయి. ఆదివారం జరిగిన ఎలిమినేటర్స్ మ్యాచ్‌లో సింహాద్రి లయన్స్ జట్టు గెలుపొందింది. విజయవాడ సన్ షైనర్స్‌పై 16 పరుగుల తేడాతో విజయం సాధించింది. వర్షం కారణంగా 20 ఓవర్ల మ్యాచ్‌ను 6 ఓవర్లకు కుదించారు. మొదట బ్యాటింగ్ చేసిన సింహాద్రి లయన్స్ జట్టులో హనీషరెడ్డి 12 బంతుల్లో 36 పరుగుల మెరుపు ఇన్నింగ్స్ ఆడగా, ధనుష్ 10 బంతుల్లో 27 పరుగులతో నిలిచాడు. ఆ జట్టు నిర్ణీత ఆరు ఓవర్లలో 6 వికెట్లు కోల్పోయి 84 పరుగులకు చేసింది. ప్రణవ్‌రెడ్డి 2 ఓవర్లు వేసి 38 పరుగులిచ్చి 2 వికెట్లు తీశాడు. టి.భరత్, లలిత్ మోహన్లు చెరో వికెట్ తీశారు. అనంతరం బ్యాటింగ్‌కు దిగిన విజయవాడ సన్‌షైనర్స్ జట్టు ఖాతా తెరవకుండానే మొదటి ఓవర్ రెండో బంతికి ఓపెనర్ పాండురంగరాజు రనౌట్ అయ్యాడు. అదే ఓవర్‌లో బౌలర్ విజయ్ వేసిన ఒక చక్కని బాల్‌కు వన్‌డౌన్ బ్యాట్స్‌మెన్ ఎం. అభినవ్ ఔటయ్యాడు. దీంతో విజయవాడ జట్టు ఖాతా తెరవ కుండానే 2 వికెట్లు కోల్పోయింది. రెండో ఓవర్ అయిదవ బంతికి 5 పరుగులు చేసిన ప్రశాంత్‌కుమార్, బౌలర్ బి.వి.కుమార్ బౌలింగ్ ఔటయ్యాడు. ఓపెనర్ అశ్విన్ హెబ్బర్ 16, షేక్ జకీర్ అబ్బాస్ 21, సి.సిద్ధార్థ 15, పి.తేజస్వి 8 పరుగులు చేసినప్పటికీ నిర్ణత 6 ఓవర్లల్లో 6 వికెట్లు కోల్పోయి 68 పరుగులే చేసింది. దీంతో 16 పరుగుల తేడాతో సింహాద్రి లయన్స్ జట్టు విజయం సాధించింది. బౌలింగ్‌లో విజయ్, వినయ్ చెరో రెండు వికెట్లు తీసుకోగా గిరినాథ్‌రెడ్డి ఒక వికెట్ తీసుకున్నాడు.



విజయనగరం నియోజకవర్గ పార్టీ నాయకులు ఆదివారం పార్టీ కార్యాలయంలో పత్రికా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో వారు మాట్లాడుతూ విజయనగరం సంస్థానానికి చెందిన భూమిని తప్పుడు మార్గాల ద్వారా వైసీపీ ప్రభుత్వం హయాంలో భూ రికార్డులను తారుమారు చేసి వైసీపీ కార్యాలయం నిర్మించారని ఆరోపించారు. సదరు స్థలం విజయనగరం సంస్థానానికి చెందినదని నిరూపించడానికి తమ వద్ద ఆధారాలు ఉన్నాయన్నారు. అది ప్రభుత్వ స్థలం అని నిరూపించే ఆధారాలు మీ వద్ద ఉన్నాయా అని ప్రశ్నించారు. ఈ విషయమై చర్చకు సిద్ధమా అని సవాలు విసిరారు.

# పల్స్‌పోలియో విజయవంతం

## కార్యక్రమాన్ని ప్రారంభించిన మంత్రి గుమ్మిడి సంధ్యారాణి

సాలూరు (చైతన్యరథం): డబ్బివీధి కెహెచ్ స్కూల్లో "పల్స్ పోలియో" కార్యక్రమాన్ని మంత్రి సంధ్యారాణి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర& భంగా మంత్రి సంధ్యారాణి మాట్లాడుతూ రాష్ట్రంలో 49.20 లక్షల మంది పిల్లలకు పోలియో చుక్కలు వేసేందుకు ఏర్పాట్లు జరిగాయన్నారు. మన్యంలో లక్ష మందికి సరిపడేలా ఏర్పాట్లు చేశామన్నారు. చిన్నారులందరికీ మంత్రి స్వయంగా పోలియో చుక్కలు వేసి తల్లులను ఆప్యాయంగా పలకరించారు. ప్రతి ఐదేళ్లలోపు చిన్నారికి తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని తల్లిదండ్రులకు విజ్ఞప్తి చేశారు. పోలియో రహిత సమాజ నిర్మాణానికి పల్స్ పోలియో కార్యక్రమం అత్యంత కీలకమని మంత్రి పేర్కొన్నారు.



# పోలియో రహిత సమాజ సాధనకు సహకరించాలి

## పాల్గొన్న ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి



కురుపాం (చైతన్యరథం): పోలాకి మండలం, మబగాం ప్రాథమిక పాఠశాలలో పల్స్ పోలియో కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు చిన్నారులకు కురుపాం ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి, అర్చన స్వయంగా పల్స్ పోలియో చుక్కలు వేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ఐదేళ్లలోపు బాలబాలికలకు పోలియో చుక్కల తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని సూచించారు. పిల్లలు పోలియో బారిన పడకుండా ముందుగానే పోలియో చుక్కలు వేయించాలని తెలిపారు. భారతదేశాన్ని పోలియోరహితంగా మార్చేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలిసికట్టుగా ఎన్నో ప్రయత్నాలు చేస్తూ వస్తున్నాయన్నారు. ఈ కార్యక్రమం ద్వారా మనం చిన్నారులకు జీవితాంతం ఆరోగ్యాన్ని అందించగలుగుతామని, తమ పిల్లల భవిష్యత్తును కాపాడాలంటే ఈ రెండు చుక్కలు తప్పనిసరిగా వేయించాలన్నారు. ఈ కార్యక్రమంలో పోలాకి పిఎసిఎస్ ఛైర్మన్ భైరి భాస్కరరావు, నీటి సంఘం అధ్యక్షులు ధర్మాన అమ్మనాయుడు, కాయ రవి, మెంద రమేష్, జుత్తు రామారావు, వైద్యాధికారులు ,ఏఎన్ఎం లు, ఆశా వర్కర్లు, అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# రెండే రెండు చుక్కలతో చిన్నారుల భవితకు భరోసా

## ఎస్‌కోట శాసనసభ్యురాలు కోళ్ల లలిత కుమారి

శృంగవరపుకోట (చైతన్యరథం): చిన్నారుల ఆరోగ్య రక్షణే ధ్యేయంగా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పల్స్ పోలియో ఇమ్యునైజేషన్ కార్యక్రమంలో భాగంగా, ఆదివారం ఎల్.కోట పంచాయతీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పోలియో కేంద్రాన్ని నియోజకవర్గ శాసనసభ్యులు కోళ్ల లలిత కుమారి సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె చిన్నారి పిల్లలకు స్వయంగా పోలియో చుక్కలు వేసి ఈ కార్యక్రమాన్ని అధికారికంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి మాట్లాడుతూ భారతదేశాన్ని పోలియో రహిత దేశంగా ఉంచడంలో పల్స్ పోలియో కార్యక్రమం ఎంతో కీలకమైనదన్నారు. ఐదేళ్ల లోపు వయసున్న ప్రతి ఒక్క చిన్నారికీ తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలన్నారు. గతంలో వేయించినప్పటికీ, ఈ విడతలో మళ్లీ చుక్కలు వేయించడం ద్వారా పిల్లలకు సంపూర్ణ రోగనిరోధక శక్తి లభిస్తుందన్నారు. నియోజకవర్గంలో ఒక్క పిల్లాడు కూడా పోలియో చుక్కలు వేసుకోకుండా మిగిలిపోకూడదని పిలుపునిచ్చారు. తల్లిదండ్రులందరూ బాధ్యతగా తీసుకుని తమ పిల్లలను పోలియో కేంద్రాలకు తీసుకువచ్చి చుక్కల మందు వేయించాలని ఆమె పిలుపునిచ్చారు. అలాగే, ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి కృషి చేస్తున్న వైద్య ఆరోగ్య శాఖ సిబ్బందికి, ఆశా వర్కర్లకు, అంగన్‌వాడీ కార్యకర్తలకు ఆమె అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, కూటమి నాయకులు, పంచాయతీ కార్యదర్శి, వైద్య శాఖ అధికారులు, ఏఎన్‌ఎంలు, ఆశా వర్కర్లు, అంగన్‌వాడీ సిబ్బంది మరియు స్థానిక ప్రజలు, తల్లులు తమ పిల్లలతో భారీ సంఖ్యలో పాల్గొన్నారు.



# చిన్నారుల నిండు జీవితానికి రెండు పోలియో చుక్కలు!

## కురుపాం నియోజకవర్గ శాసనసభ్యురాలు తోయక జగదీశ్వరి

పార్వతీపురం (చైతన్యరథం): మన్యం జిల్లా గుమ్మలక్ష్మీపురం మండల కేంద్రంలోని గ్రామ సచివాలయంలో ఆదివారం నిర్వహించిన పల్స్ పోలియో కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్, కురుపాం నియోజకవర్గ శాసనసభ్యురాలు తోయక జగదీశ్వరి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వైద్యుల పర్యవేక్షణలో 0,5 సంవత్సరాల వయస్సు గల చిన్నారులకు పోలియో చుక్కలు వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, "చిన్నారుల నిండు నూరేళ్ల ఆరోగ్యవంతమైన జీవితానికి రెండు పోలియో చుక్కలు ఎంతో ముఖ్యమైనవి. పోలియో రహిత సమాజ నిర్మాణమే ప్రభుత్వ లక్ష్యం. ప్రతి తల్లిదండ్రులు తమ 0, 5 సంవత్సరాల వయస్సు గల పిల్లలకు తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి" అని పిలుపునిచ్చారు. చిన్నారుల ఆరోగ్య పరిరక్షణకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, పోలియో వ్యాధిని పూర్తిగా నిర్మూలించేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా ముందుకు రావాలని ఎమ్మెల్యే పేర్కొన్నారు. కార్యక్రమంలో తాడికొండ వైద్యాధికారి ఎం.బుద్వేశ్వరరావు, నియోజకవర్గ మహిళా కార్యదర్శి వెంపటాపు భారతి, వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు, అంగన్‌వాడీ సిబ్బంది, స్థానిక నాయకులు చిన్న, రాజేష్, రామారావు, మన్మధ, శివ, తదితరులు పాల్గొన్నారు.



# టీడీడీ కాకినాడ జిల్లా తొలి సమావేశం విజయవంతం

కాకినాడ (చైతన్యరథం): కాకినాడ జిల్లా పార్లమెంట్ పార్టీ నూతన కార్యవర్గం ఏర్పడిన తర్వాత జరుపుకుంటున్న మొట్టమొదటి జిల్లా కార్యవర్గ సమావేశం ఆదివారం అత్యంత ఉత్సాహపూరిత వాతావరణంలో జరిగింది. జగ్గంపేటలోని కాకినాడ జిల్లా అధ్యక్షులు శ్రీ జ్యోతుల నవీన్ కుమార్ గారి నివాసంలో, వారి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశం పార్టీ శ్రేణుల్లో నూతనోత్తేజాన్ని నింపింది.

ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణమాట్లాడుతూ నాయకులకు, కార్యకర్తలకు కీలక దిశానిర్దేశం చేశారు.

సంక్షేమానికి పెద్దపీట: రాష్ట్ర ఆర్థిక పరిస్థితి అత్యంత దారుణంగా ఉన్నప్పటికీ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అభివృద్ధి, సంక్షేమం విషయంలో ఎక్కడా వెనకడుగు వేయడం లేదని స్పష్టం చేశారు. అర్హులైన లబ్ధిదారులందరికీ సంక్షేమ పథకాలు నూరు శాతం అందేలా పకడ్బందీ చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. కేంద్రం సహకారం: కేంద్ర ప్రభుత్వ సహకారంతో రాష్ట్రంలోని వివిధ పథకాల అమలుకు 50 శాతం నిధులను తీసుకువస్తున్నామని వివరించారు.



### అందరికీ సొంత ఇల్లు

రాబోయే రెండేళ్ల కాలంలో ఇళ్లు లేని అర్హులైన పేదలందరికీ సొంత ఇళ్లు నిర్మించి ఇస్తామని హామీ ఇచ్చారు. ప్రభుత్వం అహర్నిశలు శ్రమించి చేస్తున్న అభివృద్ధిని, అందిస్తున్న సంక్షేమ ఫలాలను ప్రతి గడపకూ తీసుకెళ్లాల్సిన ప్రధాన బాధ్యత పార్టీ నాయకులు, కార్యకర్తలపైనే ఉందన్నారు. రాబోయే రోజుల్లో కాకినాడ జిల్లాలో పార్టీని మరింత బలోపేతం చేసే దిశగా నాయకులంతా సమష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు.?ప్రజా సమస్యలపై చర్చ: సమావేశంలో పాల్గొన్న కార్యవర్గ సభ్యులందరికీ మాట్లాడే అవకాశం కల్పించారు. క్షేత్రస్థాయిలో ప్రజల నుంచి వస్తున్న స్పందనను సభ్యులు పెద్దలకు వివరించారు. ఈ సలహాలు, సూచనలను పరిగణనలోకి తీసుకుని, వాటిని తీర్మానాల రూపంలో పార్టీ అధిష్టానానికి పంపుతామని నాయకులు హామీ ఇచ్చారు.

?నారా లోకేష్ గారికి ఏకగ్రీవ కృతజ్ఞతలు: పార్టీలో మహిళలకు 33% రిజర్వేషన్ కల్పిస్తూ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ తీసుకున్న చారిత్రాత్మక నిర్ణయంపై సమావేశం హర్షం వ్యక్తం చేసింది. హాజరైన మహిళా నాయకులు, కార్యవర్గ సభ్యులు, ఎమ్మెల్యేలు, మంత్రులు అందరూ ఏకగ్రీవంగా లోకేష్‌కు హృదయపూర్వక కృతజ్ఞతలు, అభిమానాన్ని తెలియజేశారు.

త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ విజయకేతనం ఎగురవేసేలా నాయకులు, కార్యకర్తలు సమష్టిగా పనిచేయాలని తీర్మానించారు. కార్యవర్గ సమావేశం ముగిసిన అనంతరం, మంత్రి పొంగూరు నారాయణ ఆధ్వర్యంలో పార్టీ ఎమ్మెల్యేలు, నియోజకవర్గ ఇన్-ఛార్జ్ లు, కోఆర్డినేటర్లు మరియు ఎమ్మెల్సీలతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి పలు కీలక అంశాలపై లోతైన చర్చలు జరిపారు. పొలిట్ బ్యూరో సభ్యుడు, జ్యోతుల వెంకటప్పారావు (నెహ్రూ) జిల్లా అధ్యక్షులు, జ్యోతుల నవీన్ కుమార్ సమావేశానికి విచ్చేసిన నాయకులకు, కార్యవర్గ సభ్యులకు 'ఆత్మీయ విందు' ఏర్పాటు చేశారు. ఈ ప్రతిష్టాత్మక సమావేశంలో ముఖ్య నాయకులు పాల్గొన్నారు. ఎమ్మెల్యేలు జ్యోతుల వెంకటప్పారావు (నెహ్రూ) నిమ్మకాయల చినరాజప్ప, వనమాడి వెంకటేశ్వరరావు (కొండబాబు) వరపుల సత్యప్రభ, ఎమ్మెల్సీ పేరాబత్తుల రాజశేఖర్, పిల్లి సత్యనారాయణ మూర్తి మాజీ ఎమ్మెల్యే పిల్లి అనంతలక్ష్మి రూరల్ కోఆర్డినేటర్లు, కటకం శెట్టి ప్రభాకర్ పెంకె శ్రీనివాస్ బాబా, నిమ్మకాయల రంగనాథ్ పార్లమెంట్ ఉపాధ్యక్షులు

గ్రంధి నారాయణరావు పార్లమెంట్ కమిటీ ట్రెజరర్ జిల్లా పార్టీ ఉపాధ్యక్షులు, అధికార ప్రతినిధులు, కార్యదర్శులు కార్యవర్గ సభ్యులందరూ ఈ కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొన్నారు.







# భారత ప్రతిభా ప్రధాని స్వర్గీయ పీవీ

## 105వ జయంతుత్సవంలో సెంట్రల్ ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు

విజయవాడ (చైతన్యరథం): సెంట్రల్ నియోజకవర్గం 33వ, డివిజన్ సత్యనారాయణపురం గిరివీధిలో భారతదేశ మాజీ ప్రధానమంత్రి, భారతరత్న స్వర్గీయ శ్రీ పాములపర్తి వెంకట నరసింహారావు 105వ జయంతి సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ప్రభుత్వ విప్, సెంట్రల్ నియోజకవర్గ శాసనసభ్యులు బొండా ఉమామహేశ్వరరావు ఆయన కాంస్య విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం జి.ఎస్. రాజు రోడ్డులోని వంతెన సర్కిల్ (అంతిమయాత్ర భవనం వద్ద) నూతనంగా ఏర్పాటు చేసిన "శ్రీ పి.వి. నరసింహారావు సర్కిల్" నామకరణ శిలాఫలకాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా బొండా ఉమామాట్లాడుతూ భారతదేశం గర్వించదగ్గ మహామేధావి, బహుభాషా కోవిదుడు, దూరదృష్టి గల నాయకుడు పీవీ నరసింహారావు అని కొనియాడారు. ప్రధానమంత్రిగా తక్కువ కాలం పనిచేసినప్పటికీ, ఆయన చేపట్టిన ఆర్థిక సంస్కరణలు భారతదేశ అభివృద్ధి దిశను మార్చి ప్రపంచ వేదికపై దేశానికి ప్రత్యేక గుర్తింపును తీసుకువచ్చాయని పేర్కొన్నారు. నేడు దేశం సాధిస్తున్న ఆర్థిక పురోగతికి పీవీ నరసింహారావు దూరదృష్టి, సంస్కరణలే బలమైన పునాదులని అన్నారు. ఆయన తీసుకున్న చారిత్రాత్మక నిర్ణయాలు దేశ భవిష్యత్తును మార్చాయని, ఆయన సేవలను భారత జాతి ఎన్నటికీ మరువదని తెలిపారు. తాను గతంలో ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో సత్యనారాయణపురంలో పీవీ నరసింహారావు విగ్రహాన్ని ఏర్పాటు చేశామని, ప్రతి సంవత్సరం ఆయన జయంతి, వర్ధంతి సందర్భంగా నివాళు లర్పించడం ఆనవాయితీగా కొనసాగుతోందన్నారు. అలాగే ఈ ప్రాంతంలోని సర్కిల్‌కు "శ్రీ పి.వి. నరసింహారావు సర్కిల్" గా నామకరణం చేయడం ద్వారా ఆయన పేరు సెంట్రల్ నియోజకవర్గంలో చిరస్థాయిగా నిలిచేలా చేయడం తమ అదృష్టంగా భావిస్తున్నట్లు తెలిపారు. పీవీ నరసింహారావు ఆశయాలను భావితరాలకు చేరవేయడం ప్రతి ఒక్కరి బాధ్యత అని, దేశాభివృద్ధికి ఆయన చేసిన సేవలను ఎల్లప్పుడూ స్మరించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డివిజన్ ఇంచార్జ్ గార్లపాటి విజయ కుమార్, నాళం కోటేశ్వరరావు, పొట్లూరి కృష్ణ ప్రసాద్, బడేటి ధర్మారావు, చిలువేరు శ్రీనివాస్, జొన్నలగడ్డ సాయి, మంచికంటి ధనలక్ష్మి, జీడిగుంట్ల రామలక్ష్మి, కర్రీ నాగలక్ష్మి, వేమూరి భాను ప్రకాష్, దిట్టకవి మాధవరావు, మన్నే శివ, చామర్తి రవిబాబు, రమణమూర్తి, యబజీ మహేష్, బాచిమంచి రవికుమార్, కుందా వెంకటేశ్వరరావు, సత్యనారాయణ, మద్దినేని సుబ్రహ్మణ్యం, నన్నపనేని శివరాం, కె. భాగ్యలక్ష్మి తదితర పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# చిన్నారుల నిండు జీవితానికి రెండే చుక్కలు

జంగారెడ్డిగూడెం (చైతన్యరథం): పల్స్ పోలియో సందర్భంగా జంగారెడ్డిగూడెం మండలం శ్రీనివాసపురంలో కూటమి నాయకులతో కలిసి పాల్గొని చిన్నారులకు పోలియో చుక్కలు వేసిన టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి డా. దాసరి శ్యామ్ చంద్ర శేషు గారు, ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈరోజు రాష్ట్ర వ్యాప్తంగా 5 ఏళ్ల లోపు చిన్నారులకు ప్రభుత్వం పోలియో రాకుండా ఉచితంగా పోలియో చుక్కలు వేస్తున్నారు అని ఈ కార్యక్రమాన్ని ప్రజలందరూ వినియోగించుకుని చిన్నారుల బంగారు భవితకు బాటలు వేయాలని అన్నారు. ఈకార్యక్రమంలో టీడీపీ గ్రామ అధ్యక్షుడు ఎలికే ప్రసాద్, కార్యదర్శి తడికల దావీదు క్లస్టర్ ఇంచార్జ్ రాగాని శ్రీను, పొల్నాటి చినబాబు, జనసేన నాయకుడు పొల్నాటి నాని డా. దిలీప్, జ్యోతి, గంగ, తదితరులు పాల్గొన్నారు.



జోన్ - 3 (మచిలీపట్నం, విజయవాడ, గుంటూరు, బాపట్ల, నరసరావుపేట)

చైతన్యరథం

# గుణదల వాసులకు గుర్తుండిపోయే బహుమతి



## దశాబ్దాల కాలంగా పీడిస్తున్న ట్రాఫిక్ సమస్యకు ఎంపీ కేశినేని చిన్ని చొరవతో శాశ్వత పరిష్కారం, రేపు ఎంపీ కేశినేని శంకుస్థాపన

విజయవాడ (చైతన్యరథం): విజయవాడ సెంట్రల్ నియోజకవర్గం ఒకటో డివిజన్ కు అతి సమీపంలో ఉన్న గుణదల రైల్వే సెక్షన్ పరిధిలోని అత్యంత రద్దీగా ఉండే లెవెల్ క్రాసింగ్ గెట్ 316 స్థానంలో 98.68 కోట్ల వ్యయంతో అత్యాధునిక రోడ్డు ఓవర్ బ్రిడ్జికి సోమవారం అంకురార్పణ జరగనుంది. దశాబ్దాల కాలం నుంచి ఇబ్బందులు పడుతున్న ప్రయాణికుల కష్టాలకు విజయవాడ పార్లమెంట్ సభ్యులు కేశినేని శివనాద్ (చిన్ని ) శాశ్వత పరిష్కారం చూపించి వారి కష్టాలకు చెక్ పెట్టారు . ఇప్పటికే పార్లమెంట్లో ఎన్నో అభివృద్ధి పనులు కు శ్రీకారం చుట్టిన శివనాథ్ తాజాగా మరొక మంచి కార్యక్రమానికి రేపు శంకుస్థాపన చేయనున్నారు ఈ నిర్మాణం పూర్తయితే మూడు దశాబ్దాల కాలంగా ఉన్న ట్రాఫిక్ సమస్యను పూర్తిస్థాయిలో నియంత్రించవచ్చు . ప్రతిరోజు ఈ లెవెల్ క్రాసింగ్ గేటు మీదగా దాదాపు 170 రైళ్లు రాకపోకలు జరుగుతుండగా 14 నుండి 16 గంటల పాటు గేటు మూసివేయాల్సిన పరిస్థితి. ఇక ఒక్కోసారి వాహనదారుల పరిస్థితి 10 నుంచి 15 నిమిషాల పాటు వేచి ఉండాల్సి వస్తే ఒక్కసారిగా గేటు తీసిన వెంటనే ట్రాఫిక్ సమస్యతో మరో పది పదిహేను నిమిషాలు ఇబ్బంది పడాల్సి వస్తోంది ఈ సమస్యకు శాశ్వత పరిష్కారంగా ఈ రోడ్డు ఓవర్ బ్రిడ్జి నిర్మాణం పూర్తయితే ఈ సమస్యను 15 నిమిషాల నుండి 1నిమిషానికి తగ్గుతుంది . దీనికి 2024 25 సంవత్సరంలో అనుమతి లభించగా 2026 మార్చి 30న పనులకు ఆమోదం తెలిపారు 920 మీటర్ల పొడవుతో నిర్మించిన ఈ వంతెనలో 576 మీటర్ల వయాడక్ట్, 305 మీటర్ల రోడ్డు ఫార్మేషన్, 126 మీటర్ల లెవెల్ భాగం, 794 మీటర్ల స్లోప్ అప్రోచ్లు ఉండనున్నాయి. మొత్తం 18 స్పాన్లు ఏర్పాటు చేస్తారు. వంతెన పై 7.5 మీటర్ల ప్రధాన రహదారి రెండువైపులా 5.5 మీటర్ల సర్వీస్ రోడ్లు క్రాష్ బ్యారియర్లు డ్రైనేజీ వ్యవస్థతో కలిపి సుమారు 24 మీటర్ల వెడల్పు ఉండేలాగా ప్రణాళిక సిద్ధం చేశారు. రైల్వే ట్రాక్ పై దాదాపు పది మీటర్ల ఎత్తులో వంతెన నిర్మాణం జరగనుంది ఈ ప్రాజెక్టు కోసం అవసరమైతే భూమిలో 5.77 ఎకరాల ప్రభుత్వ భూమిని అందుబాటులోకి తీసుకువచ్చే ప్రక్రియ సైతం కొనసాగుతుంది ఈ ప్రాజెక్టు త్వరితగతిన చేపట్టాలని నిర్ణయించుకున్నారు దాదాపు 18 నెలలోనే ఈ నిర్మాణం పూర్తి కానుంది. గుణదల, నున్న మధ్య ఉన్న ప్రయాణ దూరాన్ని, సమయాన్ని ఈ ప్రాజెక్టు నిర్మాణం పూర్తయితే తగ్గిస్తుంది అదేవిధంగా రహదారి వినియోగదారులకు అలాగే రైల్వే కార్యకలాపాలకు సైతం పూర్తిస్థాయి భద్రతను కూడా మెరుగుపరుస్తుంది ఈ ఆర్వోబీ పూర్తయితే కనుక ఈ ప్రాంతం చుట్టుపక్కల సామాజిక ఆర్థిక అభివృద్ధిని సైతం ప్రోత్సహిస్తుంది. ప్రతిరోజు వేలాదిగా ఈ ప్రాంతం నుంచి ప్రయాణికులు ప్రయాణిస్తూ ఉండగా ఎన్నో సమయాల్లో గేటు కష్టాలు వారిని వెంటాడిన తరుణంలో గౌరవ పార్లమెంటు సభ్యులు కేశినేని చిన్ని అనేక పర్యాయాలు రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ గారి తో మరియు రైల్వే అధికారులతో సమావేశమై పూర్తిస్థాయిగా సమస్యకు చెక్ పెట్టడంతో వేలాది మంది ప్రయాణికులకు ప్రయోజనం చేకూరునుంది అలాగే భవిష్యత్తులో పట్టణ మరియు ఆర్థిక అభివృద్ధికి తోడ్పడుతుంది రేపు అత్యంత వైభవంగా ఈ శంకుస్థాపన కార్యక్రమం విజయవాడ పార్లమెంట్ సభ్యులు కేశినేని చిన్ని చేతుల మీదుగా జరగనుంది.

# ఆఖరి క్షణం వరకూ అప్రమత్తంగా ఉండాలి

## చిలకలూరిపేట శాసనసభ్యుడు ప్రత్తిపాటి పుల్లారావు



చిలకలూరిపేట (చైతన్యరథం): ఓటర్ల తుది జాబితా ఖరారయ్యేవరకు క్లస్టర్, యూనిట్, బూత్ ఇన్ ఛార్జులు, పార్టీ శ్రేణులు నిత్యం అప్రమత్తంగా ఉండాలని, పార్టీ అధినాయకత్వం ప్రతిరోజూ 'సర్' (ఓటర్ల సమగ్ర జాతీయ సర్వే) పై సమీక్షిస్తోందని శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. ఆదివారం గణపవరం గ్రామంలో జరుగుతున్న సర్ ప్రక్రియ, బీఎల్ఓల పనితీరును ఆయన పర్యవేక్షించి స్వయంగా ఓటరు నమోదు ఫారం ను అందజేశారు. అనంతరం స్థానిక క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గ క్లస్టర్, యూనిట్, బూత్ ఇన్ ఛార్జులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రత్తిపాటి పార్టీశ్రేణులకు పలు కీలక అంశాలపై మార్గనిర్దేశం చేశారు. ప్రజలతో పార్టీ శ్రేణులు మంచి సత్సంబంధాలు, సంబంధ బాంధవ్యాలు పెంచుకునే గొప్ప అవకాశం ఈ ఓటర్ల జాబితా సమగ్ర సర్వే కల్పించిందని ప్రత్తిపాటి చెప్పారు. అర్హులకు ఓటు హక్కు కల్పన ఎంత ముఖ్యమో, అనర్హుల ఓట్లు తొలగింపు కూడా అంతే ముఖ్యమన్నారు.

బీఎల్ ఏల పనితీరుపై గ్రామ, మండల స్థాయి నాయకులు ప్రతిరోజూ సమీక్షించాలని, బీఎల్ఓ లతో సంప్రదిస్తూ, వేగంగా ప్రక్రియ పూర్తయ్యేలా చూడాలన్నారు. క్షేత్రస్థాయిలో ఏవైనా సమస్యలుంటే వెంటనే తన దృష్టికి తీసుకురావాలని ప్రత్తిపాటి సూచించారు. ఎవరు సక్రమంగా పనిచేయకపోయినా... వారి స్థానాన్ని మరొకరితో భర్తీచేసి, వేగంగా లక్ష్యం దిశగా సాగాలన్నారు, ఎవరు చిత్తశుద్ధితో పనిచేయకున్నా.. అంతిమంగా నష్టపోయేది పార్టీయేననే వాస్తవాన్ని అందరూ గ్రహించాలన్నారు. క్లస్టర్, యూనిట్, బూత్ ఇన్ ఛార్జులు మనస్ఫూర్తిగా, సేవాభావం, పట్టుదల, క్రమశిక్షణతో పనిచేసినప్పుడే ఉత్తమ ఫలితాలు వస్తాయని, అప్పుడే పార్టీ అధినాయకత్వం వద్ద సరైన గుర్తింపు లబిస్తుందని ప్రత్తిపాటి పేర్కొన్నారు. పనిభారం ఎక్కువ ఉందనుకుంటే, వారు స్థానిక నాయకుల్ని సంప్రదించి, ఇతరులతో సమన్వయం చేసుకోవాలన్నారు. టీడీపీ సైన్యం అంటే ఎప్పుడూ యుద్ధప్రాతిపదికన పనిచేసేలా సర్వసన్నద్ధమై ఉండాలని ప్రత్తిపాటి సూచించారు. ప్రజల మనసులు గెలిచేలా శ్రేణులు పనిచేయాలని, అప్పుడే కార్యకర్తలకు తగిన గుర్తింపు లభించి, ఉన్నత స్థానాలకు వెళ్లే మార్గం సుగమం అవుతుందని ప్రత్తిపాటి సూచించారు. కష్టం, తెలివి, సాంకేతిక పరిజ్ఞానంతో పార్టీ కార్యక్రమాల నిర్వహణ ఎప్పుడూ సులభంగానే ఉంటుందన్నారు.

### ప్రచారజోరు పెంచాలి

తన రాజకీయ జీవితంలో ఒక ముఖ్యమంత్రి అత్యధిక సమయం తొలిసారి నియోజకవర్గంలో పర్యటించారని, 20వ తేదీన జరిగిన చంద్రబాబు పర్యటనను పార్టీ శ్రేణులు, కూటమి నేతలు సమన్వయంతో కలిసికట్టుగా విజయవంతం చేశారని ప్రత్తిపాటి తెలిపారు. మన నాయకుడు, ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రజలకోసం, రాష్ట్రంకోసం పడుతున్న కష్టాన్ని పార్టీశ్రేణులే ప్రజలకు అర్థమయ్యేలా వివరించాలని ప్రత్తిపాటి స్పష్టంచేశారు. నియోజకవర్గంలో జరిగే ప్రభుత్వ, పార్టీ కార్యక్రమాలతో పాటు.. ప్రజాహిత కార్యక్రమాలపై శ్రేణులు విస్తృత ప్రచారం చేపట్టాలన్నారు. జాబ్ మేళాలు, ఉచిత వైద్యశిబిరాలు, అభివృద్ధి పనుల ప్రారంభోత్సవాలు, జోరుగా సాగుతున్న వివిధ అభివృద్ధిపనులను ప్రజలకు చేరువ చేస్తే, పార్టీకి.. ప్రభుత్వానికి మంచి గుర్తింపు లభిస్తుందని ప్రత్తిపాటి పేర్కొన్నారు. త్వరలోనే పార్టీ అధినాయకత్వం కొత్త తరహా పనివిధానానికి శ్రీకారం చుట్టబోతోందని, నిత్యం పార్టీశ్రేణులకు చేతినిండా పని ఉండేలా కార్యాచరణ ప్రకటించబోతున్నట్టు ప్రత్తిపాటి తెలిపారు. సమావేశంలో టీడీపీ అబ్జర్వర్ ఆడక స్వాములు, సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, మండల అధ్యక్షులు జవ్వాజి మధన్ మోహన్, బండారుపల్లి సత్యనారాయణ, కామినేని సాయిబాబు, మున్సిపల్ మాజీ చైర్మన్ షేక్ రఫాని, పట్టణ ప్రధాన కార్యదర్శి మద్దుమాల రవి, రాష్ట్ర డైరెక్టర్ కందుల రమణ, టీడీపీ నాయకులు బత్తినేని శ్రీనివాసరావు, మద్దిబోయిన శివ, ఇనగంటి జగదీష్ , ముల్లా కరిముల్లా, గంగా శ్రీనివాసరావు, కొత్త కోటేశ్వరరావు, షేక్ మస్తాన్ వలి, కుమీర్, మురకొండ మల్లిబాబు, పిల్లి కోటేశ్వరరావు, బేరింగ్ మౌలాలి, టీడీపీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# అర్హులంతా ఓటర్లుగా నమోదు కావాలి

## చీరాల ఎమ్మెల్యే మద్దులూరి మాలకొండయ్య

చీరాల (చైతన్యరథం): పట్టణంలోని పద్మశాలి కళ్యాణమండపం నందు క్లస్టర్ల , యూనిట్ ఇన్చార్జిలతో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ కార్యక్రమంపై చీరాల నియోజకవర్గస్థాయి అవగాహన సమావేశం చీరాల నియోజకవర్గ శాసనసభ్యులు మద్దులూరి మాలకొండయ్య నిర్వహించారు. ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా పునఃపరిశీలన ఎస్ఐఆర్ కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని, అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు కావాలని ఎమ్మెల్యే మద్దులూరి మాలకొండయ్య పిలుపునిచ్చారు. 24 సంవత్సరాల తర్వాత భారత ఎన్నికల సంఘం ఓటరు జాబితాల సమగ్ర పునఃపరిశీలన చేపడుతోందని, ఈ అవకాశాన్ని వినియోగించుకొని తప్పులు లేని సమగ్ర ఓటరు జాబితాలను రూపొందించాల్సిన అవసరం ఉందన్నారు. జూన్ 15 నుంచి జూలై 14 వరకు బీఎల్ఓలు ఇంటింటికీ వెళ్లి ఓటర్ల వివరాలను సేకరిస్తారని, ఈ ప్రక్రియలో పార్టీ బూత్ లెవల్ ఏజెంట్లు, నాయకులు, కార్యకర్తలు చురుకుగా పాల్గొని ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు.కొత్త ఓటర్ల నమోదు, వివరాల సవరణ, మరణించిన లేదా అర్హత కోల్పోయిన వారి ఓట్ల తొలగింపు వంటి అంశాల్లో ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. ఓటరు జాబితాలను బీఎల్ఓలతో కలిసి క్షుణ్ణంగా పరిశీలించి ఎలాంటి పొరపాట్లు లేకుండా చూడాలని కోరారు.జూలై 21న ముసాయిదా ఓటరు జాబితాలు విడుదల కానున్నాయని, ఆగస్టు 20 వరకు అభ్యంతరాలు స్వీకరిస్తారని, సెప్టెంబర్ 22న తుది జాబితాలు ప్రకటిస్తారని తెలిపారు. ప్రజాస్వామ్యానికి ఓటు హక్కు అత్యంత విలువైనదని, అర్హులైన ప్రతి ఒక్కరి పేరు ఓటరు జాబితాలో ఉండేలా అందరూ సమష్టిగా కృషి చేయాలని నాయకులు కార్యకర్తలు బూత్ లెవెల్ ఏజెంట్లకు ఎమ్మెల్యే మద్దులూరి మాలకొండయ్య విజ్ఞప్తి చేశారు.ఈ సమావేశంలో చీరాల నియోజకవర్గ అబ్జర్వర్ చిలకలూరిపేట ఏఎంసీ చైర్మన్ షేక్ కరీముల్లా, బాపట్ల జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు సలగల రాజశేఖర్ బాబు, చీరాల ఏఎంసీ చైర్మన్ కౌతరపు జనార్ధన్, చీరాల, వేటపాలెం, చీరాల పట్టణం తెలుగుదేశం పార్టీ మండల పార్టీ అధ్యక్షులు, క్లస్టర్ ఇంచార్జిలు, యూనిట్ ఇంచార్జిలు, ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# విద్యారొట్టె పట్టిన వక్ఫ్‌బోర్డు చైర్మన్‌అజీజ్

## ఘనంగా సాగుతున్న బారా షాహీద్ రొట్టెల పండుగ



నెల్లూరు (చైతన్యరథం): ఏపీ వక్ఫ్ బోర్డ్ ఆధ్వర్యంలో తాలిం ఏ హునర్ పేరుతో ట్యాలెంట్ టెస్ట్ నిర్వహించి 250 మంది పేద విద్యార్థులకు ఉచిత కార్పొరేట్ రెసిడెన్షియల్ విద్య అందిస్తున్న సంగతి అందరికి తెలిసిందే. ట్యాలెంట్ టెస్ట్ లో ఉత్తీర్ణులైన విద్యార్థులు తమలాగే ఎంతో మందికి ఉచిత కార్పొరేట్ విద్య అందాలని కోరుకుంటూ రొట్టె వదిలారు. ఆ రొట్టె ను ఏపీ వక్ఫ్ బోర్డ్ చైర్మన్ అబ్దుల్ అజీజ్ అందుకున్నారు. ఈ సందర్భంగా అబ్దుల్ అజీజ్ మాట్లాడుతూ,గత సంవత్సరానికి మించి ఈ సంవత్సరం 20 లక్షల మంది భక్తులు విచ్చేశారని, వారికి సౌకర్యాలు కల్పన సరిగా జరిగిందా లేదా అన్న ఆందోళన ఉందన్నారు. పేద విద్యార్థులకు ఉచిత కార్పొరేట్ విద్య అందించాలన్న లక్ష్యంతో తాలీం ఏ హునర్ పేరుతో ట్యాలెంట్ టెస్ట్ నిర్వహించి, కార్పొరేట్ విద్య ను అందిస్తున్నామని తెలిపారు. భవిష్యత్తులో మరింత మందికి విద్య అందించాలని కోరుకుంటూ విద్య రొట్టె పట్టుకున్నామని అన్నారు. విద్య రొట్టెను అందరికీ పంచిపెట్టామని అన్నారు. ఇదే విద్యార్థులను డాక్టర్ లుగా ఇంజినీర్ లుగా చేసి తీసుకువస్తానని అన్నారు. ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, మంత్రులు లోకేష్, ఫరూక్ ల ఆశీర్వాదంతో కార్యక్రమం విజయవంతం అయిందని అన్నారు. విద్యార్థి అంజుం మాట్లాడుతూ, పరీక్ష లో సెలెక్ట్ అయ్యి నేను కార్పొరేట్ కళాశాలలో చదువుతున్నాను. అక్కడ చదవాలంటే అదృష్టం ఉండాలని, అంతటి అదృష్టం ప్రసాదించిన ఏపీ వక్ఫ్ బోర్డ్ చైర్మన్ అబ్దుల్ అజీజ్ కు కృతజ్ఞతలు తెలిపారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, మంత్రులు లోకేష్, ఫరూక్ లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ తహసీన్ ఇంతియాజ్, కరిముల్లా, సమీ హుస్సేనీ, సాబీర్ ఖాన్, హయత్ బాబా, ఇంతియాజ్, పాషా మొహిద్దీన్, తదితరులు పాల్గొన్నారు.



పెనమలూరు మండలం,పెనమలూరు గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన జాతీయ పల్స్ పోలియో కార్యక్రమంలో పెనమలూరు నియోజకవర్గ శాసనసభ్యులు బోడే ప్రసాద్ పాల్గొని ఐదేళ్లలోపు చిన్నారులకు పోలియో చుక్కలు వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు

# టీడీపీ నేతల చొరవతో కోలాహలంగా పల్స్‌పోలియో

నెల్లూరు (చైతన్యరథం): రాష్ట్ర మంత్రి పొంగూరు నారాయణ ఆదేశాల మేరకు, టీడీపీ బీసీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ధర్మవరం సుబ్బారావు నాయకత్వంలో, 47వ డివిజన్ టీడీపీ ఇన్‌చార్జ్ డాక్టర్ గణేష్ కుమార్ ఆధ్వర్యంలో పల్స్ పోలియో 2026 కార్యక్రమం ఆదివారం ఘనంగా నిర్వహించారు. కోటమిట్ట అర్బన్ హెల్త్ సెంటర్‌లో కార్యక్రమాన్ని ప్రారంభించిన అనంతరం, రాజేంద్రనగర్ మహాలక్ష్మి ఆలయం, శాంత బాలగోపాలస్వామి ఆలయం, కామాటి వీధి, గిడ్డంగి వీధి తదితర ప్రాంతాల్లో ఇంటింటికీ వెళ్లి 5 సంవత్సరాలలోపు చిన్నారులకు పోలియో చుక్కలు వేయించి తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. “రెండు చుక్కలు... జీవితాంతం రక్షణ” అనే సందేశంతో ప్రతి చిన్నారికి పోలియో చుక్కలు అందేలా ప్రత్యేక చర్యలు చేపట్టారు. ఆదివారం 47 డివిజన్ లో దాదపు 1529 పల్స్ పోలియో నమోదు అయింది. ఈ కార్యక్రమంలో సీఓ తిరుపతయ్య, డాక్టర్ మధు కిషోర్, 47వ డివిజన్ హెల్త్ సెక్రటరీ రమ్యలత, వైస్ ప్రెసిడెంట్ మాధనంబేటి మునిశేఖర్, జనరల్ సెక్రటరీ కలవకుంట భాస్కర్, బూత్ ఇంచార్జ్ కంచి కృష్ణ, నెల్లూరు నగర వైస్ ప్రెసిడెంట్ బొందిలి సురేంద్ర సింగ్, ఆషా వర్కర్ బొందిలి సుభన , బి. రవికుమార్, శ్రీమంతుల నాగార్జున, కంచి కిరణ్, పి.సుజన ,డి. సాహితీ సాజిద్ తదితరులు పాల్గొన్నారు.




# పోలియో రహిత సమాజం కోసం పోరాడదాం






చిన్నారికి పోలియో చుక్కలు వేస్తున్న ఎమ్మెల్యే ముత్తుముల అశోక్‌రెడ్డి

ఒంగోలు (చైతన్యరథం): రాష్ట్రంలో పోలియో రహిత సమాజ నిర్మాణమే లక్ష్యంగా ప్రభుత్వం పల్స్ పోలియో కార్యక్రమాన్ని అత్యంత ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తోందని ఒంగోలు శాసనసభ్యులు దామచర్ల జనార్దన్ రావు అన్నారు. ఒంగోలు మండలం ఉలిచి గ్రామంలో నిర్వహించిన పల్స్ పోలియో కార్యక్రమంలో 20 సూత్రాల అమలు చైర్మన్ లంకా దినకర్, ఐఏఎస్ అకాడమీ వ్యవస్థాపకులు బాలాలత్లతో కలిసి చిన్నారులకు జనార్దన్ పోలియో చుక్కలు వేశారు. ఈ సందర్భంగా జనార్దన్ గారు మాట్లాడుతూ, పోలియో నిర్మూలన బాధ్యత అందరిదీ అని అన్నారు.

అయిదేళ్లలోపు తమ బిడ్డలకు తల్లిదండ్రులు తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయాలని సూచించారు. ఆరోగ్యవంతమైన భవిష్యత్తు కోసం రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా పల్స్ పోలియో కార్యక్రమాన్ని నిర్వహిస్తోందన్నారు. కార్యక్రమంలో అధికారులు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# రెండు చుక్కలు నిండు జీవితానికి శ్రీరామరక్ష

## తెదేపా రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ పూరిమిట్ల కుమారి




తిరుపతి (చైతన్య రథం): తిరుపతి రాజీవ్ గాంధీ కాలనీ ఎంపీపీ పాఠశాలలో ఆదివారం నిర్వహించిన జాతీయ పల్స్ పోలియో కార్యక్రమానికి పూరిమిట్ట కుమారి హాజరై ఐదేళ్లలోపు చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ పిల్లల ఆరోగ్యమే దేశ భవిష్యత్తుకు బలమైన పునాది అని అన్నారు. ఒక చిన్న పోలియో చుక్క జీవితాంతం ఒక చిన్నారిని వికలాంగత్వం నుంచి కాపాడగలదని, అందుకే ప్రతి తల్లిదండ్రులు తమ ఐదేళ్లలోపు పిల్లలకు తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని పిలుపునిచ్చారు. దేశం పోలియో రహిత దేశంగా గుర్తింపు పొందినప్పటికీ, అప్రమత్తతను ఏమాత్రం తగ్గించకూడదన్నారు. పోలియో వైరస్ మళ్లీ వ్యాపించకుండా ఉండాలంటే ప్రతి జాతీయ పల్స్ పోలియో కార్యక్రమంలో అర్హులైన ప్రతి చిన్నారికి పోలియో చుక్కలు అందేలా చూడటం మనందరి సామాజిక బాధ్యత అని పేర్కొన్నారు. ప్రజలకు విజ్ఞప్తి చేస్తూ, తమ ఇంట్లోనే కాకుండా బంధువులు, పొరుగువారి ఇళ్లలో కూడా ఐదేళ్లలోపు పిల్లలు ఉంటే వారిని సమీపంలోని పోలియో కేంద్రానికి తీసుకెళ్లి చుక్కలు వేయించాలని కోరారు. “రెండు చుక్కలు నిండు జీవితానికి రక్ష” అనే సందేశాన్ని ప్రతి ఇంటికీ చేరవేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు కృషి చేస్తున్న వైద్యశాఖ సిబ్బంది, ఆశా వర్కర్లు, అంగన్‌వాడీ కార్యకర్తలు, వాలంటీర్లు, మున్సిపల్ సిబ్బందికి ఆయన ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. ఎండనక, వాననక ప్రజల ఆరోగ్య పరిరక్షణ కోసం వారు అందిస్తున్న సేవలు ఎంతో గొప్పవని కొనియాడారు. ఆరోగ్యవంతమైన చిన్నారులే అభివృద్ధి చెందిన సమాజానికి పునాది అని అన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు అధ్యక్షులు రాణి, ప్రధాన అధ్యక్షులు మురళి, కో యూనిట్ లక్ష్మీదేవి, లలిత, జ్యోతి, కుసుమ, వనజాక్షి, పాల్గొన్నారు.



# పోలియో రహిత సమాజం కోసం కృషి చేయాలి

## రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత పిలుపు

రాప్తాడు (చైతన్యరథం): పోలియో రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత పిలుపునిచ్చారు.



కదిరి పట్టణం సైదాపురంలో శ్రీకృష్ణదేవరాయల నూతన విగ్రహావిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్న హిందూపురం పార్లమెంటు సభ్యులు బికే పార్థసారథి, కదిరి శాసనసభ్యులు కందికుంట వెంకటప్రసాద్ , బలిజ సంఘం నాయకులు తదితరులు

రాప్తాడు నియోజకవర్గ కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పల్స్ పోలియో కార్యక్రమాన్ని ఆమె ప్రారంభించారు. అక్కడికి వచ్చిన చిన్నారులు, తల్లిదండ్రులను ఆప్యాయంగా పలుకరించారు. పిల్లల ఆరోగ్య పరిస్థితి గురించి తెలుసుకున్నారు. ఉదయాన్నే పోలియో చుక్కలు వేయించుకునేందుకు వచ్చిన వారందర్నీ అభినందించారు. అనంతరం ఆమె స్వయంగా పిల్లలకు పోలియో చుక్కలు వేశారు. 0 నుంచి 5 సంవత్సరాల లోపు ప్రతి చిన్నారికి పోలియో చుక్కలు వేయించే బాధ్యత తీసుకోవాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీత సూచించారు.

అక్కడక్కడ కొందరు దీని పట్ల నిర్లక్ష్యం వహించడం వలన ఇంకా 100శాతం పోలియో నిర్మూలన సాధ్యం కాలేదన్నారు. అయితే ఆ లక్ష్యానికి దగ్గరగా ఉన్నామని.. నిండైన జీవితానికి రెండు చుక్కలు వేయించాలన్నారు. ఆదివారం రోజు పోలియో చుక్కలు వేయించుకోని వారికి సోమ, మంగళ వారాల్లో కూడా ఆశా వర్కర్లు, అంగన్వాడీ కేంద్రాల్లో పోలియో చుక్కలు అందుబాటులో ఉంటాయన్నారు. ఎవరూ ఈ విషయంలో నిర్లక్ష్యంగా ఉండవద్దని ఎమ్మెల్యే సునీత సూచించారు..



పెద్దారవీడు మండలం, మల్లవరం గ్రామంలోని అంగన్వాడీ కేంద్రంలో నిర్వహించిన జాతీయ పల్స్ పోలియో ఆదివారం కార్యక్రమంలో యర్రగొండపాలెం నియోజకవర్గం టీడీపీ ఇంచార్జి గూడూరి ఎరిక్షన్ బాబు పాల్గొని చిన్నారులకు పల్స్ పోలియో చుక్కలు వేయించారు.



సింగరాయకొండ శ్రీ వరాహ లక్ష్మీనరసింహ స్వామి వారి బ్రహ్మోత్సవాల సందర్భంగా రాష్ట్ర టూరిజం కార్పొరేషన్ చైర్మన్ నూకసాని బాలాజీతో కలసి ప్రత్యేక పూజలు నిర్వహించిన రాష్ట్ర మారిటైమ్ బోర్డు చైర్మన్, జోనల్ కో-ఆర్డినేటర్ దామచర్ల సత్య

# సీఎం చంద్రబాబు దూరదృష్టి వల్లే వెలిగొండ ప్రాజెక్టు సాకారం

## ఆంధ్రప్రదేశ్ టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ డాక్టర్ నూకసాని బాలాజీ వెల్లడి



ఒంగోలు (చైతన్యరథం): వెలిగొండ ప్రాజెక్టుపై వైసీపీ నాయకులు చేస్తున్న నిరాధార, చౌకబారు ఆరోపణలు వారి రాజకీయ దివాళాకోరుతనానికి నిదర్శనమని తెలుగుదేశం పార్టీ జాతీయ ఉపాధ్యక్షులు, ఆంధ్రప్రదేశ్ టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ డాక్టర్ నూకసాని బాలాజీ తీవ్రంగా విమర్శించారు. ఐదేళ్లపాటు అధికారంలో ఉండి వెలిగొండ ప్రాజెక్టును నిర్లక్ష్యం చేసిన వారు, నేడు అభివృద్ధి పనులు వేగంగా జరుగుతుండటాన్ని చూసి ఓర్వలేక అసత్య ప్రచారాలకు దిగడం దురదృష్టకరమన్నారు. ఉమ్మడి ప్రకాశం, నెల్లూరు, కడప జిల్లాలకు శాశ్వత సాగునీరు అందించాలనే మహోన్నత సంకల్పంతో 1996లో అప్పటి ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు వెలిగొండ ప్రాజెక్టుకు శ్రీకారం చుట్టారని గుర్తు చేశారు. దేశంలోనే అత్యంత క్లిష్టమైన జంట సొరంగాల నిర్మాణానికి అత్యాధునిక టన్నెల్ బోరింగ్ మెషీన్లను వినియోగించి పనులను వేగవంతం చేసిన ఘనత తెలుగుదేశం ప్రభుత్వానిదేనన్నారు. 2014, 2019 మధ్య కాలంలో తెలుగుదేశం ప్రభుత్వం రూ.1,500 కోట్లకు పైగా ఖర్చు చేసి, మొదటి టన్నెల్లో 17.8 కిలోమీటర్లు, రెండో టన్నెల్లో 12.01 కిలోమీటర్ల పనులను పూర్తి చేసిందని తెలిపారు. మిగిలిన పనులు త్వరితగతిన పూర్తి చేసేందుకు జి.ఓ.ఎం.ఎస్. నెం.40 ద్వారా రూ.1,041 కోట్ల పరిపాలనా అనుమతులు కూడా మంజూరు చేసిందన్నారు. ఈ కాలంలో ప్రాజెక్టు పనులు 80 శాతానికి పైగా పూర్తయ్యాయని చెప్పారు.

దీనికి విరుద్ధంగా, 2019 నుంచి 2024 వరకు అధికారంలో ఉన్న వైసీపీ ప్రభుత్వం వెలిగొండ ప్రాజెక్టును పూర్తిగా నిర్లక్ష్యం చేసిందని డాక్టర్ బాలాజీ మండిపడ్డారు. వేల కోట్ల రూపాయలు అవసరమైన ప్రాజెక్టుకు తగిన నిధులు కేటాయించకుండా, పనులను నత్తనడకన సాగించి, నిర్వాసితుల పునరావాసాన్ని పూర్తిగా విస్మరించిందన్నారు. ఎన్నికలకు కొద్ది రోజుల ముందు హడావుడిగా ప్రారంభోత్సవం పేరుతో రాజకీయ స్టంట్ చేయడం తప్ప రైతులకు ఒక్క ఎకరానికి కూడా సాగునీరు అందించలేదని విమర్శించారు. ప్రస్తుతం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం వెలిగొండ ప్రాజెక్టుకు అత్యున్నత ప్రాధాన్యత ఇస్తోంది. గత 24 నెలల్లోనే రూ.1,039 కోట్ల నిధులు కేటాయించి పనులను వేగవంతం చేసింది. ఫీడర్ కెనాల్, లైనింగ్ పనులు, టన్నెల్ తవ్వకం, డైవర్షన్ రోడ్లు, ఇతర కీలక నిర్మాణ పనులు యుద్ధ ప్రాతిపదికన కొనసాగుతున్నాయని తెలిపారు. నిర్వాసితుల సంక్షేమాన్ని ప్రభుత్వం అత్యంత బాధ్యతగా తీసుకుందని ఆయన పేర్కొన్నారు. పునరావాసం కోసం మొత్తం రూ.905.56 కోట్లు మంజూరు చేయగా, మొదటి విడతగా రూ.300 కోట్లు విడుదల చేసి, ఇప్పటికే రూ.80 కోట్లు నిర్వాసితులకు పంపిణీ చేసినట్లు తెలిపారు. గత ప్రభుత్వం ఐదేళ్లలో నిర్వాసితుల సమస్యలను పూర్తిగా గాలికొదిలేసిందని విమర్శించారు. వెలిగొండ ప్రాజెక్టుపై మాట్లాడే ముందు వైసీపీ నాయకులు తమ ఐదేళ్ల పాలనను ఒక్కసారి ఆత్మపరిశీలన చేసుకోవాలని డాక్టర్ బాలాజీ సూచించారు. ప్రాజెక్టును ఎందుకు పూర్తి చేయలేకపోయారో, ఎందుకు తగిన నిధులు కేటాయించలేదో, ఎందుకు నిర్వాసితులకు న్యాయం చేయలేదో ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని అడ్డుకోవడానికి అసత్యాలు ప్రచారం చేయడం, చౌకబారు వ్యాఖ్యలు చేయడం, ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నాలు చేయడం వైసీపీ నాయకులు వెంటనే మానుకోవాలని హెచ్చరించారు. విమర్శలు చేయాలంటే వాస్తవాలు, గణాంకాలు, ఆధారాలతో చేయాలని, రాజకీయ కక్షతో మాట్లాడితే ప్రజలే తగిన గుణపాఠం చెబుతారని అన్నారు. వెలిగొండ ప్రాజెక్టు పూర్తయితే ఉమ్మడి ప్రకాశం, నెల్లూరు, కడప జిల్లాల్లో లక్షల ఎకరాలకు సాగునీరు అందడంతో పాటు తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని, రైతుల ఆదాయం పెరిగి ప్రాంతీయ ఆర్థికాభివృద్ధికి కొత్త ఊపు వస్తుందని తెలిపారు. "రైతాంగ సంక్షేమమే మా ప్రభుత్వ ధ్యేయం. వెలిగొండ ప్రాజెక్టును త్వరితగతిన పూర్తి చేసి రైతుల కలను సాకారం చేయడం వరకు కూటమి ప్రభుత్వం విశ్రాంతి తీసుకోదు" అని డాక్టర్ నూకసాని బాలాజీ స్పష్టం చేశారు.

# ఎలాన్ మస్క్ తర్వాత మనోడే!

- శంఖ్ మిత్రాకు ప్రపంచంలోనే అత్యధిక శాలరీ
- 821 మిలియన్ డాలర్ల ప్యాకేజీతో రికార్డ్
- అంచలంచలుగా ఎదిగి ఉన్నత స్థాయికి..





వాషింగ్టన్: భారతీయ మూలాలున్న అమెరికన్ రియాలిటీ సంస్థ సీఈవో, ప్రముఖ కార్పొరేట్ లీడర్ శంఖ్ మిత్రా అరుదైన రికార్డు సాధించారు. ప్రపంచ కార్పొరేట్ వర్గాల్లో విశేష గుర్తింపు పొందారు. 2025 సంవత్సరానికి గాను 821 మిలియన్ డాలర్ల ప్యాకేజ్‌తో ప్రపంచవ్యాప్తంగా అత్యధిక వేతనం పొందిన సీఈవోల జాబితాలో రెండో స్థానంలో నిలిచారు. ఈ జాబితాలో టెస్లా అధినేత ఎలాన్ మస్క్ మాత్రమే ఆయన కంటే ముందున్నారు. శంఖ్ మిత్రా ప్రస్తుతం వెల్‌టవర్ సంస్థకు ముఖ్య కార్యనిర్వాహక అధికారిగా (సీఈవో) వ్యవహరిస్తున్నారు. వెల్ టవర్ అనేది ఎస్ అండ్ పీ 500లో నమోదైన ప్రముఖ రియల్ ఎస్టేట్ ఇన్వెస్ట్‌మెంట్ ట్రస్ట్. ఇది ముఖ్యంగా వృద్ధుల నివాసాలు, ఆరోగ్య సేవల మౌలిక వసతులు, హెల్త్‌కేర్ సంబంధిత ఆస్తులలో పెట్టుబడులు పెడుతోంది.

### భారత్‌లో జన్మించి..ఆమెరికాకు

భారత్‌లో పుట్టి పెరిగిన శంఖ్‌మిత్రా కోల్‌కతాలోని జాదవ్‌పూర్ విశ్వవిద్యాలయం నుంచి ఇన్‌స్ట్రుమెంటేషన్, ఎలక్ట్రానిక్స్ ఇంజినీరింగ్‌లో పట్టా పొందారు. అనంతరం ఉన్నత చదువుల కోసం అమెరికాకు వెళ్లి కొలంబియా బిజినెస్ స్కూల్‌లో అప్లైడ్ వ్యాల్యూ ఇన్వెస్టింగ్‌లో ఎంబీఏ పూర్తి చేశారు. తన వృత్తి జీవితాన్ని ప్రైస్‌వాటర్ హౌస్ కూపర్స్‌లో ప్రారంభించారు. ఆ తర్వాత ఫిడెలిటీ ఇన్వెస్ట్‌మెంట్స్, సిటాడెల్ ఇన్వెస్ట్‌మెంట్ గ్రూప్ వంటి ప్రముఖ సంస్థల్లో కీలక బాధ్యతలు నిర్వహించారు. అదే సమయంలో రియల్ ఎస్టేట్ సెక్యూరిటీస్, పెట్టుబడి నిర్వహణలో విశేష అనుభవం పొందారు. 2016లో వెల్ టవర్‌లో చేరి పదోన్నతితో 2020 అక్టోబర్‌లో సీఈవోగా బాధ్యతలు చేపట్టారు. ఆయనకు ప్రకటించిన 821 మిలియన్ డాలర్ల ప్యాకేజ్ మొత్తం నగదు వేతనం కాదు. దాదాపు 99 శాతం మొత్తం స్టాక్ గ్రాంట్ల రూపంలో ఉంది. అందులో అక్టోబర్ నెలలో మంజూరైన 789 మిలియన్ డాలర్ల వాటా ప్రధాన మైనది. ఈ స్టాక్ అవార్డులు కూడా కొన్ని కఠినమైన నిబంధనలకు లోబడి ఉంటాయి. వాటిలో కొంత భాగం 2031 వరకు లభించదు. మిగిలిన భాగం కంపెనీ మార్కెట్ విలువ, పనితీరు లక్ష్యాల సాధనపై ఆధారపడి ఉంటుంది.

### యువతకు స్ఫూర్తిదాయకం

2025లో ప్రపంచ కార్పొరేట్ రంగంలో సీఈవోల వేతనాలు గణనీయంగా పెరిగిన నేపథ్యంలో శంఖ్ మిత్రాకు లభించిన ఈ ప్యాకేజ్ ప్రత్యేక ప్రాధాన్యం సంతరించుకుంది. ఇదేకాలంలో 100 మిలియన్ డాలర్లకు పైగా ప్యాకేజ్ పొందిన సీఈవోల సంఖ్య కూడా గణనీయంగా పెరిగింది. ఈ పరిణామం ప్రపంచ కార్పొరేట్ వేతన నిర్మాణంలో వేగంగా మారుతున్న ధోరణిని ప్రతిబింబిస్తోంది. భారతీయ ప్రతిభ అంతర్జాతీయ కార్పొరేట్ వేదికలపై ఎంతటి ప్రభావాన్ని చూపగలదో శంఖ్ మిత్రా ప్రస్థానం స్పష్టంగా తెలియజేస్తోంది. సాధారణ విద్యార్థి జీవితం నుంచి ప్రపంచస్థాయి సంస్థకు నాయకత్వం వహించే స్థాయికి చేరుకోవడం యువతకు స్ఫూర్తిదాయకం.

**బే ఏరియా తెలుగు అసోసియేషన్ ఆధ్వర్యంలో**

# సెయింట్ జోస్‌లో సంగీత విభావరి

- ఉర్రూతలూగించిన దేవిశ్రీ ప్రసాద్



శాన్‌జోస్ (యూఎస్ఏ): శాన్‌జోస్ సివిక్ సెంటర్‌లో శుక్రవారం జరిగిన సంగీత విభావరిలో ప్రముఖ సంగీత దర్శకుడు, రాక్‌స్టార్ దేవిశ్రీ ప్రసాద్ తన అద్భుతమైన ప్రదర్శనతో అభిమానులను ఉర్రూతలూగించారు. బే ఏరియా తెలుగు అసోసియేషన్ (బీఏటీఏ) నిర్వహించిన ఈ కార్యక్రమం 'హౌస్‌ఫుల్' విజయంతో వేల సంఖ్యలో తరలివచ్చిన అభిమానులతో కళకళలాడింది. తన అనంతమైన శక్తితో ప్రేక్షకులను మూడు గంటల పాటు ఉర్రూతలూగించిన దేవిశ్రీ ప్రసాద్ తన "రాక్‌స్టార్" ఇమేజ్‌ను మరోసారి నిలబెట్టుకున్నారు. 120 సినిమాల్లోని 800కు పైగా పాటల నుంచి పాత క్లాసిక్స్‌తో పాటు ఇటీవలి చార్ట్ బస్టర్లను ఎంచుకుని అన్ని వయసుల వారికి నచ్చేలా ఈ సంగీత విభావరిని తీర్చిదిద్దారు.

**బాటాతో సుదీర్ఘ అనుబంధం**

దేవిశ్రీ ప్రసాద్, బే ఏరియా తెలుగు అసోసియేషన్ మధ్య ఉన్న బలమైన అనుబంధాన్ని ఈ కార్యక్రమం మరోసారి చాటిచెప్పింది. 2008 నుంచి దేవిశ్రీ ప్రసాద్, అమెరికా పర్యటనలలో శాన్‌జోస్ ఒక ముఖ్యమైన కేంద్రంగా ఉందని, దీనిని ప్రతిసారీ బే ఏరియా తెలుగు అసోసియేషన్ టీమ్ ఎంతో విజయవంతంగా నిర్వహిస్తుందని పేర్కొన్నారు. ముఖ్యంగా విజయ ఆసూరి, వీరు ఉప్పల, ప్రసాద్ మంగిన వంటి నాయకత్వ బృందం ఈ ఈవెంట్‌ను దిగ్విజయం చేయడంలో చేసిన కృషిని అందరూ ప్రశంసించారు.

**హీరోగా కొత్త చిత్రం ప్రకటన**

ఈ కార్యక్రమం సందర్భంగా దేవిశ్రీ ప్రసాద్ ఒక ఆసక్తికరమైన విషయాన్ని పంచుకున్నారు. ప్రముఖ నిర్మాత దిల్‌రాజు నిర్మాణంలో వేణు దర్శకత్వంలో రాబోతున్న 'ఎల్లమ్మ' సినిమాతో తాను హీరోగా పరిచయం అవుతున్నట్లు అధికారికంగా ప్రకటించారు. తన సంగీత దర్శకుడిగా మొదటి సినిమా 'దేవి' (1999) అని, ఇప్పుడు నటుడిగా తన మొదటి సినిమా 'ఎల్లమ్మ' అని, ఈ రెండు పేర్లు అమ్మవారికి సంబంధించినవి కావడం తనకు ఎంతో సంతోషాన్ని, శుభ సూచికాన్ని కలిగిస్తుందని భావోద్వేగం తో చెప్పారు. మొత్తానికి ఈ కన్సర్ట్ ప్రేక్షకులకు పూర్తి "పైసా వసూల్" అను భూతిని అందించింది. తనదైన శైలిలో డ్యాన్స్, గానం, వేదికపై తనదైన చరిష్మాతో తెలుగు సంగీత పరిశ్రమలో దేవిశ్రీ ప్రసాద్ ఎందుకు అత్యంత ప్రజాదరణ పొందిన కళాకారుడో మరోసారి నిరూపించుకున్నారు.










## బంగారం కొనుగోళ్లు తగ్గించారు

- అందరికీ కృతజ్ఞతలు
- మన్ కీ బాత్‌లో ప్రధాని మోదీ

పశ్చిమాసియా ఉద్రిక్తతల నేపథ్యంలో దేశంలో బంగారం కొనుగోళ్లు తగ్గడం సంతోషంగా ఉందని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. తాను ఇచ్చిన పిలుపునకు స్పందించి బంగారం కొనుగోళ్లు తగ్గించడంపై ప్రజలకు కృతజ్ఞతలు చెప్పారు. మనకీ బాత్ 135వ ఎపిసోడ్లో భాగంగా ఆదివారం ప్రధాని పలు అంశాలను ప్రస్తావించారు. నాగాలాండ్ విమెన్ ఫుట్‌సల్ లీగ్ గురించి వివరించారు. పశ్చిమాసియా యుద్ధం నేపథ్యంలో ఇటీవల దేశ ప్రజలకు కొన్నివిజ్ఞప్తులు చేశాను. సాధ్యమైన మేర కొంతకాలంపాటు బంగారం కొనుగోళ్లకు దూరంగా ఉండాలని చెప్పాను.నా పిలుపునకు ప్రజల నుంచి భారీస్పందన వచ్చింది.సందేశాల ద్వారా వారి అనుభవాలను పంచుకున్నారు. ఇంతకాలం సొంతవాహనాల్లో వెళ్లినవారు.. ఇప్పుడు ఇతరులతో కలిసి వెళ్తున్నారు. ఈసారి విదేశీ ప్రయాణాలు వాయిదా. వేసుకున్నామని పలువురు సోషల్ మీడియా వేదికగా వెల్లడిస్తున్నారని మోదీ సంతోషం వ్యక్తంచేశారు.

అలాగే యువత క్రీడలకు ఎక్కువ ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. ఈ విషయంలో నాగాలాండ్ రాష్ట్రం స్ఫూర్తిగా నిలుస్తోందన్నారు. ఆరాష్ట్రంలో నాగాలాండ్ బేబీ లీగ్ నడుస్తోంది. 5 నుంచి 12ఏళ్ల మధ్య వయసులో ఉన్న చిన్నారుల్లో స్ఫూర్తి నింపి.. వారు క్రీడలవైపు మొగ్గుచూపేలా చేస్తోన్న అసాధారణ లీగ్ అది. అదే రాష్ట్రంలో నాగాలాండ్ విమెన్ ఫుట్‌సల్ లీగ్‌ను నిర్వహిస్తున్నారు. ఫుట్‌సల్ పదం చాలామందికి కొత్తగా ఉంటుంది. ఇండోర్ ఫుట్‌బాల్‌ను అలా పిలుస్తారు. ప్రతి జట్టులో కేవలం ఐదుగురు ఆటగాళ్లు మాత్రమే ఉంటారు. సాధారణ ఫుట్‌బాల్ మైదానంతో పోలిస్తే.. వారు ఆడే స్థలం చాలా చిన్నగా ఉంటుంది. దీంతో ఆటగాళ్లు చాలావేగంగా నిర్ణయాలు తీసుకోవాల్సి ఉంటుంది. ఆడబిడ్డల్లోని ప్రతిభను వెలికితీయడానికి ఇది అద్భుతమైన వేదికగా నిలుస్తోందని మోదీ కొనియాడారు.

### హర్గిలా ఆర్మీకి ప్రశంసలు

అంతరించిపోతున్న హర్గిలా పక్షిని రక్షించడంలో అస్సాం 'హర్గిలా ఆర్మీ' చేస్తోన్న కృషిని ప్రధాని మోదీ కొనియాడారు.ఒకప్పుడు ఈపక్షిని అశుభంగా భావించవారు. కానీ, ఇప్పుడు అది ఆ రాష్ట్రంలోని గ్రామాలకు ఒక గుర్తింపుగా మారిపోయింది. ప్రకృతిని శుభ్రంగా ఉంచడంలో కీలకపాత్ర పోషించిన ఈపక్షిని ఒకప్పుడు చూడటానికి కూడా ఇష్టపడలేదు. దాని గూడులున్న చెట్లను కూడా కొట్టివేసేవారని ప్రధాని వెల్లడించారు. ఆ మూఢనమ్మకాన్ని జీవశాస్త్రవేత్త పూర్ణిమా దేవి బర్మన్ మార్చివేశారన్నారు. దాంతో ఇప్పుడు ఆ పక్షిని కాపాడేందుకు హర్గిలా ఆర్మీనే సిద్ధమైందని చెప్పారు.

## భారీగా పెరిగిన డ్రగ్స్ కేసులు



దేశ యువత డ్రగ్స్ 'మత్తు'లో చిత్తు కాకుండా, ఆ మహమ్మారి ఉచ్చులోపడకుండా వారిని కాపాడేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలు తీసుకుంటున్నాయి. ఇందులో భాగంగా మాదకద్రవ్యాల అక్రమ రవాణా, వినియోగంపై ఉక్కుపాదం మోపుతున్నాయి. దేశవ్యాప్తంగా 2025లో నమోదైన మాదకద్రవ్యాల కేసుల సంఖ్య అంతకుముందు ఏడాదితోపోలిస్తే ఏకంగా 53 శాతం పెరిగి 1,48,063కి చేరింది. 2024లో కేసుల సంఖ్య 96,930గా ఉంది. మొత్తం కేసుల్లో రాష్ట్రాల పోలీసులు నమోదు చేసినవే 1,40,294(94.8శాతం) ఉండడం గమనార్హం. ఈ మేరకు నార్కోటిక్స్ కంట్రోల్ బ్యూరో(ఎన్‌సీబీ) తాజాగా విడుదల చేసిన వార్షిక నివేదిక-2025లో వెల్లడించింది.ఇక, 2025లో వివిధ కేసుల్లో భాగంగా స్వాధీనం చేసుకున్న గంజాయి ఉత్పత్తులు,హెరాయిన్, నల్లమందు వంటి ఓపియేట్స్ సహా మొత్తం డ్రగ్స్ పరిణామం 1,240టన్నులకు పెరిగింది. వీటివిలువ రూ.18,227కోట్లు ఉంటుందని అంచనా.

# ప్రధాని మోదీకి సీషెల్స్ అత్యున్నత పురస్కారం



ప్రధాని నరేంద్ర మోదీకి మరో అరుదైన గౌరవ పురస్కారం లభించింది. సీషెల్స్ దేశ అత్యున్నత 'గార్డియన్ ఆఫ్ ది బ్లూ హారిజన్' పురస్కారాన్ని ఆయన అందుకున్నారు. ఆ దేశ అధ్యక్షుడు ప్యాట్రిక్ హెర్మినీ ఆయనకు అవార్డు అందజేశారు. పర్యావరణ పరిరక్షణ, పచ్చదనం పెంపొందించడం, సుస్థిర అభివృద్ధి సాధించడంలో ప్రపంచ దేశాలకు నాయకత్వం వహిస్తున్నందుకుగానూ సీషెల్స్ ఈ పురస్కారాన్ని ప్రదానం చేసింది.

దీనిపై ప్రధాని మోదీ స్పందిస్తూ సీషెల్స్ దేశ ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు. పర్యావరణ పరిరక్షణకు దోహదం చేస్తున్న భారత ప్రజలందరికీ ఈ అవార్డును అంకితం చేస్తున్నట్లు ఎక్స్ వేదికగా వెల్లడించారు. ఈ అవార్డును అత్యంత గౌరవంగా స్వీకరిస్తున్నా. వాతావరణ మార్పులతో సతమతమవుతూ, పర్యావరణ పరిరక్షణకు పాటుపడుతున్న అన్ని దేశాల ప్రజలకు ఈ పురస్కారాన్ని అంకితం చేస్తున్నా. అందరూ ఏకమై పర్యావరణ పరిరక్షణకు పూనుకోవాల్సిన అవసరం ఉంది. మన గ్రహాన్ని మరింత పచ్చగా, సుస్థిరంగా మార్చేందుకు భారత్ సిద్ధంగా ఉంది. కానీ, అందుకు అన్ని దేశాలూ ముందుకు రావాలి. అప్పుడే అది సాధ్యపడుతుందని మోదీ పేర్కొన్నారు.

వాతావరణ పరిరక్షణ అంశంలో ప్రధాని మోదీకి అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు రావడం ఇదే తొలిసారి కాదు. ఆహార భద్రత, వ్యవసాయంలో తీసుకొస్తున్న మార్పులు, సుస్థిర అభివృద్ధి తదితర అంశాల్లో ఆయన చేసిన కృషికి గానూ మే 2026లో ప్రపంచ వ్యవసాయ, ఆహార సంస్థ (ఎఫ్ఓ) ఆయనకు 'అగ్రికోలా మెడల్‌ను బహూకరించింది. 2018లో సుస్థిర ఆర్థికాభివృద్ధి, ప్రపంచ సహకారం, సమ్మిళిత అభివృద్ధి రంగాల్లో ఆయన సేవలకుగానూ సియోల్ శాంతి బహుమతి వరించింది. అదే ఏడాది ఐక్యరాజ్యసమితి.. 'ఛాంపియన్స్ ఆఫ్ ది ఎర్త్' అవార్డుతో సత్కరించింది.

# ముంబయిలో భారీ మారణహోమ కుట్ర భగ్నం

- ఎలుకల మందునింపిన క్యాప్సూల్స్‌తో 15 వేల మందిని చంపే యత్నం
- మహిళ అప్రమత్తతతో తప్పిన పెను ముప్పు
- పోలీసుల అదుపులో నిందితుడు



ముంబయిలో భారీ మారణహోమ కుట్ర భగ్నమయింది. ఒక మహిళ అప్రమత్తత 15 వేల మంది ప్రాణాలకు కాపాడింది. ఎలుకల మందు నింపిన క్యాప్సూల్స్‌తో వేల మంది ప్రాణాలు తీయాలనుకున్న విషపన్నాగాన్ని నిలువరించింది. నిందితుడు ఫయాజ్ ప్రేమ్‌జీని పోలీసులు అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు. ముంబయిలో మొహర్రం రోజు దాదాపు 15,000మందికి ఎలుకల మందు కూరిన క్యాప్యూల్స్ పంచిపెట్టి వారిని అంతమొంతించేందుకు ఫయాజ్ భయంకరమైన కుట్రకు పథకం రూపొందించాడు.

నిందితుడు ఫయాజ్ ఈ విషపూరిత క్యాప్సూల్స్‌తో మహిళలనే ఎక్కువగా టార్గెట్ చేసుకోవాలని భావించాడు. తొలుత నొప్పి నివారణ మందులు, ఇమ్యూనిటీ బూస్టర్లంటూ కొందరికి పంచాడు. ఆ తర్వాత 'చాక్లెట్లు' అని చెప్పి జనాలపైకి విసిరాడు.

రేయ్ రోడ్ రహ్మతాబాద్ శ్మశానం వద్ద అతడు ఉచితంగా క్యాప్సూల్స్ పంచడంపై ఓ మహిళకు అనుమానం వచ్చింది. దానిని తెరిచిచూడగా అసాధారణ పౌడర్ వంటిది ఉండటంతో బైకుల్లా పోలీసులకు సమాచారం ఇచ్చింది. పోలీసులు తక్షణమే రంగంలోకి దిగి ఫయాజ్‌ను అరెస్టు చేసి.. ఎలుకల మందు (జింక్ పాస్ఫేట్) నింపిన 14,900 క్యాప్సూల్స్‌ను స్వాధీనం చేసుకున్నారు. అప్పటికే కొంత మంది వాటిని తినిఅస్వస్థతకు గురయ్యారు. ప్రస్తుతం వారు ప్రమాదం నుంచి బయటపడ్డారు. తాను 15,000మందిని చంపాలనుకున్నట్లు ఫయాజ్ పోలీసులకు వెల్లడించినట్లు తెలుస్తోంది.

జింక్ పాస్ఫేట్‌ను మనిషి తిన్నప్పుడు అది శరీరంలోని ఆమ్లాలతో చర్య జరిపి.. పాస్ఫేట్ గ్యాస్ విడుదల చేస్తుంది. ఇది గుండె, ఊపిరితిత్తులు, లివర్, బ్రెయిన్‌ను తీవ్రంగా దెబ్బతీస్తుంది. ఈ విషానికి యాంటీ డోట్ కూడా లేదని నిపుణులు చెబుతున్నారు. నిందితుడు దాదాపు 50 కిలోల జింక్ పాస్ఫేట్, 30 ఖాళీ క్యాప్సూల్స్‌ను కొనుగోలు చేసినట్లు తేలింది. అతడే ఓ గెస్ట్ హౌస్ లో వీటిని నింపినట్లు భావిస్తున్నారు.

నిందితుడు ఫయాజ్ ఉన్నత విద్యావంతుడు. బీబీఏ చేసి కొన్నాళ్లు తన తండ్రి ఫ్యాక్టరీలో పనిచేశాడు. ఆ తర్వాత విదేశాలకు వెళ్లాడు. ఇరాన్, ఇరాక్ లో ఉన్నాడు. ప్రస్తుతం అతడి కుటుంబం ఇరాన్‌లో ఉంటున్నట్లు సమాచారం. ఈ ఘటన దేశ వ్యాప్తంగా సంచలనం సృష్టించింది.

# 3 నుంచి అమర్‌నాథ్ యాత్ర

**- పూర్తిగా సహకరిస్తామని ముస్లిం, పౌర సంఘాల నేతల హామీ**

హిందువులు పవిత్రంగా భావించే అమర్‌నాథ్ యాత్ర మరికొద్ది రోజుల్లో ప్రారంభం కానుంది. ఈ నేపథ్యంలో ఈ యాత్రకు కాశ్మీరీ ముస్లిం నేతలతోపాటు పౌర సంఘాల నేతలు తమ సంపూర్ణ మద్దతు తెలిపారు. ఈ యాత్ర విజయవంతం కావాలని వారంతా ఆకాంక్షించారు. తాము ఈ యాత్రికుల కోసం ఆసక్తిగా ఎదురు చూస్తున్నామని అన్నారు. యాత్ర సజావుగా సాగేందుకు.. యాత్రికులకు సహకారం అందించేందుకు అన్ని విధాల సహకరిస్తామని వారు స్పష్టం చేశారు. ఆదివారం శ్రీనగర్‌లో అమర్‌నాథ్ యాత్ర పుణ్య క్షేత్ర బోర్డ్ చైర్మన్, జమ్మూ కాశ్మీర్ లెఫ్టినెంట్ గవర్నర్ మనోజ్ సిన్హా అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ భేటీకి కాశ్మీర్ ముస్లిం నేతలతోపాటు పౌర సంఘాల నేతలు హాజరయ్యారు.

ఈసమావేశంలో పాల్గొని..అమర్‌నాథ్ యాత్రకు మద్దతు ప్రకటించిన వారిపై లెఫ్టినెంట్ గవర్నర్ మనోజ్ సిన్హా ప్రశంసలు కురిపించారు. వారంతా ఆధ్యాత్మిక సంప్రదాయ సంరక్షకులని, దేశ రక్షకులని అభివర్ణించారు. తరతరాలుగా ఈ అమర్‌నాథ్ యాత్ర ఆధ్యాత్మిక వారసత్వంగా కొనసాగుతోందన్నారని గుర్తు చేశారు. ఈ యాత్రకు మరోసారి భక్తులను స్వాగతించడానికి తాము సిద్ధమవుతున్నామని తెలిపారు. అలాంటి తరుణంలో మీ మార్గదర్శనం,సహకారం కోసం మీలో ప్రతిఒక్కరి కోసం తాను ఎదురు చూస్తున్నానని తెలిపారు. ప్రతి యాత్రికుడు గౌరవం, భద్రతతోపాటు తాము కూడా ఈ ప్రాంతానికి చెందిన వారమనే భావన పెంపొందేలా చూడటంలో మీ పాత్ర అత్యంత కీలకమని ఈ సందర్భంగా లెఫ్టినెంట్ గవర్నర్ సిన్హా వ్యాఖ్యానించారు.

తమ హోటళ్లలో బస చేసే అమర్‌నాథ్ యాత్రికుల నుంచి వసూలు చేసే ఛార్జీల్లో 30శాతం తగ్గిస్తామని హోటల్ యజమానులు ప్రకటించారు. వారు కూడా ఈ సమావేశానికి హాజరయ్యారు.

### మరో నాలుగు రోజుల్లో యాత్ర ప్రారంభం..

జూన్ 3వ తేదీన ఈ యాత్ర ప్రారంభం కానుంది. ఆగస్టు 28వ తేదీతో ఈ యాత్ర ముగియనుంది. ఈ యాత్ర కోసం ప్రభుత్వం భారీ భద్రతా ఏర్పాట్లు చేసింది. భద్రత కోసం పోలీసులు, సైన్యంతోపాటు 670 కంపెనీల పారా మిలిటరీ బలగాలను మోహరించనుంది.



# పశ్చిమాసియాపై మళ్లీ యుద్ధ మేఘాలు

## - అమెరికా, ఇరాన్ పరస్పర దాడులు



పశ్చిమాసియాపై మళ్లీ యుద్ధ మేఘాలు కమ్ముకుంటున్నాయి. శాంతి ఒప్పందం కుదురుతున్న దశలో అమెరికా-ఇరాన్‌లు పరస్పరం దాడులు చేసుకుంటున్నాయి. వరుసగా రెండో రోజు కూడా ఆదివారం ఇరాన్‌పై అమెరికా వైమానిక దాడులు చేసింది. ఇరాన్‌లోని సిరిక్, ఖెష్మ్ ద్వీప ప్రాంతాలపై అమెరికా వరుసగా రెండో రోజు వైమానిక దాడులు నిర్వహించింది. ఇరాన్ క్షిపణి, డ్రోన్ నిల్వ కేంద్రాలు, కమ్యూనికేషన్ వ్యవస్థలు లక్ష్యంగా అమెరికా దాడి చేయగా.. అగ్రరాజ్య సైనిక స్థావరాలను ఇరాన్ టార్గెట్ చేసింది. బహ్రెయిన్, కువైట్‌లోని అమెరికా సైనిక స్థావరాల వైపు క్షిపణులు, డ్రోన్లు ప్రయోగించినట్లు ఆదివారం ఉదయం ఇరాన్ రివల్యూషనరీ గార్డ్స్ (ఐఆర్‌జీసీ) ప్రకటించింది. అయితే ఆ డ్రోన్లను, క్షిపణులను అడ్డుకునేందుకు రెండు దేశాల వైమానిక రక్షణ వ్యవస్థలు చర్యలు చేపట్టాయి. ఈ నేపథ్యంలో బహ్రెయిన్, కువైట్‌లో ఎయిర్ రైడ్ సైరన్లు మోగాయి. ప్రజలు వెంటనే సురక్షిత ప్రాంతాలకు వెళ్లాలని ఆయా దేశాల అధికారులు హెచ్చరికలు జారీ చేశారు.

### ట్రంప్ ఆగ్రహం

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇరాన్‌పై మరోసారి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. కాల్పుల విరమణ ఒప్పందాన్ని ఉల్లంఘిస్తూ దాడులు కొనసాగిస్తే మరింత కఠినమైన సైనిక చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ఇరాన్ క్షిపణి, డ్రోన్ నిల్వ కేంద్రాలపై అమెరికా దాడులుచేసిన విషయాన్ని అధ్యక్షుడు ట్రంప్ ట్రూత్‌వేదికగా వెల్లడించారు. వారు మళ్లీ కాల్పుల విరమణ ఒప్పందాన్ని ఉల్లంఘించడంతో అమెరికా వైమానిక దళం దాడులు చేసింది.వారుఎప్పటికీ నేర్చుకోకపోవచ్చు. అలాంటి పరిస్థితుల్లో విజయవంతంగా ప్రారంభించిన పనిని సైనిక పద్ధతిలో పూర్తి చేయాల్సి రావొచ్చు. అదే జరిగితే.. ఇరాన్ ఉనికే ప్రమాదంలో పడిపోతుందని తీవ్ర హెచ్చరికలు చేశారు.

అమెరికా సెంట్రల్ కమాండ్ వెల్లడించిన వివరాల ప్రకారం, ఇరాన్‌లోని క్షిపణుల నిల్వ కేంద్రాలు, డ్రోన్ స్థావరాలు, రాడార్ వ్యవస్థలు, నిఘా కేంద్రాలు, సముద్ర మార్గాల్లో దాడులకు ఉపయోగించే సైనిక మౌలిక వసతులపై దాడులు జరిగాయి. అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మార్గనిర్దేశకత్వంలోనే దాడులు జరిగినట్లు సెంట్రల్ కమాండ్ తెలిపింది. ఇరాన్ సైనిక సామర్థ్యాన్ని బలహీనపరచడమే తమలక్ష్యమని పేర్కొంది. ఇటీవల హోర్ముజ్ జలసంధిలోని వాణిజ్య నౌకపై ఇరాన్ డ్రోన్ దాడి చేయడంతో ఉద్రిక్తతలు మళ్లీ మొదలయ్యాయి

రెండు దేశాల మధ్య కుదిరిన అవగాహన ఒప్పందాన్ని తొలుత ఇరాన్ ఉల్లంఘించిందని, కార్గో నౌకపై దాడులు చేసిందని అమెరికా ఆరోపించింది. దానికి ప్రతిస్పందనగానే ఇరాన్ స్థావరాలు,నిల్వ కేంద్రాలపై దాడులుచేశామని చెప్తోంది. అయితే కార్గోనౌకపై దాడిని అమెరికా ఒక సాకుగా చూపి, పశ్చిమాసియాలో పరిస్థితులను దిగ జార్చుతోందని ఐఆర్జీసీ ఆరోపిస్తోంది. కాల్పుల విరమణను అమెరికానే ఉల్లంఘిస్తోందని ఆరోపించింది. ఇదే కొనసాగితే.. పూర్తిస్థాయి ఒప్పందం కోసం జరుగుతోన్న దౌత్య ప్రయత్నాలు అన్నీ నిలిచిపోతాయని హెచ్చరించింది. ఎలాంటి దురాక్రమణకైనా తీవ్ర ప్రతిస్పందన ఉంటుందని తన ప్రకటనలో పేర్కొంది.

### పాకిస్థాన్ చర్చలు

మళ్లీ యుద్ధమేఘాలు అలుముకుంటున్న తరుణంలో ఇరాన్- అమెరికా మధ్య శాంతి ఒప్పందం కుదర్చడంలో కీలకంగా వ్యవహరించిన పాకిస్థాన్ మళ్లీ రంగంలోకి దిగింది. పశ్చిమాసియాలో నెలకొన్న తాజా పరిస్థితులపై పాకిస్థాన్ డిప్యూటీ ప్రధాని ఇషాక్ దార్, బహ్రెయిన్ విదేశాంగశాఖ మంత్రి రషీద్ అల్ జయాని ఫోన్లో మాట్లాడుకున్నారు. గల్ఫ్ ప్రాంతంలో ఉద్రిక్తతలను తగ్గించేందు కు చేపట్టాల్సిన కార్యాచరణపై చర్చించినట్లు పాకిస్థాన్ విదేశాంగశాఖ కార్యాలయం ప్రకటన విడుదల చేసింది. అమెరికా, ఇరాన్ మధ్య అవగాహన పెంపొందించడంలో పాక్ నిర్మాణాత్మక పాత్రను అల్ జయానీ అభినందించినట్లు పేర్కొంది. మరోవైపు అమెరికా, ఇరాన్ ప్రతిధులతో ఇషాక్ దార్ మాట్లాడినట్లు సమాచారం. ఉద్రిక్తతలకు తావివ్వకుండా ఎంవోయూకు కట్టుబడి ఉండా లని చెప్పినట్లు తెలుస్తోంది. కాగా పశ్చిమాసియా లో మరోసారి ఉద్రిక్తతలు చెలరేగుతున్న నేపథ్యం లో గల్ఫ్ దేశాలైన బహ్రెయిన్, కువైట్లు బిక్కుబిక్కుమంటున్నాయి. గతంలో ఈరెండు దేశాలపై ఇరాన్ బాలిస్టిక్ క్షిపణులతో విరుచుకుపడింది. భారీ స్థాయిలో, ప్రాణ, ఆస్తినష్టం జరిగినట్లు నివేదికలు చెబుతున్నాయి. తాజాగా మరోసారి ఇరాన్ దాడులకు తెగబడుతుందన్న ఉద్దేశంలో ముందస్తుగానే మధ్యవర్తిగా ఉన్న పాల్ను సాయం కోరినట్లు తెలుస్తోంది.

అరవై రోజుల్లో శాశ్వత శాంతి ఒప్పందాన్ని ఖరారు చేసుకునేలా అమెరికా-ఇరాన్ మధ్య ఇటీవల ఒప్పందం కుదిరింది. హర్మూజ్ జలసంధి మీదుగా నౌకల సురక్షిత ప్రయాణ హామీ, ఇరాన్ వద్ద ఉన్న శుద్ధిచేసిన యురేనియం నిల్వలు, ఆ దేశ అణుకార్యక్రమం వంటి అంశాలపై చర్చలు జరుగుతున్నాయి. మరోవైపు అమెరికా మధ్యవర్తిత్వంతో లెబనాన్-ఇజ్రాయెల్ మధ్య కూడా డీల్ కుదిరింది. ఇది ఇరాన్, హెజ్ బొల్లా గ్రూప్ నకు గట్టి ఎదురుదెబ్బ అని ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహు అభివర్ణించారు. అలాగే ఇప్పటికిప్పుడే తమ దళాలు దక్షిణ లెబనాన్‌ను వీడబోవని స్పష్టం చేశారు. లెబనాన్ విషయంలో ఇజ్రాయెల్ ఏమేరకు మాట మీద నిల్చుంటుందనేది అనుమానమే. ఏదో ఒకసాకు చూపి హెజ్ బొల్లాపై దాడులు చేస్తుందనే భయాలు ఉన్నాయి. అవగాహన ఒప్పందం కుదిరినా.. ఈ కారణాలతో పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు తగ్గుతాయన్న నమ్మకం లేని పరిస్థితి నెలకొంది.

# ఇక కష్టమే!

## వెనిజువేలాలో శిథిలాల కిందే వేలాది మంది..

జంట భూకంపాలతో అతలాకుతలమైన వెనెజువెలాలో సరిపడినంత మంది సిబ్బంది లేకపోవడంతో సహాయక చర్యలు అంతంత మాత్రంగానే కొనసాగుతున్నాయి. దీంతో అపార్టుమెంట్లు, నివాసాల కింద చిక్కుకున్న తమ వారిని రక్షించడానికి ఆప్తులే రంగంలోకి దిగుతున్నారు. భూకంపంతో కుప్పకూలిన భవనాల శిథిలాల్లో చిక్కుకున్నవారు ప్రాణాలతో బయటపడటంపై ఆశలు సన్నగిల్లుతున్నాయి. సహాయక చర్యలు ముమ్మరంగానే సాగుతున్నా.. భారీ భవనాల శిథిలాలను తొలగించేందుకు అవసరమైన యంత్రాలు, పరికరాలు అందుబాటులో లేకపోవడం, సహాయక బృందాలు సరిపడా లేకపోవడం, స్వల్పస్థాయిలో ప్రకంపనలు వస్తుండటం ఇబ్బందిగా మారింది. విదేశాల నుంచి రెస్క్యూ బృందాలు వచ్చినా ఏమాత్రం సరిపోని పరిస్థితి నెలకొంది. మరోవైపు సమయం గడుస్తున్న కొద్దీ బాధిత కుటుంబాల్లో తీవ్ర ఆందోళన వ్యక్తమవుతోంది. భూకంపం అనంతరం 1,600 వరకు మృతదేహాలను వెలికితీయగా, ఇంకా 60 వేలకు మందికి పైగా ఆచూకీ లభించడం లేదని అధికారవర్గాలు వెల్లడించాయి. శిథిలాల కింద నుంచి సుమారు 300 మందిని ప్రాణాలతో కాపాడినట్టు తెలిపాయి. శిథిలాల కింద చిక్కుకున్నవారు ఇంకా జీవించి ఉండటం కష్టమేనని సహాయక సిబ్బంది చెబుతున్నారు. సమయం మించిపోయిందని అధికారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. 'ఇప్పుడిక ఎవరిని రక్షించినా అది అద్భుతమే అవుతుంది' అని వెనెజువెలా జాతీయ అసెంబ్లీ అధ్యక్షుడు జార్జ్ రోడ్రిగ్జ్ తెలిపారు. భూకంప ప్రభావిత ప్రాంతాలకు సహాయక సిబ్బంది చేరుకోవడంలో ఆలస్యమవుతుండటంతో బాధితుల్లో ఆగ్రహం వ్యక్తమవుతోంది.వందలాది మంది తమవారి ఆచూకీ కోసం శిథిలాల వద్ద కన్నీళ్లతో ఎదురుచూస్తున్నారు. ఇల్లు, ఇంటితోపాటు సర్వస్వమూ కోల్పోయిన వేలాది మంది.. రాజధాని కరాకస్, తీరప్రాంత పట్టణం లా గువైరాలలో ఆరుబయట మైదానాల్లో, పార్కులు, చెట్ల కింద, కార్లలో, హైవేల పక్కన గడుపుతున్నారు.

### ఆహారం, నీటి కోసం తంటాలు

భూకంపం ప్రభావానికి లోనైన లక్షలాది మంది ఆహారం, నీటి కోసం తంటాలు పడుతున్నారు. తీవ్రంగా ప్రభావితమైన లా గువైరా, కరాకస్ లోని పలు ప్రాంతాల్లో విద్యుత్, నీటి సరఫరా పూర్తిగా నిలిచిపోయాయి. సహాయక కేంద్రాల వద్ద జనం బారులు తీరుతున్నారు. కరాకస్ శివార్లలోని కటియా లా మార్ ప్రాంతంలో బ్రెడ్, నీళ్లు పంపిణీ చేస్తున్న ట్రక్కును వందలాది మంది జనం చుట్టుముట్టి.. బ్రెడ్, నీళ్లు తీసుకెళ్లిపోయారు.



## హెలికాప్టర్ కూలి 14 మంది మృతి

సౌదీ అరేబియాలో హెలికాప్టర్‌దకుప్పకూలిన ప్రమాదంలో 14 మంది ప్రాణాలు కోల్పోయారు. ఈ ఘటన సౌదీలోని రాస్ తానూరాలో చోటు చేసుకుంది. ప్రమాదానికి గురైన హెలికాప్టర్ సౌదీ చమురు దిగ్గజం అరామ్‌కోకి చెందినదిగా గుర్తించారు. సమాచారం తెలుసుకున్న అధికారులు సహాయక చర్యలు ముమ్మరం చేశారు. స్థానిక కాలమానం ప్రకారం ఆదివారం ఉదయం 6 గంటల సమయంలో ఈ ప్రమాదం జరిగినట్లు తెలుస్తోంది. ప్రమాదానికి కారణాలు తెలియాల్సి ఉంది.





## పాక్‌లో ఉగ్రదాడి.. నలుగురు సైనికులు మృతి

పాకిస్థాన్‌లో మరోసారిఉగ్రవాదులు రెచ్చిపోయారు. కరాచీలోని గులిస్థాన్-ఎ-జౌహర్ ప్రాంతంలో ఉన్న సింధ్ రేంజర్స్ ప్రావిన్షియల్ ప్రధాన కార్యాలయాన్ని లక్ష్యంగా చేసుకుని శనివారం రాత్రి ఆత్మాహుతి దాడికి పాల్పడ్డారు. పేలుడు పదార్థాలతో నిండిన వాహనం రేంజర్స్ భవనాన్ని ఢీకొట్టడంతో భారీపేలుడు సంభవించింది. అనంతరం ఉగ్రవాదులు విచక్షణారహితంగా కాల్పులు జరపడంతో భద్రతా బలగాలు ఎదురుకాల్పులకు దిగాయి. ఈ ఘటనలో నలుగురు సింధ్ రేంజర్స్ సిబ్బంది ప్రాణాలు కోల్పోయినట్లు తెలుస్తోంది.

కరాచీలోని పారా మిలటరీ విభాగం పాకిస్తాన్ రేంజర్స్ ప్రధాన కార్యాలయంపై జరిగిన ఈ దాడికి తామే బాధ్యులమని తెహ్రీక్- ఎ- తాలిబాన్ పాకిస్థాన్ నుండి విడిపోయిన ఉగ్రవాద ముఠా 'జమాత్-ఉల్-అహ్రార్' ప్రకటించుకుంది. 'ఖులాఫా-ఎ-రషీదీన్ ఇస్తిషాదీ బ్రిగేడ్' అనే ఆత్మాహుతి దళం ఈ దాడులకు పాల్పడినట్లు తెలిపింది. పాకిస్థాన్‌లో ఇటీవల పోలీసులు, భద్రతా బలగాలను లక్ష్యంగా ఉగ్రవాద దాడులు భారీగా పెరిగాయి.

పేలుడు సంభవించిన ప్రాంతాన్ని పూర్తిగా భద్రతా దళాలు తమ ఆధీనంలోకి తీసుకున్నారు. ఈ ఉగ్రదాడిపై దర్యాప్తును ప్రారంభించాయి. కంట్రోల్ రూమ్, సీసీటీవీ దృశ్యాల ఆధారంగా ఉగ్రవాదులు లోపలికి ఎలా ప్రవేశించారనే కోణంలో విచారణ చేపట్టారు. కరాచీలో హై అలర్ట్ ప్రకటించారు.

## జపాన్‌లో భూ కంపం



ప్రపంచ వ్యాప్తంగా వరుస భూకంపాలు ప్రజల జీవితాలను అల్లకల్లోలం చేస్తున్నాయి. ఇటీవల వెనెజువెలా, జపాన్, ఫిలిప్పీన్స్, నికరాగువా, అమెరికా దేశాల్లో భూకంపాలు వచ్చి తీవ్ర ప్రాణ, ఆస్తి నష్టాన్ని మిగిల్చాయి. శనివారం పాకిస్థాన్, అఫ్ఘానిస్థాన్‌లోనూ భూప్రకంపనలు సంభవించాయి. వీటి తీవ్రత భారతదేశ రాజధాని ఢిల్లీని కూడా తాగాయి. తాజాగా ఆదివారం తెల్లవారుజామున జపాన్ ఈశాన్య ప్రాంతంలో 6.1 తీవ్రతతో భూకంపం సంభవించినట్లు జపాన్ వాతావరణ సంస్థ (జేఎంఏ) తెలిపింది. అమోరి ప్రిపెక్చర్‌లోని హచినోహే ప్రాంతంలో భూకంపం వచ్చిందని వెల్లడించింది.

భూకంప కేంద్రం భూమికి సుమారు 40 కిలోమీటర్ల లోతులో ఉందని జేఎంఏ పేర్కొంది. స్థానిక కాలమానం ప్రకారం ఈ భూకంపం ఉదయం 5.21 గంటలకు సంభవించిందని వెల్లడించింది. భూ ప్రకంపనలతో స్థానిక ప్రజలు తీవ్ర ఆందోళనకు గురయ్యారు. ప్రాణభయంతో వణికిపోయారు. ఎలాంటి ప్రాణ, నష్టం జరగకపోవడంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు. ఇళ్లకు మాత్రం స్వల్పంగా నష్టం వాటిల్లింది. మరోవైపు అధికారులు ఎటువంటి సునామీ హెచ్చరికలూ జారీ చేయలేదు. కాగా, జపాన్‌లో ఈనెల 25న ఒక భూకంపం సంభవించింది. ఉత్తర జపాన్‌లోని ఇవాటే ప్రిఫెక్చర్ తీర ప్రాంతంలో రిక్టర్ స్కేలుపై 7 తీవ్రతతో ఇది నమోదైంది. దీని ప్రభావంతో అమోరి ప్రిఫెక్చర్‌లోని హషికామి పట్టణంతో పాటు పలు ప్రాంతాల్లో కంపించాయి. ఈ భూకంప కేంద్రం ఉత్తర పసిఫిక్ మహాసముద్రంలో భూమికి సుమారు 64 కిలోమీటర్ల లోతులో ఉన్నట్లు అధికారులు గుర్తించారు. కాగా, జపాన్‌లో వరుస భూకంపాలు స్థానికులు, ప్రభుత్వంలో తీవ్ర భయాందోళనలు రేకెత్తిస్తున్నాయి.

# టీమిండియాకు ఘోర పరాభవం

- టీ 20 సిరీస్ 2 - 0తో ఐర్లాండ్ కైవసం
- జై ముంద్రాకు ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్, సిరీస్ అవార్డులు

ఐర్లాండ్ పర్యటనలో టీమిండియాకు ఘోర పరాభవం ఎదురైంది. ఐర్లాండ్ జట్టు సంచలనం సృష్టించింది. టీ20 ప్రపంచకప్- 2026 చాంపియన్ హోదాలో ఐరిష్ గడ్డ మీద అడుగుపెట్టిన భారత జట్టు.. అనూహ్య రీతిలో తొలి టీ20లో ఓటమి పాలైంది. తాజాగా ఆదివారం జరిగిన రెండో టీ20 మ్యాచ్‌లోనూ ఇదే ఫలితాన్ని పునరావృతం చేసింది..

బెల్‌ఫాస్ట్‌లోని సివిల్ సర్వీస్ క్రికెట్ క్లబ్ వేదికగా గత శుక్రవారం జరిగిన తొలి టీ20లో శ్రేయస్ అయ్యర్ సేన ఆతిథ్య ఐరిష్ జట్టు చేతిలో 34 పరుగుల తేడాతో ఓడిపోయింది. తాజాగా ఇదే వేదికపై జరిగిన రెండో టీ20లో టాస్ గెలిచిన భారత్ తొలుత బౌలింగ్‌ను ఎంచుకుంది. ఈ క్రమం లో ఐర్లాండ్ నిర్ణీత 20 ఓవర్లలో ఎనిమిది వికెట్ల నష్టానికి 154 పరుగులు చేయగలిగింది. భారత బౌలర్లలో అరంగేట్ర ఆటగాడు ప్రిన్స్ యాదవ్ మూడు వికెట్లు తీయగా.. శివం దూబే, అర్షీప్ సింగ్ చెరో -రెండు.. హర్షిత్ రాణా ఒక వికెట్ తీశారు. ఐర్లాండ్ బ్యాటర్లలో హ్యారీ టెక్టార్ (53) టాప్ స్కోరర్.

అనంతరం లక్ష్య ఛేదనకు దిగిన టీమిండియా టాపార్డర్ పేకమేడలా కుప్పకూలింది. భారత ఓపెనర్లు సంజూ శాంసన్, అభిషేక్ శర్మను జై ముంద్రా డకౌట్ చేశాడు. ఇషాన్ కిషన్ 12 పరుగులకే వెనుదిరిగాడు. కెప్టెన్ శ్రేయస్ అయ్యర్ (10) మరోసారి విఫలమయ్యాడు.

అక్షర్ పటేల్ 14పరుగుల చేసి నిష్క్రమించాడు. ఇలాంటి తరుణంలో తిలక్ వర్మ అర్ధ శతకం (55)తో ఆశలు రేపగా.. శివం దూబే (20) కాస్త పోరాడాడు. అరంగేట్ర ఆటగాడు సూర్యాంష్ షెడ్గే (1) పూర్తిగా నిరాశపరచగా.. హర్షిత్ రాణా (10 బంతుల్లో 21) వేగంగా ఆడి భారత శిబిరంలో గెలుపు ఆశలు చిగురింపజేశాడు.

కానీ హ్యారీ టెక్టార్ అతడిని పెవిలియన్‌కు పంపడంతో గెలుపు అవకాశాలు సన్నగిల్లాయి. గెలుపు కోసం ఆఖరి బంతికి ఎనిమిది పరుగులు కావాల్సి ఉండగా.. ప్రిన్స్ యాదవ్ సిక్సర్ బాదాడు. దీంతో ఐర్లాండ్ ఒక్క పరుగు తేడాతో జయభేరి మోగించింది. కెప్టెన్గా శ్రేయస్ అయ్యర్‌కు తొలి ప్రయత్నంలోనే ఘోర పరాభవం ఎదురైంది. ఏ ఫార్మాట్లోనైనా ఐర్లాండ్‌కు టీమిండియాపై ఇదే తొలి సిరీస్ విజయం. ఐర్లాండ్ బౌలర్లలో జై ముంద్రా మూడు, మాథ్యూ హోల్డర్ మూడు వికెట్లతో చెలరేగగా.. హంఫ్రెస్, హ్యారీ టెక్టార్ తలా ఒక వికెట్ తీసి.. ఈ చారిత్రక విజయంలో కీలక పాత్ర పోషించారు. ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్, ప్లేయర్ ఆఫ్ ది సిరీస్ అవార్డులు రెండూ ఐర్లాండ్ ప్లేయర్ జై ముంద్రాకు దక్కడం విశేషం.





టీ 20 మహిళల వరల్డ్ కప్‌లో...

## ముగిసిన భారత్ పోరాటం

- కీలక మ్యాచ్‌లో ఆస్ట్రేలియా చేతిలో ఓటమి
- ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ ఎలిస్ పెర్రి

ఐసీసీ మహిళల టీ20 ప్రపంచకప్-2026 టోర్నీలో భారత జట్టు ప్రయాణం ముగిసింది. ఆస్ట్రేలియాతో ఆదివారం తప్పక గెలవాల్సిన మ్యాచ్లో భారత్ ఓటమి పాలైంది. లండన్‌లో లార్డ్స్ వేదికగా జరిగిన మ్యాచ్‌లో టాస్ గెలిచిన భారత్ తొలుత బ్యాటింగ్ ఎంచుకుంది. కెప్టెన్ హర్మన్ ప్రీత్ కౌర్ అర్ధ శతకం (56) తో అదరగొట్టగా.. ఓపెనర్లు స్మృతి మంధాన (38), షఫాలీ వర్మ (34) రాణించారు. వన్‌డౌన్‌లో వచ్చిన జెమీమా రోడ్రిగ్స్ 34 పరుగులు చేసింది. అయితే, ఆఖరి ఓవర్లో ఆమె రిటైర్డ్ అవుట్‌గా వెనుదిరగగా.. రిచా ఘోష్ ఆమె స్థానంలో వచ్చింది. రిచా ఒక్క పరుగే చేయగా.. దీప్తి శర్మ నాలుగు పరుగులతో అజేయంగా నిలిచింది.

ఆస్ట్రేలియా బౌలర్లలో కెప్టెన్ సోఫీ మోలినెక్స్ రెండు వికెట్లు దక్కించుకుంది. ఇక లక్ష్య ఛేదనకు దిగిన ఆసీస్‌కు ఆదిలోనే రేణుకా సింగ్ షాకిచ్చింది. ఓపెనర్ జార్జియా వోల్ (4)ను స్వల్ప స్కోరుకే వెనక్కి పంపింది. అయితే, బెత్ మూనీ(22), ఫోబీ లిచిఫీల్డ్(22) నిలకడగా ఆడుతూ స్కోరు బోర్డును ముందుకు నడిపారు. తురువాత ఎలిస్ పెర్రి (56), ఆష్లే గార్డ్నర్ (53 నాటౌట్) అద్భుత అర్ధ శతకాలతో దుమ్ములేపారు. ఈ క్రమంలో 19 ఓవర్లలో నాలుగు వికెట్ల నష్టానికి 172 పరుగులు చేసి ఆసీస్ జయభేరి మోగించింది. 38 బంతుల్లో 56 పరుగులు చేసిన ఎలిస్ పెర్రి ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డుకు ఎంపికయింది. ఈ విజయంతో ఆస్ట్రేలియా తమతో పాటు గ్రూప్-ఏ నుంచి సౌతాఫ్రికాను సెమీస్‌కు తీసుకువెళ్లింది. ఇక ఆసీస్ చేతిలో ఆరు వికెట్ల తేడాతో ఓటమిపాలైన భారత్ టోర్నీ నుంచి నిష్క్రమించింది.

సంక్షిప్త స్కోర్లు

భారత్- 170-4(20) ఆస్ట్రేలియా- 172/4(19)

ఫలితం-ఆరు వికెట్లతేడాతో భారత్‌పైఆస్ట్రేలియా విజయం

9 ఆఫ్రికా దేశాలు నాకౌట్‌కు

## ఫిఫా ప్రపంచ కప్‌లో రికార్డ్

ఫిఫా ప్రపంచ కప్ లో లీగ్ స్టేజ్ ముగిసింది. 48 జట్లు బరిలోకి దిగగా.. నాకౌట్ స్టేజ్‌కు 32 జట్లు అర్హత సాధించాయి. ఇక్కడ్నుంచి ఎవరు గెలిస్తే వారే ముందడుగు వేస్తారు. ఓడిన టీమ్ ఇంటిముఖం పట్టాల్సిందే. ఇక్కడ డ్రా అనే మాటే ఉండదు. నిర్ణీత సమయం, అదనపు సమయంలోగా ఎవరూ గోల్స్ చేయకపోతే... పెనాల్టీ షూటౌట్ ద్వారా విజేతను నిర్ణయిస్తారు. ఈ క్రమంలో ఆఫ్రికా దేశాలు ఫిఫా ప్రపంచ కప్‌లో సరికొత్త చరిత్రను లిఖించాయి. నాకౌట్లో అడుగు పెట్టిన 32 జట్లలో తొమ్మిది ఆఫ్రికా దేశాలు కావడం గమనార్హం. ఒకే వరల్డ్ కప్‌లో ఆఫ్రికాకు చెందిన టీములు రెండు మాత్రమే గతంలో నాకౌట్‌కు చేరేవి. అది కూడా 2014, 2022 ప్రపంచ కప్‌లో మాత్రమే జరిగింది. ఈసారి మాత్రం ఏకంగా 10 టీముల్లో 9 నాకౌట్‌కు చేరుకున్నాయి. అందులో అతిచిన్న దేశం కేప్ వెర్డె కూడా ఉంది. మిగతా జట్లలో మొరాకో, దక్షిణాఫ్రికా, సెనెగల్, ఐవరీ కోస్ట్, ఘనా, ఈజిప్ట్, కాంగో, అల్జీరియా కూడా అర్హత సాధించాయి. ఇక ప్రపంచ కప్‌లో ఇప్పటి వరకు సెమీస్‌కు చేరిన ఏకైక ఆఫ్రికా జట్టు దక్షిణాఫ్రికా. నాలుగేళ్ల కిందట ఖతార్ వేదికగా జరిగిన ఫిఫా వరల్డ్ కప్‌లో సఫారీ జట్టు సెమీఫైనల్లో అడుగు పెట్టింది. మరి ఇప్పుడు ఎన్ని జట్లు సెమీస్‌కు వెళతాయో చూడాలి. రౌండ్ 32లో గెలిచిన జట్లు రౌండ్ 16కు వెళ్తుంది. అక్కడ నుంచి ఎనిమిది జట్లు క్వార్టర్ ఫైనల్స్‌కు వెళతాయి. క్వార్టర్స్‌లో గెలిచిన నాలుగు టీములు సెమీస్‌లో తలపడ్తాయి. అక్కడ్నుంచి రెండు జట్లు ఫైనల్స్‌కు చేరి కప్పు కోసం పోటీపడతాయి.

# గ్రేట్ మెస్సీ.. ఫిఫా వరల్డ్ కప్‌లో ఆరో గోల్

- 3-1 తేడాతో జోర్డాన్‌పై విజయంతో నాకౌట్‌కు అర్జెంటీనా

ఫిఫా ప్రపంచకప్ 2026లో డిఫెండింగ్ చాంపియన్ అర్జెంటీనా లీగ్ దశను ఓటమన్నదే లేకుండా అజేయంగా ముగించింది. గ్రూప్-జెలో భాగంగా జోర్డాన్‌తో ఆదివారం జరిగిన మ్యాచ్లో అర్జెంటీనా 3-1 తేడాతో ఘన విజయాన్ని అందుకుంది. అర్జెంటీనా తరపున గవాని నల్వో (19వ నిమిషం), ఐటారో మార్టినేజ్ (31వ నిమిషం), లియోనల్ మెస్సీ (80వ నిమిషం) లో గోల్స్ సాధించగా, జోర్డాన్ తరపున మూసా అల్ తమారీ (55వ నిమిషం) ఏకైక గోల్ చేశాడు.

లీగ్ దశలో ఆడిన మూడు మ్యాచ్లోనూ విజయాలు సాధించిన అర్జెంటీనా 9 పాయింట్లతో గ్రూప్ టాపర్‌గా నాకౌట్‌కు అర్హత సాధించింది. అర్జెంటీనాతో పాటు ఆస్ట్రియా, అల్జీరియా కూడా తదుపరి రెండ్‌కు చేరుకోగా, ఆడిన మూడు మ్యాచ్ ల్లోనూ ఓటమిపాలైన జోర్డాన్ ఇంటిబాట పట్టింది. ఇక నాకౌట్లో మెస్సీ సేన తొలిసారి ఫిఫా ప్రపంచకపప్‌లో రౌండ్ ఆఫ్ 32కు చేరిన కేప్ వెర్డెతో పోరుకు తలపడుతుంది.



ఈ మ్యాచ్ ద్వారా లియోనల్ మెస్సీ మరో రికార్డు సాధించాడు. జోర్డాన్‌తో మ్యాచ్లో గోల్ కొట్టడం ద్వారా మెస్సీ వరుసగా ఏడు ప్రపంచకప్ మ్యాచ్ ల్లో గోల్స్ కొట్టిన తొలి ఆటగాడిగా రికార్డులకెక్కాడు. ఈ ప్రపంచకప్‌లో మెస్సీకి ఇది ఆరో గోల్ కావడం విశేషం.

ఆరో గోల్‌తో మెస్సీ గోల్డెన్ బూట్ రేసులో అగ్రస్థానంలో కొనసాగుతుండగా, ఫ్రాన్స్ సంచలనం ఎంబాప్పె 4 గోల్స్ తో తరువాతి స్థానంలో ఉన్నాడు. తాజా గోల్‌తో మెస్సీ ఫిఫా గోల్స్ సంఖ్య 19కి చేరుకుంది. ఆట 83వ నిమిషంలో లభించిన పెనాల్టీ కిక్‌ను మెస్సీ సద్వినియోగం చేసుకున్నాడు. జోర్డాన్ జట్టుతో పాటు గోల్ కీపర్‌ను బోల్తా కొట్టిస్తూ మెస్సీ కొట్టిన గోల్ హైలైట్గా నిలిచింది. మెస్సీ కొట్టిన గోలు చూసి జోర్డాన్ గోల్ కీపర్ ఆశ్చర్యపోవడం సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది.

## భారత్ ఏ, శ్రీ లంక ఏ తొలి అనధికార టెస్ట్ డ్రా

శ్రీలంక ఏ భారత్ ఏ జట్ల మధ్య నాలుగు రోజుల అనధికారిక తొలి టెస్టు డ్రా అయింది. ఫలితం తేలేలా అనిపించకపోవడంతో మ్యాచ్ నాలుగో రోజు ఆదివారం ఇరు జట్ల సారథులు డ్రాకు అంగీకరించారు. ఈ సిరీస్‌లో ఆఖరి అనధికారిక టెస్టు జులై 2 నుంచి ప్రారంభం కానుంది.

మొదటి అనధికారిక టెస్టు తొలి ఇన్నింగ్స్‌లో భారత్ ఏ 452/6 వద్ద స్కోరు డిక్లేర్ చేయగా.. శ్రీలంక 330 పరుగులకు ఆలౌటైంది. భారత బౌలర్ అకిబ్ నబీ (4/58)తోపాటు యశ్ ఠాకూర్ 2, హర్ష్ దూబే 2.. అన్షుల్ కాంబోజ్, శరాన్ష్ జైన్ ఒక్కో వికెట్ తీశారు. దీంతో భారత్‌కు 122 పరుగుల తొలి ఇన్నింగ్స్ ఆధిక్యం లభించింది. అనంతరం రెండో ఇన్నింగ్స్ లో 189/8 స్కోరు వద్ద భారత్ డిక్లేర్ చేసింది.

తరువాత 312 పరుగుల లక్ష్య ఛేదనకు దిగిన శ్రీలంక ఆట ముగిసేసరికి 2 వికెట్ల నష్టానికి 72 పరుగులు చేసింది. వర్షం కారణంగా ఆటకు అంతరాయం కలిగింది. కేవలం 55 ఓవర్ల ఆట మాత్రమే సాగింది. దాదాపు ఒక సెషన్ మొత్తం వర్షం దెబ్బకు తుడిచిపెట్టుకుపోయింది.



## అంతర్జాతీయ క్రికెట్‌కు స్టోక్స్ గుడ్ బై

ఇంగ్లండ్ టెస్టు కెప్టెన్ బెన్ స్టోక్స్ ఇంటర్నేషనల్ క్రికెట్‌కు రిటైర్‌మెంట్ ప్రకటించాడు. న్యూజిలాండ్ తో ప్రస్తుతం జరుగుతున్న మూడో టెస్టు తనకు చివరిదని తెలిపాడు. డ్రెస్సింగ్ రూమ్‌లో ఈ విషయం గురించి మాట్లాడిన వీడియోను ఇంగ్లండ్ క్రికెట్ బోర్డు ఎక్స్ వేదికగా పోస్ట్ చేసింది. కాగా ఇంగ్లండ్ తరఫున స్టోక్స్ 122 టెస్టుల్లో 7228 పరుగులు, 246 వికెట్లు పడగొట్టాడు. 114 వన్డేలు ఆడి 3,463 పరుగులు, 74 వికెట్లు, 43 టీ20ల్లో 585పరుగులు,26వికెట్లు పడగొట్టాడు.



ఇటీవల కాలంలో ఇంగ్లండ్ ప్లేయర్లు వరుస వివాదాల్లో చిక్కుకున్న సంగతి తెలిసిందే. న్యూజిలాండ్‌తో తొలి టెస్టు అనంతరం స్టోక్స్, అట్కిన్సన్ ఓ రగ్బీ ఆటగాడితో ఘర్షణకు దిగిన అంశం చర్చనీయాంశమైంది. రెండో టెస్టుకు వీరిద్దరిపై వేటు కూడా పడింది. విచారణ చేపట్టిన ఇంగ్లండ్ క్రికెట్ బోర్డు.. క్లీన్‌చిట్ ఇచ్చింది. దీంతో మూడో టెస్టుకు స్టోక్స్ అందుబాటులోకి వచ్చాడు. అయితే గతంలో కూడా వీరిపై నైట్‌క్లబ్ ఆరోపణలు వచ్చాయి. ఈ నేపథ్యంలో అనూహ్యంగా స్టోక్స్ క్రికెట్‌కు వీడ్కోలు చెప్పడం గమనార్హం.

చైతన్య రథం సినిమా

సోమవారం 29 జూన్ 2026 X

# డిసెంబర్‌లో ప్రభాస్ 'ఫౌజీ'?




పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ ప్రెస్టీజియస్ సినిమా 'ఫౌజీ' విడుదల గురించి అదిరిపోయే అప్‌డేట్ బయటకి వచ్చింది. సలార్, కల్కి లాంటి సెన్సేషనల్ బ్లాక్ బస్టర్స్ తర్వాత ప్రభాస్ రేంజ్ గ్లోబల్ లెవెల్ కి వెళ్లిపోయింది. అయితే, ఎన్నో భారీ అంచనాల మధ్య ఈ ఏడాది వచ్చిన రాజాసాబ్ మూవీ.. సాధారణ ఆడియన్స్ కే కాకుండా, డార్లింగ్ ఫ్యాన్స్ కు కూడా కాస్త నిరాశే మిగిల్చింది. కానీ, బాక్సాఫీస్ రికార్డులను తిరగరాయడం ప్రభాస్‌కు కొత్తేమీ కాదు. అందుకే ఇప్పుడు ఆయన తదుపరి సినిమాలపై మునుపటి కంటే రెట్టింపు స్థాయిలో అంచనాలు క్రియేట్ అవుతున్నాయి.

ముఖ్యంగా ఈ లైనప్‌లో అందరి దృష్టిని విపరీతంగా ఆకర్షిస్తున్న ప్రాజెక్ట్... డైరెక్టర్ హను రాఘవపూడి తెరకెక్కిస్తున్న ఫౌజీ. అద్భుతమైన ప్రేమకథలను తెరకెక్కించడంలో హను రాఘవపూడి స్టైలే సెపరేట్. ఇందులో ప్రభాస్ ఒక వైపు వీరత్వం ఉట్టిపడే యుద్ధ సైనికుడిగా, మరోవైపు ప్రాణమిచ్చే ప్రేమికుడిగా రెండు భిన్నమైన పవర్‌ఫుల్ షేడ్స్ లో కనిపించబోతున్నారు. అయితే ప్రభాస్ నటిస్తున్న ఇతర చిత్రాలకు సంబంధించిన అప్‌డేట్స్ వరుసగా వస్తూ ఫ్యాన్స్‌ను ఖుషీ చేస్తున్నాయి. కానీ, ఫౌజీ సినిమాకు సంబంధించి మాత్రం గతేడాది వచ్చిన ప్రీ-లుక్ పోస్టర్ మినహా మేకర్స్ నుంచి ఇంకో కొత్త అప్‌డేట్ బయటకు రాలేదు. ప్రస్తుతం వినిపిస్తున్న గట్టి టాక్ ఏంటంటే... ఫౌజీ సినిమా షూటింగ్ దాదాపు ముగింపు దశకు చేరుకుందట. ఒకవైపు లాస్ట్ షెడ్యూల్స్ కంప్లీట్ చేస్తూనే, ఇంకోవైపు పోస్ట్ ప్రొడక్షన్ పనులను కూడా జెట్ స్పీడ్ లో పరిగెట్టిస్తున్నారు. మైత్రీ మూవీ మేకర్స్ బ్యానర్ పై అత్యంత భారీ బడ్జెట్ తో రూపొందుతున్న ఈ పీరియాడిక్ యాక్షన్ డ్రామా రిలీజ్ డేట్ గురించి ఒక క్రేజీ అప్‌డేట్ నెట్టింట వైరల్ గా మారింది. మేకర్స్ ఈ చిత్రాన్ని ఈ ఏడాది డిసెంబర్ 3 న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్ గా రిలీజ్ చేయడానికి సన్నాహాలు చేస్తున్నట్లు సమాచారం. డిసెంబర్ నెల అంటే ఇప్పుడు టాలీవుడ్ కు ఒక సెంటిమెంట్‌గా, లక్కీ సీజన్‌గా మారిపోయింది. గతంలో వచ్చిన అఖండ, పుష్ప సిరీస్, సలార్-1 లాంటి బ్లాక్ బస్టర్స్ అన్నీ డిసెంబర్ లోనే రిలీజ్ అయి బాక్సాఫీస్ ను షేక్ చేశాయి.

# వివాదంలో శ్రద్ధా కపూర్ సినిమా




శ్రద్ధా కపూర్ ప్రధానపాత్రలో నటించిన సినిమా టైటిల్‌పై వివాదం ఏర్పడింది. లక్ష్మణ్ ఉటేకర్ దర్శకత్వంలో, శ్రద్ధా కపూర్ ప్రధాన పాత్రలో నటిస్తున్న చిత్రం 'ఈఠ' . ఈ సినిమా టీజర్ జూన్ 23న విడుదలై వివాదంలో చిక్కుకుంది. మరాఠీ 'లవాణి' కళాకారిణి 'విఠా బాయి నారాయణ్ గావ్కర్ జీవితం ఆధారంగా తెరకెక్కుతున్న ఈ బయోపిక్ టైటిల్‌పై రాజకీయపార్టీ ఎన్సీపీ, విఠా బాయి కుటుంబ సభ్యులు అభ్యంతరం వ్యక్తం చేశారు.

'ఈఠ' పేరుపై ఎన్సీపీ సినిమా, సాంస్కృతిక విభాగం అభ్యంతరం వ్యక్తం చేసింది. "సినిమాకు 'విఠా' లేదా 'విఠా బాయి' అని ఎందుకు పేరు పెట్టలేదు? విఠాబాయి మహారాష్ట్రకు చెందిన గొప్ప జానపద కళాకారిణి. ఆమె జీవితం ఆధారంగా తెరకెక్కుతున్న ఈ సినిమాలో ఆమె పేరు ఉండాలని సూచించింది. ఈ డిమాండ్‌కు విఠా బాయి కుటుంబం మద్దతు తెలిపింది. 'విఠా బాయి జీవితాన్ని గౌరవంతో, మర్యాదగా చూపించే బాధ్యత మాది' అని ఎన్సీపీ సినిమా, సాంస్కృతిక విభాగం మహారాష్ట్ర రాష్ట్ర అధ్యక్షుడు బాబాసాహెబ్ పాటిల్ అన్నారు. అయితే ఈ వివాదంపై దర్శకుడు లక్ష్మణ్ ఉటేకర్ ఇప్పటివరకు స్పందించకపోవడం గమనార్హం.

1957, 1990లో భారత రాష్ట్రపతి నుంచి సత్కారం అందుకున్న విఠా బాయి, తరతరాలుగా లవాణి, తమాషా ప్రదర్శనలతో ప్రేక్షకులను అలరించారు. 'ఈఠ టీజర్ లో ఆమె జీవితంలోని అత్యంత అద్భుతమైన ఓ సన్నివేశాన్ని చూపించారు. ఈ సినిమా ఆగస్టు 28న థియేటర్లలో విడుదల కానుంది. 'స్త్రీ' సినిమా తర్వాత శ్రద్ధా కపూర్-దినేశ్ విజన్, 'ఛావా' హిట్ తర్వాత దినేశ్ విజన్- లక్ష్మణ్ ఉటేకర్ కాంబోగా ఈ సినిమా రావడం విశేషం.

# 'సంబరాల ఏటిగట్టు' చివరి షెడ్యూల్ ప్రారంభం




మెగా హీరో సాయి దుర్గ తేజ్ హీరోగా నటిస్తోన్న పాన్-ఇండియా చిత్రం 'ఎస్‌వైజీ' (సంబరాల ఏటిగట్టు). రోహిత్ కేపీ దర్శకత్వంలో ప్రైమ్‌షో ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్‌పై కె. నిరంజన్ రెడ్డి, చైతన్య రెడ్డి నిర్మిస్తున్నారు. ఈ చిత్రం నుంచి ఇప్పటి వరకు విడుదలైన 'అసుర ఆగమన' గ్లింప్స్, ఇంకా ఇతర ప్రమోషనల్ కంటెంట్ భారీ స్పందనను రాబట్టుకుని, సినిమాపై అంచనాలను పెంచేసింది. కాకపోతే కొన్ని రోజులుగా ఈ సినిమాకు సంబంధించి ఎటువంటి అప్డేట్ రావడం లేదు. అసలు విడుదల ఎప్పుడనేది కూడా మేకర్స్ క్లారిటీ ఇవ్వకపోవడంతో పాటు, మధ్యలో వినిపించిన రూమర్స్‌తో.. అసలు ఈ సినిమా ఉందా? లేదా? అనే అనుమానాలు వ్యక్తమయ్యాయి. అటువంటి అనుమానాలకు తెరదించుతూ.. తాజాగా మేకర్స్ ఈ చిత్ర అప్డేట్‌ని తెలియజేశారు. నిర్మాణంలో చివరి, అత్యంత కీలకమైన దశకు చేరిందని తెలుపుతూ.. 'సంబరాల ఏటిగట్టు' చిత్రం ఆదివారం హైదరాబాద్‌లో చివరి షెడ్యూల్ చిత్రీకరణను ప్రారంభించుకున్నట్లుగా మేకర్స్ అధికారికంగా ప్రకటించారు. ఈ షెడ్యూల్‌లో అద్భుతమైన యాక్షన్-ప్యాక్డ్ సన్నివేశాలకు జీవం పోయడానికి, ప్రత్యేకంగా ఒక భారీ సెట్‌ను గ్రాండ్‌గా నిర్మించారు. ఈ చివరి షెడ్యూల్‌లో ప్రధాన తారాగణం పాల్గొనే కీలకమైన ఘట్టాలు ఉంటాయని, ఇది ఒక మరపురాని సినిమాటిక్ ఎక్స్‌పీరియన్స్‌ని ఇస్తాయని మేకర్స్ తెలిపారు.

సాయి దుర్గ తేజ్ తన కెరీర్‌లోనే అత్యంత పవర్ ఫుల్, ఇంటెన్స్ పాత్రలలో కనిపించబోతున్న ఈ చిత్రంలో బాలీవుడ్ సీనియర్ నటుడు ఒకరు కీలక పాత్ర పోషిస్తుండగా.. ఐశ్వర్య లక్ష్మి, జగపతి బాబు, సాయి కుమార్, శ్రీకాంత్, అనన్య నాగళ్ళ ఇతర కీలక పాత్రలలో కనిపించనున్నారు. ప్రస్తుతం జరుగుతున్న ఈ షెడ్యూల్ పూర్తయిన వెంటనే పోస్ట్-ప్రొడక్షన్ పనులు ప్రారంభమవుతాయని, చిత్రాన్ని డిసెంబర్‌లో థియేటర్లలోకి తీసుకురావాలని మేకర్స్ నిర్ణయించుకున్నారు. త్వరలోనే ఖచ్చితమైన విడుదల తేదీని ప్రకటిస్తామని నిర్మాతలు తెలిపారు.

# రూ. 350 కోట్లతో సల్మాన్ కొత్త భవంతి..



బాలీవుడ్ స్టార్ హీరో సల్మాన్ ఖాన్ ముంబయిలోని బాంద్రాలో కొత్తగా ఇంటిని నిర్మించుకునేందుకు అనుమతి పొందారు. దీంతో ఖాన్ కుటుంబం త్వరలో దానిలోకి మారనుందనే వార్తలు వినిపిస్తున్నాయి. అయితే 1974 నుంచి ఆయన నివాసం ఉంటున్న గెలాక్సీ అపార్ట్మెంట్స్‌ను ఖాళీ చేస్తారా లేదా అనే దానిపై ఇంకా స్పష్టత రాలేదు. బాంద్రా లోని చింబై ప్రాంతంలో ఖాన్ కుటుంబానికి చెందిన స్థలంలో సముద్రతీరాన విలాసవంతమైన భవన నిర్మాణానికి మహారాష్ట్ర కోస్టల్ జోన్ మేనేజ్‌మెంట్ అథారిటీ అనుమతులు మంజూరు చేసింది. ఇప్పటికే ఇంటి నిర్మాణం కూడా మొదలైంది. రూ.350 కోట్ల వ్యయంతో ఆరు అంతస్తుల భవంతిని నిర్మిస్తున్నారు సల్మాన్. ఈ స్థలం సల్మాన్ తల్లి సల్మా ఖాన్ పేరు మీద ఉంది. ఇక్కడ శిథిలావస్థకు చేరిన పాతఇంటిని కూల్చేసి..ఆరు అంతస్తుల భవనం నిర్మించనున్నారు. నిర్మాణ సమయంలో చెట్లను నరక కూడదని అధికారులు షరతులు విధించారు.

సల్మాన్ నిర్మిస్తున్న ఈ ఇల్లు షారుక్ ఖాన్ హౌస్ మన్నత్‌ను మించి ఉంటుందని టాక్.

ఇందులో జిమ్, పూల్స్ అన్ని సౌకర్యాలతో సల్మాన్ లైఫ్‌స్టైల్‌కు, అభిరుచికి తగ్గట్లు ఉంటుందని తెలిసింది. భద్రత విషయంలోనూ కట్టుదిట్టంగా ఉంటుందట. ఈఇల్లు పూర్తికాగానే సల్మాన్ కుటుంబం కొత్త ఇంటికి షిఫ్ట్ అవుతారని బాలీవుడ్ మీడియా చెబుతుంది. కొత్త ఇంటికి మారినా గెలాక్సీ అపార్ట్‌మెంట్స్ సల్మాన్‌కు ఉన్న అనుబంధః మాత్రం ప్రత్యేకంగానే ఉంటుందని అభిమానులు భావిస్తున్నారు. ఎందుకంటే గెలాక్సీ ఖాన్‌కు ఓ ఎమోషన్. చిన్ననాటి జ్ఞాపకాలన్నీ ఆ ఇంటితోనే ముడిపడి ఉన్నాయి. పండుగలకు, పుట్టిన రోజుకు అక్కడి నుంచే ఆయన అభిమాను లకు అభివాదం చేస్తుంటారు. అయితే, గతంలో ఆ అపార్ట్మెంట్పై లారెన్స్ బిష్ణోయ్ గ్యాంగ్ కాల్పులు జరిపిన విషయం తెలిసిందే. ఈ వరుస బెదిరింపుల నేపథ్యంలోనే సల్మాన్ కు పోలీసులు భారీభద్రతను కల్పించారు. ప్రస్తుతం ఆయన ఉండే అపార్ట్మెంట్ కంటే కొద్ది దూరంగానే ఈ కొత్త ఇల్లు నిర్మించ నున్నారు. హీరోకు భద్రతాపరంగా అక్కడ మరింత సురక్షితంగా ఉంటుందని భావిస్తున్నారు.

# ప్రమోషన్ పేరుతో అతి

## రంగస్థలం మహేష్‌పై నెటిజన్ల మండిపాటు

ప్రమోషన్ పేరుతో రంగస్థలం మహేష్ చేసిన అతిపై నెటిజన్లు మండిపడుతున్నారు. ప్రస్తుతం దేనికైనా ప్రమోషన్ అనేది చాలా అవసరం. ఆ ప్రమోషన్ ఎంత కొత్తగా చేస్తే.. ప్రేక్షకులను అంత ఈజీగా చేరుకోవచ్చు. ఇండస్ట్రీలో ఇది అందరూ చేసేదే. కొన్నిసార్లు ప్రాంక్ ల పేరుతో స్టార్స్ చాలా పనులు చేశారు. వాటిని నిజం అనుకుని ప్రేక్షకులు కూడా ఒక్కోసారి సానుభూతి చూపించేవారు. ఆ తరువాత అది ప్రాంక్ అని తెలిసి మండిపడేవారు. ఇప్పుడు రంగస్థలం మహేష్ పై కూడా ఇలానే మండిపడుతున్నారు.

జబర్దస్త్ ద్వారా కమెడియన్ గా గుర్తింపు తెచ్చుకున్నాడు మహేష్. రంగస్థలం సినిమాలో చరణ్ పక్కన నటించి మంచి గుర్తింపు తెచ్చుకున్నాడు. ప్రస్తుతం వరుస సినిమాలతో, షోస్ తో బిజీగా ఉన్న మహేష్ సడెన్ గా ఒక వీడియో పోస్ట్ చేశాడు. నిజానిజాలు తెలియకుండా సోషల్ మీడియాలో ఎవరు మాట్లాడొద్దని, అన్ని నిజాలు త్వరలోనే చెప్తానని చెప్పి ఎమోషనల్ అయ్యాడు. దీంతో అతనిని ఫాలో అయ్యేవారు.. మహేష్ కి ఏమైంది.. అంత బాధలో మాట్లాడుతున్నాడు అనుకున్నారు. ఇంట్లో సమస్య.. కెరీర్ లో సమస్యనా అని సోషల్ మీడియాలో ఆరాలు కూడా తీశారు.

ఇక ఆ వీడియో తరువాత.. భార్యాభర్తల గొడవలను కలిపే ప్రోగ్రామ్‌కి వెళ్లినట్లు మరో వీడియో పోస్ట్ చేశాడు. అక్కడ అమ్మాయి ముఖం చూపించకుండా.. మహేష్ విడాకుల కోసం గొడవపడ్డాడు. అడ్డమైన బూతులు మాట్లాడుతూ కంగారు పెట్టాడు.

అయితే ఇదంతా నిజమా అనుకుంటే.. లేదు ఇదొక ప్రమోషన్. మహేష్ నటించిన షార్ట్ సిరీస్ 'డి ఫర్ డివోర్స్' అనే సిరీస్ కోసం ఇదంతా చేశాడు.

ఈ విషయం తెలియడంతో చాలామంది మహేష్‌పై మండిపడుతున్నారు. నిజంగా ఆ వీడియోని నమ్మి కంగారు పడిన వాళ్ల పరిస్థితి ఏంటి.. ఆలోచించావా.. మరీ ప్రమోషన్ కోసం ఇంతగా దిగజారతారా ఛీఛీ అంటూ కామెంట్స్ చేస్తున్నారు. ప్రమోషన్స్ చేయొచ్చు కానీ, మరీ ఈ రేంజ్ లో అయితే కష్టమని ఇంకొందరు చెప్పుకొస్తున్నారు.

